# సులభశైలిలో దివ్యఖుర్ఆన్

## ఇరవైవ కాండము

[ తెలుగు ]

## ترجمة معاني القرآن الكريم - الجزء 20

[اللغة التلغو ]


రబువ జాలియాత్

الجاليات بالربوة

అనువాదం : - ఇఖ్బాల్ అహ్మద్

ترجمة: - إقبال أحمد

పునర్విమర్శ : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రీ

مراجعة: مولانا عبد السلام أمري



రబువ జాలియాత్ - రియాద్

المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة بمدينة الرياض

2009 –1430

islamhouse.com

20

بسم الله الرحمن الرحيم

قَالَ رَسُوْلُ اللهِ: خَيْرُكُمْ مَنْ تَعَلَّمَ الْقُرْآنَ وَعَلَّمَهُ (بخاری)

ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమాహూ

దైవప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం సెలవిచ్చారు:

"ఖుర్ఆన్‌ను అభ్యసించి ఇతరులకు నేర్పినవాడే మీలో అందరికన్నా ఉత్తముడు." (బుఖారీ)

# సులభశైలిలో ఖుర్ఆన్ వ్యాఖ్యానం

# ఇరవయ్యవ భాగం - అమ్మన్ ఖలఖ

ఇందులో ఖుర్ఆన్‌తోపాటు దాని అనువాదం, వ్యాఖ్యానం కూడా ఉన్నాయి. దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. ఇందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి, మౌలానా సనావుల్లా అమృత్‌సరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, తైసీరుల్ ఖుర్ఆన్ హాఫిజ్ అతీఖుర్రహ్మాన్ కీలానీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ మరియు మౌలానా సఫీఉర్రహ్మాన్ ముబారక్‌పూరీ, తఫ్సీరుల్ ఖుర్ఆన్ కరీమ్ మౌలానా జూనాగడీ మక్కా ముకర్రమహ్ సాదీ అరబ్‌లు చేర్చబడి ఉన్నాయి.


సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం: మౌలానా ముహమ్మద్ జాకిర్ ఉమ్రి
Ph : 9866752878



ప్రకాశకులు:

## ఇదార ఫిక్రె ఆఖిరత్

అధ్యక్షులు : ముహమ్మద్ హారూన్ అన్సారీగారు



Contact Address:

MOULANA ABDUL SALAM UMRI

Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P.

Phone : 94407 24403

**60-66 వాక్యాల అనువాదం:**

60. సరే, ఆకాశాలనూ, భూమినీ, ఎవరు సృష్టించారు? మీ కొరకు ఆకాశం నుండి నీటిని కురిపించి, తద్వారా మనోహరమైన తోటలను ఎవరు పండించారు? వాటిలోని చెట్లను మొలకెత్తించటం మీకు సాధ్యం కాని పని. అల్లాహ్‌తోపాటు మరో ఆరాధ్యుడు కూడా ఎవరైనా ఉన్నారా? అయితే సన్మార్గం నుండి తొలగిపోతున్నవారు వారే. 61. భూమిని నివాస స్థలంగా చేసినవారు ఎవరు? అందులో నదులను ప్రవహింపజేసిన వారు ఎవరు? దాని మీద మేకులను పాతిపెట్టినవాడు ఎవరు? రెండు జలసంధుల మధ్య తెరను ఏర్పరచినవాడు ఎవరు? అల్లాహ్‌తోపాటు మరొక దేవుడు ఎవరైనా ఉన్నారా? లేడు, కాని వారిలో చాలా మందికి తెలియదు. 62. బాధితుడు మొరపెట్టుకున్నప్పుడు, అతని మొరను విని అతని బాధను తొలగించేవాడు ఎవరు? భూమిపై మిమ్మల్ని ప్రతినిధులుగా చేసినవాడు ఎవరు? అల్లాహ్‌తోపాటు మరో ఆరాధ్యుడు కూడా ఎవరైనా ఉన్నారా? మీరు కనీస జ్ఞానం కూడా లేకుండా ప్రవర్తిస్తున్నారు. 63. భూతల, జల అంధకారాల్లో మీకు దారిచూపేవాడు ఎవరు? తన కారుణ్యానికి ముందు గాలులను శుభవార్తతో పంపేవాడు ఎవరు? అల్లాహ్‌తో పాటు మరొక దేవుడు ఎవరైనా ఉన్నారా? వారు కల్పిస్తూ ఉన్న సాటికి అల్లాహ్ అతీతుడు, ఎంతో ఉన్నతుడు. 64. సృష్టిని మొదటిసారిగా చేసినవాడు ఎవరు? దానిని మళ్ళీ సృష్టించే వారు ఎవరు? ఆకాశం నుండి, నేల నుండి మీకు ఉపాధినిచ్చేవాడు ఎవరు? అల్లాహ్‌తో పాటు మరొక ఆరాధ్యుడు ఎవరైనా ఉన్నారా? "మీరు సత్యవంతులే అయితే మీ సాక్ష్యాధారాలన్నిటినీ తీసుకురండి" అని చెప్పు. 65. వారితో ఇలా అను, "ఆకాశాలలోనూ, భూమిలోనూ అల్లాహ్ తప్ప అగోచర జ్ఞానం కలవాడు మరెవ్వరూ లేరు. వారు ఎప్పుడు లేపబడతారో కూడా వారికి తెలియదు! 66. అయితే పరలోక జ్ఞానం వారి నుండి కనుమరుగైపోయింది. ఇంకా వారు దాన్ని గురించి అనుమానంలోనే పడి ఉన్నారు. వాస్తవం ఏమిటంటే వారు దాన్ని గురించి అంధులుగా ప్రవర్తిస్తున్నారు.

أَمَّنْ خَلَقَ السَّمٰوٰتِ وَالْأَرْضَ وَأَنْزَلَ لَكُمْ مِّنَ
السَّمَآءِ مَآءً فَأَنْبَتْنَا بِهٖ حَدَآئِقَ ذَاتَ بَهْجَةٍ مَا كَانَ
لَكُمْ أَنْ تُنْبِتُوْا شَجَرَهَا ءَاِلٰهٌ مَّعَ اللّٰهِ بَلْ هُمْ قَوْمٌ
يَّعْدِلُوْنَ ۝ أَمَّنْ جَعَلَ الْأَرْضَ قَرَارًا وَّجَعَلَ خِلٰلَهَآ
أَنْهٰرًا وَّجَعَلَ لَهَا رَوَاسِيَ وَجَعَلَ بَيْنَ الْبَحْرَيْنِ
حَاجِزًا ءَاِلٰهٌ مَّعَ اللّٰهِ بَلْ أَكْثَرُهُمْ لَا يَعْلَمُوْنَ ۝ أَمَّنْ
يُّجِيْبُ الْمُضْطَرَّ إِذَا دَعَاهُ وَيَكْشِفُ السُّوْٓءَ وَيَجْعَلُكُمْ
خُلَفَآءَ الْأَرْضِ ءَاِلٰهٌ مَّعَ اللّٰهِ قَلِيْلًا مَّا تَذَكَّرُوْنَ ۝
أَمَّنْ يَّهْدِيْكُمْ فِيْ ظُلُمٰتِ الْبَرِّ وَالْبَحْرِ وَمَنْ
يُّرْسِلُ الرِّيٰحَ بُشْرًا بَيْنَ يَدَيْ رَحْمَتِهٖ ءَاِلٰهٌ مَّعَ
اللّٰهِ تَعٰلَى اللّٰهُ عَمَّا يُشْرِكُوْنَ ۝ أَمَّنْ يَّبْدَؤُا الْخَلْقَ
ثُمَّ يُعِيْدُهٗ وَمَنْ يَّرْزُقُكُمْ مِّنَ السَّمَآءِ وَالْأَرْضِ ءَاِلٰهٌ
مَّعَ اللّٰهِ قُلْ هَاتُوْا بُرْهَانَكُمْ إِنْ كُنْتُمْ صٰدِقِيْنَ ۝
قُلْ لَّا يَعْلَمُ مَنْ فِي السَّمٰوٰتِ وَالْأَرْضِ الْغَيْبَ إِلَّا
اللّٰهُ وَمَا يَشْعُرُوْنَ أَيَّانَ يُبْعَثُوْنَ ۝ بَلِ ادّٰرَكَ عِلْمُهُمْ
فِي الْاٰخِرَةِ بَلْ هُمْ فِيْ شَكٍّ مِّنْهَا بَلْ هُمْ مِّنْهَا عَمُوْنَ ۝
وَقَالَ الَّذِيْنَ كَفَرُوْٓا ءَاِذَا كُنَّا تُرٰبًا وَّاٰبَآؤُنَآ أَئِنَّا

---

**వాక్యాల సంబంధం:** ఏకదైవారాధనను తిరస్కరించటం వల్ల సాలిహ్(అ) జాతిపై, లూత్(అ) జాతిపై దైవశిక్ష అవతరించింది. ఈ వాక్యాల్లో ఏకదైవారాధనను సాక్ష్యాధారాల ద్వారా నిరూపించటం జరిగింది. ప్రజలారా! మిమ్మల్ని సృష్టించింది, ఆహారం ప్రసాదిస్తున్నది, మీ మొరలను ఆలకించి మీ కష్టాలను దూరం చేస్తున్నది విగ్రహాలు

కాదని, అల్లాహ్ అనీ, మీకు ఆరోగ్యం ప్రసాదిస్తున్నది అల్లాహ్ యే అని అందువల్ల అల్లాహ్ మాత్రమే ఆరాధనకు అర్హుడని, ప్రవక్తలకు, పుణ్యాత్ములను ఆరాధించటం మహాపాపం అని పేర్కొనడం జరిగింది.

---

## 60-66 వ్యాఖ్యానం:

అల్లాహ్ (త) తన అధికారాన్ని గురించి, ఏకదైవారాధన గురించి అనేక సాక్ష్యాధారాలు పేర్కొన్నాడు. ఈ సాక్ష్యాధారాలు అనేక విధాలుగా ఉన్నాయి. అనేక విషయాలను అనేకసార్లు విడమరచి పేర్కొంటున్నాడు. ఒక చెట్టు ఏమి చేయగలదని? అన్నిటికంటే ముందు సారవంతమైన నేల కావాలి. ఆ తరువాత నీరు కావాలి, ఎండ కావాలి, గాలి కావాలి, అంటే అల్లాహ్ ఆజ్ఞ లేనిదే ఏ చెట్టూ ఒక రవ్వంత వస్తువును కూడా సృష్టించజాలదు. (తైసీరుల్ ఖుర్ఆన్)

ఎత్తయిన ఆకాశం, మెరిసే నక్షత్రాలు, గ్రహాలు ఎవరు సృష్టించారు? ఈ పర్వతాలు, కొండలు లోయలు, గుహలు, అడవులు, వృక్షాలు, పళ్ళు, ఇంకా అనేక రకాల రంగుల జంతువులు ఎవరు సృష్టించారు? మీపై నీటిని కురిపించి మీ జీవనోపాధికి ఆధారంగా చేశాడు. రంగురంగుల, అందమైన తోటలు, వనాలు ఏర్పాటు చేశాడు. ఇవన్ని మీ శక్తిలో లేనివి. వీటన్నిటిపై సర్వాధికారాలు ఒక్క సృష్టికర్తకే ఉన్నాయి. ఇవన్ని దేవీదేవతలు చేయలేని పనులు. ఆయన తప్ప మరెవరైనా ఇటువంటి శక్తులు కలిగి ఉన్నారా? విగ్రహారాధకులు కూడా అల్లాహ్ తప్ప మరెవ్వరూ లేరని భావించేవారు. అలాంటప్పుడు ఆయనతోపాటు ఇతరుల్ని కూడా ఎందుకు పూజిస్తున్నారు. (నహ్ల్:16-17 చూడండి). అలాంటప్పుడు సర్వశక్తులు ఉన్న సృష్టికర్త, ఏ శక్తులు లేని సృష్టితాలు సమానులు కాగలరా? అంటే అల్లాహ్ కు ఎవరూ సమానులు కాలేరు. ప్రజలు కష్టాల్లో దుఃఖాల్లో మాత్రమే అల్లాహ్ ను ప్రార్థిస్తారు. (ఇస్రా: 17/67) (నహ్ల్: 16/53)

ఒక వ్యక్తి ప్రవక్త (స)ను మీరు దేన్ని గురించి సందేశప్రచారం చేస్తున్నారు అని అన్నాడు. దానికి ప్రవక్త (స) "ఏకదైవారాధన గురించి. ఆయన గొప్పతనం ఏమిటంటే మీరు కష్టాల్లో, దుఃఖాల్లో చిక్కుకొని ఆయన్ని ప్రార్థిస్తే మీ కష్టాలను, దుఃఖాలను దూరం చేస్తాడు. మార్గం తప్పితే మార్గదర్శకత్వం వహిస్తాడు. కరవుకాటకాల సమయంలో ప్రార్థిస్తే వర్షాన్ని కురిపిస్తాడు" అని అన్నారు. ఆ తరువాత మరణ వాంగ్మూలం గురించి ప్రశ్నించగా, ఎవరినీ తిట్టరాదు, మంచి విషయాన్ని స్వీకరించండి. ఇంకా కనీసం మీ సోదరునితో సంతోషంగా ప్రవర్తించండి. ఇతరులకు నీటి ద్వారా సహాయం చేయండి. వస్త్రాలు మడమలకు, చీలమండలకు మధ్య వరకు ధరించాలి. లేదా చీలమండల వరకు ధరించాలి. దానికంటే క్రిందికి ధరించరాదు. ఎందుకంటే అది అహంకార చిహ్నం. అల్లాహ్ కు అహంకారం అంటే గిట్టదు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

అంటే కష్టాలకు, దుఃఖాలకు, ఆపదలకు గురయిన వ్యక్తి నిర్మలమైన మనస్సుతో తన అవసరం, ఆపద పట్ల అధిక శ్రద్ధతో తన ప్రభువు ముందు వినయవిధేయతలతో, భయభీతులతో అల్లాహ్ (త) తప్పకుండా సహాయం చేస్తాడనే పూర్తి నమ్మకంతో, అల్లాహ్ పరిశుద్ధనామముల, గుణాల ద్వారా ప్రార్థిస్తే ఇటువంటి ప్రార్థన తప్పకుండా స్వీకరించబడుతుంది.

ఈ కారణంగానే ఆయన సత్య ఆరాధ్యుడు. మీరు భావిస్తున్న వారు ఆరాధ్యులు కాలేరు, ఎందుకంటే వారి వద్ద అగోచర జ్ఞానం లేదు. సత్యఆరాధ్యునికి సర్వ అగోచర జ్ఞానం ఉండటం తప్పనిసరి. ఇహపరాలను సంరక్షించే బాధ్యతకు అగోచర జ్ఞానం చాలా అవసరం.

ఆయిషహ్ (ర) ఉల్లేఖన: ఆమె ఇలా అన్నారు: "ప్రజల రేపటి విషయాలు చెప్పగలను అని ఎవరైనా అంటే, ఆ వ్యక్తి అల్లాహ్ కు అసత్యాన్ని అంటగట్టాడు. అల్లాహ్ ఇలా అంటున్నాడు; 'భూమ్యాకాశాల్లో ఉన్న ఏ ప్రాణికీ అగోచర జ్ఞానం లేదు. అగోచర జ్ఞానం కేవలం అల్లాహ్ కే ఉంది." (తైసీరుర్రహ్మాన్)

## 67-93 వాక్యాల అనువాదం:

67. ఆ సత్యతిరస్కారులు ఇలా అంటారు, "మేమూ, మా తాతముత్తాతలూ మట్టిలో కలిసిపోయిన తరువాత కూడ నిజంగానే మమ్మల్ని సమాధుల నుండి లేపటం జరుగుతుందా? 68. ఇలాంటి వార్తలు ఎన్నో మాకు వినిపించబడ్డాయి, పూర్వం మా తాతముత్తాతలకు కూడా వాగ్దానం చేయబడుతూ ఉండేవి. అయితే ఇవి పూర్వ కాలం నుంచి వింటూ వస్తున్న కట్టుకథలు మాత్రమే." 69. ఇలా పలుకు, "భూమిపై సంచరించి చూడండి, నేరస్తులకు ఎటువంటి గతి పట్టిందో!" 70. ఓ ప్రవక్తా! వారి స్థితిని గురించి బాధపడకు. వారి కుట్రల పట్ల వ్యధ చెందకు-71. వారు, "నీవు చెబుతున్నది నిజమే అయితే ఈ బెదిరింపు ఎప్పుడు నెరవేరుతుంది?" అని అడుగుతారు. 72. ఇలా అను, "మీరు ఏ శిక్షను గురించి తొందరపెడుతున్నారో, అందులోని ఒక భాగం మీ సమీపానికి వచ్చి ఉందనడంలో, ఆశ్చర్యం లేదు." 73. యదార్థం ఏమిటంటే, నీ ప్రభువు ప్రజల పట్ల ఎంతో అనుగ్రహం కలవాడు. కాని చాలా మంది కృతజ్ఞత చూపరు. 74. వారి హృదయాలు తమలో ఏమి దాచి ఉంచాయో, మరేమి బహిర్గతం చేస్తున్నాయో, నిస్సందేహంగా నీ ప్రభువుకు బాగా తెలుసు. 75. ఆకాశంలో, భూమిలో దాగి ఉన్న ఏ వస్తువు అయినా, ఒక స్పష్టమైన గ్రంథంలో వ్రాయబడకుండాలేదు.

76. ఇస్రాయీల్ సంతతివారు అధికంగా విభేదిస్తూ ఉన్న విషయాల వాస్తవం ఏమిటో, ఈ ఖుర్ఆన్ వారికి తెలియజేస్తోంది. 77. ఇది విశ్వసించే వారికి మార్గదర్శకత్వం, కారుణ్యమూను. 78. నిశ్చయంగా నీ ప్రభువు వీరి మధ్య కూడా తన ఆజ్ఞ ద్వారా తీర్పు చేస్తాడు. ఆయన ఎంతో శక్తివంతుడు, అన్నీ తెలిసినవాడూను. 79. కనుక ఓ ప్రవక్తా! అల్లాహ్ మీద భారం వెయ్యి. నిశ్చయంగా నీవు స్పష్టంగా సత్యంపై ఉన్నావు. 80. నీవు మృతులకు వినిపించలేవు. నీవు త్రిప్పి పరుగెత్తే బధిరులకు కూడా నీ పిలుపును వినిపించలేవు. 81. అంధులకు మార్గం చూపి, వారు తప్పిపోకుండా కాపాడనూలేవు. మా వాక్యాలను

لَمُخْرَجُوْنَ ۝ لَقَدْ وُعِدْنَا هٰذَا نَحْنُ وَاٰبَآؤُنَا مِنْ قَبْلُ ۙ
اِنْ هٰذَآ اِلَّآ اَسَاطِيْرُ الْاَوَّلِيْنَ ۝ قُلْ سِيْرُوْا فِى الْاَرْضِ
فَانْظُرُوْا كَيْفَ كَانَ عَاقِبَةُ الْمُجْرِمِيْنَ ۝ وَلَا تَحْزَنْ عَلَيْهِمْ
وَلَا تَكُنْ فِىْ ضَيْقٍ مِّمَّا يَمْكُرُوْنَ ۝ وَيَقُوْلُوْنَ مَتٰى هٰذَا
الْوَعْدُ اِنْ كُنْتُمْ صٰدِقِيْنَ ۝ قُلْ عَسٰٓى اَنْ يَّكُوْنَ رَدِفَ
لَكُمْ بَعْضُ الَّذِىْ تَسْتَعْجِلُوْنَ ۝ وَاِنَّ رَبَّكَ لَذُوْ فَضْلٍ
عَلَى النَّاسِ وَلٰكِنَّ اَكْثَرَهُمْ لَا يَشْكُرُوْنَ ۝ وَاِنَّ رَبَّكَ
لَيَعْلَمُ مَا تُكِنُّ صُدُوْرُهُمْ وَمَا يُعْلِنُوْنَ ۝ وَمَا مِنْ غَآئِبَةٍ
فِى السَّمَآءِ وَالْاَرْضِ اِلَّا فِىْ كِتٰبٍ مُّبِيْنٍ ۝ اِنَّ هٰذَا
الْقُرْاٰنَ يَقُصُّ عَلٰى بَنِىْٓ اِسْرَآءِيْلَ اَكْثَرَ الَّذِىْ هُمْ فِيْهِ
يَخْتَلِفُوْنَ ۝ وَاِنَّهٗ لَهُدًى وَّرَحْمَةٌ لِّلْمُؤْمِنِيْنَ ۝ اِنَّ
رَبَّكَ يَقْضِىْ بَيْنَهُمْ بِحُكْمِهٖ ۚ وَهُوَ الْعَزِيْزُ الْعَلِيْمُ ۝
فَتَوَكَّلْ عَلَى اللّٰهِ ۭ اِنَّكَ عَلَى الْحَقِّ الْمُبِيْنِ ۝ اِنَّكَ لَا تُسْمِعُ
الْمَوْتٰى وَلَا تُسْمِعُ الصُّمَّ الدُّعَآءَ اِذَا وَلَّوْا مُدْبِرِيْنَ ۝
وَمَآ اَنْتَ بِهٰدِى الْعُمْىِ عَنْ ضَلٰلَتِهِمْ ۭ اِنْ تُسْمِعُ اِلَّا
مَنْ يُّؤْمِنُ بِاٰيٰتِنَا فَهُمْ مُّسْلِمُوْنَ ۝ وَاِذَا وَقَعَ الْقَوْلُ
عَلَيْهِمْ اَخْرَجْنَا لَهُمْ دَآبَّةً مِّنَ الْاَرْضِ تُكَلِّمُهُمْ ۙ اَنَّ
النَّاسَ كَانُوْا بِاٰيٰتِنَا لَا يُوْقِنُوْنَ ۝ وَيَوْمَ نَحْشُرُ مِنْ كُلِّ
اُمَّةٍ فَوْجًا مِّمَّنْ يُّكَذِّبُ بِاٰيٰتِنَا فَهُمْ يُوْزَعُوْنَ ۝ حَتّٰٓى

విశ్వసించి, విధేయులయ్యే వారికి మాత్రమే నీవు నీ మాటను వినిపించగలవు. 82. మా మాట నెరవేరే సమయం వారిని సమీపించినప్పుడు, మేము వారి కొరకు భూమినుండి ఒక జంతువును తీస్తాము. అది వారితో ఇలా మాట్లాడుతుంది, "ప్రజలు మా వాక్యాలను విశ్వసించలేదు." 83. ఆ దినమును గురించి కొంచెం ఆలోచించు. అప్పుడు మేము ప్రతి సమూహం నుండి మా వాక్యాలను తిరస్కరించే ఒక్కొక్క వర్గాన్ని సమీకరిస్తాము. 84. ఆపై వారిని (వారి వారి తరగతుల ప్రకారం అంతస్తుల వారీగా) ఒక క్రమపద్ధతిలో ఉంచటం జరుగుతుంది. చివరకు అందరూ వచ్చిన తరువాత (వారి ప్రభువు వారిని), ఇలా అడుగుతాడు, "మీరు నా వాక్యాలను పరిశీలించకుండానే ఇట్టే తిరస్కరించారు. 85. ఇదికాక మీరు చేసింది ఏమిటి?" వారు చేసిన దుర్మార్గం వల్ల శిక్షకు సంబంధించిన వాగ్దానం వారి విషయంలో నెరవేరుతుంది. అప్పుడు వారు ఏమీ మాట్లాడలేరు. 86. వారు విశ్రాంతి పొందటానికి మేము రాత్రిని సృష్టించాము. మేము పగలును ప్రకాశవంతంగా చేశాము. వారి బుద్ధికి ఈ విషయాలు తట్టేవికావా? విశ్వసించే వారికి ఇందులో అనేక సూచనలు ఉండేవి. 87. శంఖం ఊదబడే రోజున ఏమి జరుగుతుందో! ఆ రోజున, ఆకాశాలలోని, భూమిలోని సకల సృష్టి రాశులు భయంతో కంపించిపోతాయి. ఆ భయానక పరిస్థితుల నుండి అల్లాహ్ కాపాడదలచిన వారు తప్ప. అందరూ లొంగిపోయి, వినమ్రులై ఆయన ముందు హాజరవుతారు. 88. ఈ రోజున నీవు పర్వతాలను చూచి అవి బాగా స్థిరంగా ఉన్నాయని అనుకుంటున్నావు. కాని మేఘాల మాదిరిగా అవి ఎగురుతూ ఉంటాయి. ఇది అల్లాహ్ శక్తి సామర్థ్యాల మహిమ. ఆయన ప్రతి వస్తువునూ వివేకంతో తీర్చిదిద్దాడు. మీరు చేసేదంతా ఆయనకు బాగా తెలుసు. 89. మంచిని తీసుకువచ్చే వ్యక్తికి అంతకంటే మంచి ప్రతిఫలం లభిస్తుంది. అటువంటి వారు ఆనాటి భయంకర పరిస్థితినుండి సురక్షితంగా ఉంటారు. 90. చెడును తీసుకువచ్చే వారందరూ బోర్లగా అగ్నిలో విసరివేయబడతారు. మీరు చేసిన కర్మల ప్రకారం తప్ప మీరు మరొక విధమైన ప్రతిఫలాన్ని ఎలా పొందగలుగుతారు? 91. (ఓ ప్రవక్తా! వారితో ఇలా అను;) "ఈ నగరం (మక్కా) ప్రభువును మాత్రమే ఆరాధించాలని నాకు ఆజ్ఞ ఇవ్వబడింది. ఆయన దానిని పవిత్రమైన క్షేత్రంగా చేశాడు; ఆయన ప్రతిదానికీ యజమాని. నేను విధేయుడనై ఉండాలనీ, 92. ఈ ఖుర్ఆన్‌ను చదివి వినిపించాలనీ నాకు ఆజ్ఞ ఇవ్వబడింది." ఇక సన్మార్గాన్ని అవలంబించేవాడు తన మేలు కొరకే సన్మార్గాన్ని అవలంబిస్తాడు. మార్గభ్రష్టుడైన వాడితో, "నేను కేవలం హెచ్చరించేవాణ్ణి మాత్రమే" అని అను. వారితో ఇంకా ఇలా అను, 93. "స్తోత్రం కేవలం అల్లాహ్‌కు మాత్రమే తగినది, అతి త్వరలోనే ఆయన మీకు తన సూచనలను చూపుతాడు, మీరు వాటిని గుర్తిస్తారు." మీరు చేసే పనులన్నీ నీ ప్రభువునకు తెలియకుండాలేవు.

اِذَا جَآءُوْ قَالَ اَكَذَّبْتُمْ بِاٰيٰتِيْ وَلَمْ تُحِيْطُوْا بِهَا عِلْمًا
اَمَّاذَا كُنْتُمْ تَعْمَلُوْنَ ۝ وَوَقَعَ الْقَوْلُ عَلَيْهِمْ بِمَا
ظَلَمُوْا فَهُمْ لَا يَنْطِقُوْنَ ۝ اَلَمْ يَرَوْا اَنَّا جَعَلْنَا الَّيْلَ
لِيَسْكُنُوْا فِيْهِ وَالنَّهَارَ مُبْصِرًا ؕ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيٰتٍ
لِّقَوْمٍ يُّؤْمِنُوْنَ ۝ وَيَوْمَ يُنْفَخُ فِي الصُّوْرِ فَفَزِعَ مَنْ
فِي السَّمٰوٰتِ وَمَنْ فِي الْاَرْضِ اِلَّا مَنْ شَآءَ اللّٰهُ ؕ
وَكُلٌّ اَتَوْهُ دٰخِرِيْنَ ۝ وَتَرَى الْجِبَالَ تَحْسَبُهَا
جَامِدَةً وَّهِيَ تَمُرُّ مَرَّ السَّحَابِ ؕ صُنْعَ اللّٰهِ الَّذِيْٓ اَتْقَنَ
كُلَّ شَيْءٍ ؕ اِنَّهٗ خَبِيْرٌ بِمَا تَفْعَلُوْنَ ۝ مَنْ جَآءَ بِالْحَسَنَةِ
فَلَهٗ خَيْرٌ مِّنْهَا ۚ وَهُمْ مِّنْ فَزَعٍ يَّوْمَئِذٍ اٰمِنُوْنَ ۝
وَمَنْ جَآءَ بِالسَّيِّئَةِ فَكُبَّتْ وُجُوْهُهُمْ فِي النَّارِ ؕ هَلْ
تُجْزَوْنَ اِلَّا مَا كُنْتُمْ تَعْمَلُوْنَ ۝ اِنَّمَآ اُمِرْتُ اَنْ اَعْبُدَ
رَبَّ هٰذِهِ الْبَلْدَةِ الَّذِيْ حَرَّمَهَا وَلَهٗ كُلُّ شَيْءٍ ؗ
وَّاُمِرْتُ اَنْ اَكُوْنَ مِنَ الْمُسْلِمِيْنَ ۝ وَاَنْ اَتْلُوَا الْقُرْاٰنَ ۚ
فَمَنِ اهْتَدٰى فَاِنَّمَا يَهْتَدِيْ لِنَفْسِهٖ ۚ وَمَنْ ضَلَّ فَقُلْ
اِنَّمَآ اَنَا مِنَ الْمُنْذِرِيْنَ ۝ وَقُلِ الْحَمْدُ لِلّٰهِ سَيُرِيْكُمْ
اٰيٰتِهٖ فَتَعْرِفُوْنَهَا ؕ وَمَا رَبُّكَ بِغَافِلٍ عَمَّا تَعْمَلُوْنَ ۝

**వాక్యాల సంబంధం:** వెనుకటి వాక్యాల్లో ఏక దైవారాధన గురించి పేర్కొనడం జరిగింది. ఈ వాక్యాల్లో పరలోకం గురించి ప్రస్తావించబడింది. చనిపోయిన తరువాత తిరిగి లేపబడటం ఎలా సాధ్యం అని అవిశ్వాసులు భావించేవారు. ఆలోచించవలసిన విషయం ఏమిటంటే ఉనికి లేని మానవున్ని అల్లాహ్ సృష్టించాడు. మరి చనిపోయిన మానవున్ని అల్లాహ్ సృష్టించలేడా? ప్రతిరోజు ఎంతోమంది మానవులు మరణిస్తున్నారు. ఏ వస్తువునైనా సృష్టించటం అల్లాహ్‌కు ఏమాత్రం కష్టంకాదు. అల్లాహ్ (త) ప్రపంచంలో మానవుణ్ణి సృష్టించగలుగుతున్నప్పుడు, పరలోకంలో ఎందుకు సృష్టించలేడు? ఆలోచించవలసిన విషయం ఏమిటంటే, రాత్రి మీరు మరణానికి గురవుతారు. మళ్ళీ ఉదయం తిరిగి మేల్కొంటారు. ఇది అల్లాహ్ మహిమే. అందువల్ల మరణానంతర జీవితాన్ని తిరస్కరించడం సరికాదు, ధర్మంకాదు.

**67-93 వాక్యాల వ్యాఖ్యానం:-** విగ్రహారాధకుల హృదయాలు మూసుకుపోవటం వల్లే వారు పరలోకాన్ని, మరణానంతర జీవితాన్ని తిరస్కరిస్తున్నారు. అంటే పరలోకం పట్ల, మరణాంతర జీవితం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. దీన్ని అసాధ్యంగా భావిస్తున్నారు. ముహమ్మద్ (స)కి ముందు కూడా చాలా మంది ప్రవక్తలు వచ్చారు. వారు కూడా ఇలాగే వాదించారు. కాని ఇప్పటివరకు అలా జరుగలేదు. అంటే వీరి ఈ మాటలు అవాస్తవం. ఇవి ఎంతమాత్రం సాధ్యం కాదు.

వారి ఈ అహంకారానికి, తిరస్కారానికి తన ప్రవక్త (స) ద్వారా ఇలా సమాధానం ఇస్తూ మీరు ప్రపంచంలో సంచరించి వెనుకటి జాతుల పర్యవసానం ఏమయిందో చూడండి. వారు మా ప్రవక్తలను, పరలోకాన్ని తిరస్కరించారు. ఫలితంగా మేము వారిని నాశనం చేశాము. దీనికి తోడుగా మా ప్రవక్తలనూ, విశ్వాసులను రక్షించుకున్నాము. ఆ ప్రవక్తలు అసత్యం పలికితే మరి ఆ జాతులను ఎందుకు శిక్షించటం జరిగింది. వారిని సృష్టించినవాడే వారిని నాశనం చేశాడు. తప్పకుండా వారిని తిరిగి లేపగల శక్తిగలవాడు.

ఒకవేళ మక్కా విగ్రహారాధకులు మిమ్మల్ని స్వీకరించకపోయినా, విశ్వసించకపోయినా మీరు ఏమాత్రం దుఃఖానికి గురికాకండి. అతి త్వరలో అల్లాహ్ మిమ్మల్ని విశ్వసించేవారిని ఉద్భవింపజేస్తాడు. వారు మిమ్మల్ని విశ్వసిస్తారు. అవిశ్వాసులు నశిస్తారు. మరో విషయం ఏమిటంటే ఈ అవిశ్వాసులు మీకు వ్యతిరేకంగా పన్నుతున్న కుట్రల పట్ల కూడా ఆందోళన చెందకండి ఎందుకంటే అల్లాహ్‌యే మిమ్మల్ని వాటి నుండి రక్షిస్తాడు" అని ప్రవక్త (స)ను ఓదార్చటం జరిగింది. (తైసీరుర్రహ్మాన్)

విగ్రహారాధకులు ప్రళయం గురించి ముస్లిములను ప్రశ్నించేవారు. దాన్ని అసాధ్యంగా భావించేవారు. ఇంకా ఒకవేళ నీవు సత్యవంతుడవే అయితే ప్రళయం ఎప్పుడు వస్తుందో చెప్పు అని ఛాలెంజ్ చేసేవారు. "మీరు చాలా తొందరపెడుతున్నారని, అది దగ్గరలోనే ఉండవచ్చునని" సమాధానం ఇవ్వమని ప్రవక్త (స)ను ఆదేశించడం జరిగింది. (ఇస్రా:17/15ను చూడండి)

ప్రళయ చిహ్నాలు: హుజైఫా బిన్ అసీద్ గఫారీ ఉల్లేఖనం: "మేము ప్రళయం గురించి చర్చించుకుంటూ ఉన్నాము. ప్రవక్త ముహమ్మద్ (స) బాల్కానీ నుండి తొంగి చూచి ఇలా అన్నారు; 'మీరు ఈ పది విషయాలు చూడనంతవరకు ప్రళయం సంభవించదు. అవి: 1) సూర్యుడు పడమర దిక్కు నుండి ఉదయించటం, 2) పొగ ఉద్భవించటం, 3) వింత జంతువు ఉద్భవించటం, 4) యాజూజ్ మాజూజ్‌లు ఉద్భవించటం, 5) ఈసా (అ) అవతరించటం, 6) దజ్జాల్ ఉద్భవించటం, 7) తూర్పుపడమరలు, అరబ్ దేశంలో మూడుచోట్ల భూమి లోపలికి చొచ్చుకొనిపోవుట, 8) అదన్ మధ్య భాగం నుండి అగ్ని ఉద్భవించుట, అది ప్రజల్ని తీర్పు మైదానం వైపు తోలుకుపోతుంది. (సుననె ముస్లిం)

ఒక రోజు ప్రవక్త (స) వింత జంతువు గురించి ప్రస్తావిస్తూ, అది మూడు సార్లు ఉద్భవిస్తుందని అన్నారు. మొదటి సారి గ్రామాల్లో, అడవుల్లో ఉద్భవిస్తుంది. ప్రజలు గ్రామాల్లో, నగరాల్లో దాన్ని గురించి చెప్పుకుంటారు. ప్రజలు అల్లాహ్ పవిత్ర గృహమైన కాబతుల్లాహ్‌లో హజరె అస్వద్ మరియు మఖామె ఇబ్రాహీమ్‌ల మధ్య దాన్ని చూసి బెదిరిపోతారు. అది తన తలతో మట్టిని ఎగురవేస్తూ ఉంటుంది. దాన్ని చూసి ప్రజలు అటుఇటూ

పారిపోతుంటారు. కాని విశ్వాసుల ఒక సమూహం మాత్రం నిలకడగా ఉంటుంది.

ఆ వింత జంతువు వారి నుండి ప్రారంభిస్తుంది. వారి ముఖాలను నక్షత్రాల్లా మెరిసేలా చేసి వేస్తుంది. అది ప్రపంచం అంతా తిరుగుతుంది. దాన్ని ఎవరూ పట్టలేరు. దాని నుండి ఎవరూ తప్పించుకోలేరు. చివరికి ఒక వ్యక్తి నమాజులో దాన్నుండి అల్లాహ్ శరణు కోరుతూ ఉంటాడు. కాని అది అతని వెనుక నుండి వచ్చి నీవు ఇప్పుడు నమాజ్ చేస్తున్నావా? అని అంటుంది. మళ్ళీ ముందు నుండి వచ్చి అతని ముఖంపై ఒక గుర్తు వేసి వెళ్లిపోతుంది. ఆ తరువాత ప్రజలు తమ తమ పనుల్లో నిమగ్నమయిపోతారు. తమతమ స్థానాల్లో ఉంటారు. కాని వారి గుర్తుల ద్వారా విశ్వాసి ఎవరో అవిశ్వాసి ఎవరో గుర్తించబడతారు. చివరికి విశ్వాసి అవిశ్వాసిని, అవిశ్వాసి విశ్వాసిని నా హక్కు నాకు ఎందుకు ఇవ్వవు అని వాదించడం జరుగుతుంది. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

తీర్పు దినం నాడు పర్వతాలు, కొండలు తమ స్థానాల్లో ఉండవు. పైగా మేఘాల్లా ఎగురుతూ ఉంటాయి. అంటే ఇదంతా అల్లాహ్ శక్తియుక్తుల వల్లే జరుగుతుంది. ఆయనే ప్రతి వస్తువునూ ధృడంగా సృష్టించాడు అయినప్పటికీ వాటిని దూదిలా ఎగురవేయగల సమర్థుడు. (అహ్సనుల్ బయాన్)

ఆ తరువాతి వాక్యాల్లో నా బాధ్యత కేవలం సందేశ ప్రచారమేనని, నా సందేశ ప్రచారాన్ని స్వీకరిస్తే లాభం వారిదేనని, అల్లాహ్ శిక్ష నుండి తప్పించుకుంటారని, అదే విధంగా నా సందేశ ప్రచారాన్ని తిరస్కరించిన వారిని స్వయంగా అల్లాహ్యే విచారిస్తాడని, వారిని వ్యధాభరితమైన నరకశిక్షకు గురిచేస్తాడని పేర్కొనడం జరిగింది. (అహ్సనుల్ బయాన్)

---

# సూరహ్ ఖసస్ పరిచయం

సూరహ్ ఖసస్‌లో సత్యాసత్యాల పోరాటాన్ని గురించి ప్రస్తావించబడింది. ఒకవైపు అల్లాహ్ సైన్యమైన పేద, బలహీనులైన మూసా మరియు హారూన్‌లు. రెండవవైపు చక్రవర్తి అయిన ఫిర్‌ఔన్. ఫిర్‌ఔన్ తన శక్తి కారణంగా మూసా జాతి పిల్లలను హతమార్చేవాడు. బాలికలను వదలిపెట్టేవాడు. వారు ఫిర్‌ఔన్ జాతి వారి ఇళ్ళల్లో పని మనుషులుగా ఉండటానికి, ఫిర్‌ఔన్ నేనే దేవుడ్నని వాదించేవాడు. నాకు ఎవరి సందేశాన్నీ స్వీకరించవలసిన అవసరం లేదని అహంకారంగా ప్రవర్తించేవాడు. మూసా జాతి స్త్రీలు మా ఇళ్లల్లో పనివారుగా ఉన్నారు. అలాంటప్పుడు నేనతని మాట ఎలా వినగలను అని వ్యర్థప్రలాపాలు చేసేవాడు.

అదే విధంగా ఖారూన్ తన వద్ద ఉన్న ధనం తన శక్తియుక్తుల వల్ల సంపాదించిందని, లభించిందని, ఇందులో అల్లాహ్ ఉపకారం ఏమీ లేదని, వీరిద్దరూ తమ తమ సంపదల కారణంగా సత్యాన్ని తిరస్కరించేవారు. చివరికి సర్వనాశనం అయ్యారు. మూసా మరియు అతని జాతి ప్రజలు సాఫల్యం పొందారు.

అందువల్ల ఓ అవిశ్వాసులారా! విగ్రహారాధకులారా! మీరూ ఫిర్‌ఔన్, ఖారూన్‌లలా అవమానం పాలౌతారు. మూసా మరియు అతని జాతిలా ముహమ్మద్ (స) మరియు అతని అనుచరులైన పేద ముస్లిములు సాఫల్యం పొందుతారు.

---

## 1-19 వాక్యాల అనువాదం:

అనంత కృపాశీలుడు అపారకరుణామయుడు అయిన అల్లాహ్ పేరుతో

1. తా-సీన-మీమ్. 2. ఇవి స్పష్టమైన గ్రంథంలోని వాక్యాలు. 3. మేము మూసా, ఫిర్‌ఔన్‌ల వృత్తాంతాన్ని విశ్వసించే వారి కోసం మీకు వినిపిస్తున్నాము. 4. అసలు విషయం ఏమిటంటే, ఫిర్‌ఔను భూమి మీద తిరుగుబాటు వైఖరిని అవలంబించాడు. దాని ప్రజలను

طٰسٓمٓ ۞ تِلْكَ اٰيٰتُ الْكِتٰبِ الْمُبِيْنِ ۞ نَتْلُوْا عَلَيْكَ
مِنْ نَّبَاِ مُوْسٰى وَفِرْعَوْنَ بِالْحَقِّ لِقَوْمٍ يُّؤْمِنُوْنَ ۞
اِنَّ فِرْعَوْنَ عَلَا فِي الْاَرْضِ وَجَعَلَ اَهْلَهَا شِيَعًا
يَّسْتَضْعِفُ طَآئِفَةً مِّنْهُمْ يُذَبِّحُ اَبْنَآءَهُمْ وَيَسْتَحْيٖ نِسَآءَهُمْ
اِنَّهٗ كَانَ مِنَ الْمُفْسِدِيْنَ ۞ وَنُرِيْدُ اَنْ نَّمُنَّ عَلَى

వర్గాలుగా విభజించాడు. వారిలోని ఒక వర్గాన్ని అతడు నీచపరచేవాడు. వారి బాలురను హతమార్చేవాడు; వారి బాలికలను మాత్రం వదలివేసేవాడు. నిశ్చయంగా అతడు దుష్టులలోనివాడు. 5. భూమిలో అణచివేయబడిన వారిని కనికరించాలనీ, వారిని నాయకులుగా చేయాలనీ, వారినే వారసులుగా చేయాలనీ, 6. భూమిలో వారికి అధికారాన్ని ప్రసాదించాలనీ, వారి ద్వారా ఫిర్ఔన్, హామానులకూ, వారి సైన్యాలకూ తాము భయపడుతూ వచ్చిన దానినే చూపాలనీ మేము కోరాము. 7. మేము మూసా తల్లికి ఇలా సూచించాము, "అతనికి పాలుపట్టు, అతని ప్రాణానికి ప్రమాదముందని నీకు అనిపించినప్పుడు అతనిని నదిలో విడిచిపెట్టు, ఏమాత్రం భయపడకు, బాధపడకు, మేము అతనిని నీ వద్దకే తిరిగి చేరుస్తాము, అతనిని ప్రవక్తలలో ఒకడుగా చేస్తాము." 8. చివరకు ఫిర్ఔను ఇంటివారు అతనిని (నదిలో నుండి) బయటికి తీశారు, అతను వారికి శత్రువై దుఃఖ కారణం అవటానికి. నిజంగానే ఫిర్ఔను, హామాను, వారి సైన్యాలు (తమ వ్యూహాలరీత్యా) ఎంతో పాపిష్టులు. 9. ఫిర్ఔను భార్య ఇలాఅన్నది, "ఇతడు నీకూ నాకు కంటి చలువ. ఇతనిని చంపకు. బహుశా ఇతడు మనకు ఉపయోగపడవచ్చు. లేదా మనం ఇతనిని కుమారునిగానైనా చేసుకోవచ్చు." కాని వారికి వాస్తవం తెలియదు. 10. అటు మూసా తల్లి హృదయం తల్లడిల్లిపోసాగింది. ఆమె విశ్వసించే వారిలా ఉండాలని, మేము ఆమె హృదయాన్ని ధైర్యంతో నింపాము. లేకపోతే, ఆమె అతని రహస్యాన్ని బయటపెట్టి ఉండేదే. 11. ఆమె మూసా సోదరితో, "అతనిని వెంబడిస్తూ వెళ్ళు" అని అన్నది. తదనుగుణంగా ఆమె దూరంగా ఉంటూ అతనిని గమనించసాగింది. కాని అది వారికి తెలియదు. 12. మేము మొదట్లోనే పాలుపట్టే స్త్రీల స్తనాల నుండి పిల్లవాడు పాలు తాగకుండా నిషేధించాము. (అది చూసి) ఆ బాలిక వారితో ఇలా అన్నది, "అతనిని పెంచి పోషించే బాధ్యతను స్వీకరించే, అతని మేలును కోరే ఇంటి వారిని గురించి నేను మీకు తెలుపనా?" 13. ఈ విధంగా మేము మూసాను అతని తల్లి వద్దకు

الَّذِيْنَ اسْتُضْعِفُوْا فِي الْاَرْضِ وَنَجْعَلَهُمْ اَئِمَّةً وَّنَجْعَلَهُمُ
الْوٰرِثِيْنَ ۙ وَنُمَكِّنَ لَهُمْ فِي الْاَرْضِ وَنُرِيَ فِرْعَوْنَ
وَهَامٰنَ وَجُنُوْدَهُمَا مِنْهُمْ مَّا كَانُوْا يَحْذَرُوْنَ ۝ وَ
اَوْحَيْنَآ اِلٰٓى اُمِّ مُوْسٰٓى اَنْ اَرْضِعِيْهِ ۚ فَاِذَا خِفْتِ
عَلَيْهِ فَاَلْقِيْهِ فِي الْيَمِّ وَلَا تَخَافِيْ وَلَا تَحْزَنِيْ ۚ اِنَّا
رَآدُّوْهُ اِلَيْكِ وَجَاعِلُوْهُ مِنَ الْمُرْسَلِيْنَ ۝ فَالْتَقَطَهٗٓ
اٰلُ فِرْعَوْنَ لِيَكُوْنَ لَهُمْ عَدُوًّا وَّحَزَنًا ۗ اِنَّ فِرْعَوْنَ وَ
هَامٰنَ وَجُنُوْدَهُمَا كَانُوْا خٰطِئِيْنَ ۝ وَقَالَتِ امْرَاَتُ
فِرْعَوْنَ قُرَّتُ عَيْنٍ لِّيْ وَلَكَ ۗ لَا تَقْتُلُوْهُ ۖ عَسٰٓى اَنْ
يَّنْفَعَنَآ اَوْ نَتَّخِذَهٗ وَلَدًا وَّهُمْ لَا يَشْعُرُوْنَ ۝ وَاَصْبَحَ
فُؤَادُ اُمِّ مُوْسٰى فٰرِغًا ۗ اِنْ كَادَتْ لَتُبْدِيْ بِهٖ لَوْلَآ
اَنْ رَّبَطْنَا عَلٰى قَلْبِهَا لِتَكُوْنَ مِنَ الْمُؤْمِنِيْنَ ۝ وَ
قَالَتْ لِاُخْتِهٖ قُصِّيْهِ ۫ فَبَصُرَتْ بِهٖ عَنْ جُنُبٍ وَّهُمْ
لَا يَشْعُرُوْنَ ۙ وَحَرَّمْنَا عَلَيْهِ الْمَرَاضِعَ مِنْ قَبْلُ
فَقَالَتْ هَلْ اَدُلُّكُمْ عَلٰٓى اَهْلِ بَيْتٍ يَّكْفُلُوْنَهٗ لَكُمْ
وَهُمْ لَهٗ نٰصِحُوْنَ ۝ فَرَدَدْنٰهُ اِلٰٓى اُمِّهٖ كَيْ تَقَرَّ
عَيْنُهَا وَلَا تَحْزَنَ وَلِتَعْلَمَ اَنَّ وَعْدَ اللّٰهِ حَقٌّ وَّلٰكِنَّ
اَكْثَرَهُمْ لَا يَعْلَمُوْنَ ۝ وَلَمَّا بَلَغَ اَشُدَّهٗ وَاسْتَوٰٓى

اٰتَیۡنٰهُ حُکۡمًا وَّعِلۡمًا ؕ وَکَذٰلِکَ نَجۡزِی الۡمُحۡسِنِیۡنَ ﴿۱۴﴾ وَ
دَخَلَ الۡمَدِیۡنَۃَ عَلٰی حِیۡنِ غَفۡلَۃٍ مِّنۡ اَهۡلِهَا فَوَجَدَ
فِیۡهَا رَجُلَیۡنِ یَقۡتَتِلٰنِ ٭۫ هٰذَا مِنۡ شِیۡعَتِهٖ وَهٰذَا مِنۡ
عَدُوِّهٖ ۚ فَاسۡتَغَاثَهُ الَّذِیۡ مِنۡ شِیۡعَتِهٖ عَلَی الَّذِیۡ مِنۡ
عَدُوِّهٖ ۙ فَوَکَزَهٗ مُوۡسٰی فَقَضٰی عَلَیۡهِ ٭۫ قَالَ هٰذَا مِنۡ
عَمَلِ الشَّیۡطٰنِ ؕ اِنَّهٗ عَدُوٌّ مُّضِلٌّ مُّبِیۡنٌ ﴿۱۵﴾ قَالَ رَبِّ
اِنِّیۡ ظَلَمۡتُ نَفۡسِیۡ فَاغۡفِرۡ لِیۡ فَغَفَرَ لَهٗ ؕ اِنَّهٗ هُوَ
الۡغَفُوۡرُ الرَّحِیۡمُ ﴿۱۶﴾ قَالَ رَبِّ بِمَاۤ اَنۡعَمۡتَ عَلَیَّ فَلَنۡ
اَکُوۡنَ ظَهِیۡرًا لِّلۡمُجۡرِمِیۡنَ ﴿۱۷﴾ فَاَصۡبَحَ فِی الۡمَدِیۡنَۃِ
خَآئِفًا یَّتَرَقَّبُ فَاِذَا الَّذِی اسۡتَنۡصَرَهٗ بِالۡاَمۡسِ
یَسۡتَصۡرِخُهٗ ؕ قَالَ لَهٗ مُوۡسٰۤی اِنَّکَ لَغَوِیٌّ مُّبِیۡنٌ ﴿۱۸﴾
فَلَمَّاۤ اَنۡ اَرَادَ اَنۡ یَّبۡطِشَ بِالَّذِیۡ هُوَ عَدُوٌّ لَّهُمَا ۙ
قَالَ یٰمُوۡسٰۤی اَتُرِیۡدُ اَنۡ تَقۡتُلَنِیۡ کَمَا قَتَلۡتَ نَفۡسًۢا
بِالۡاَمۡسِ ٭ۖ اِنۡ تُرِیۡدُ اِلَّاۤ اَنۡ تَکُوۡنَ جَبَّارًا فِی
الۡاَرۡضِ وَمَا تُرِیۡدُ اَنۡ تَکُوۡنَ مِنَ الۡمُصۡلِحِیۡنَ ﴿۱۹﴾ وَجَآءَ

తిరిగి చేర్చాము. ఆమె కన్నులకు చల్లదనం కలగాలని, ఆమె దుఃఖపడకుండా ఉండాలని. అల్లాహ్ వాగ్దానం నిజమైనదని ఆమె తెలుసుకోవాలని. కాని చాలా మందికి ఈ విషయం తెలియదు. 14. మూసా తన నిండు యౌవనదశకు చేరుకున్నప్పుడు, అతని పెరుగుదల పరిపక్వతను సంతరించుకున్నప్పుడు, మేము అతనికి వివేకాన్నీ, జ్ఞానాన్నీ ప్రసాదించాము. మేము సజ్జనులకు ఇలాంటి ప్రతిఫలాన్నే ఇస్తూ ఉంటాము. 15. (ఒక రోజు) నగరవాసులు ఏమరుపాటులో ఉన్న సమయంలో అతను నగరంలోకి ప్రవేశించాడు. అక్కడ అతను ఇద్దరు వ్యక్తులు ఘర్షణపడుతూ ఉండటాన్ని చూశాడు. ఒకడు స్వయంగా అతనిజాతికి చెందినవాడు, రెండోవాడు అతని శత్రుజాతికి చెందినవాడు. అతని జాతి వ్యక్తి శత్రుజాతి వానికి వ్యతిరేకంగా సహాయపడమని అతనిని పిలిచాడు. మూసా అతనిని ఒక గుద్దుతో కడతేర్చాడు. (వెంటనే) మూసా, "ఇది షైతాను నిర్వాకం. అతడు బద్ధ శత్రువు, స్పష్టంగా దారితప్పించేవాడు" అని అన్నాడు. 16. తరువాత అతను ఇలా అన్నాడు, "నా ప్రభూ! నేను నా ఆత్మకు అన్యాయం చేశాను, నన్ను క్షమించు." అప్పుడు అల్లాహ్ అతనిని క్షమించాడు. ఆయన క్షమించేవాడు, కరుణించేవాడూను. 17. మూసా ఇలా ప్రతిజ్ఞ చేశాడు, "నా ప్రభూ! నీవు నాకు మహోపకారం చేశావు. ఇక నేను ఎన్నడూ నేరస్తులకు సహాయపడను." 18. మరుసటి రోజు ఉదయం అతను భయపడుతూ, ఏదైనా ప్రమాదం ముంచుకొస్తుందేమో అని జాగ్రత్తగా నలువైపులా పరికిస్తూ నగరంలో పోతూ ఉండగా అకస్మాత్తుగా అంతకు ముందురోజు సహాయానికై తనను పిలిచిన వ్యక్తే ఈ రోజు మళ్ళీ తనను పిలుస్తూ ఉండటాన్ని చూశాడు. అప్పుడు "నీవు పూర్తిగా మార్గం తప్పావు" అని మూసా అన్నాడు. 19. తరువాత శత్రుజాతి వ్యక్తిపై దాడి చేద్దామని మూసా అనుకున్నప్పుడు, అతడు బిగ్గరగా ఇలా అన్నాడు: "మూసా! నీవు నిన్న ఒక వ్యక్తిని చంపినట్లుగానే ఈ రోజు నన్ను కూడా చంపుతావా? నీవు ఈ దేశంలో దుర్మార్గుడుగా ఉండదలచుకున్నావా? సంస్కరణకర్తగా ఉండదలచుకోలేదా?

---

వాక్యాల సంబంధం: వెనుకటి వాక్యాల్లో మూసా వృత్తాంతం ప్రస్తావించబడింది. ఈ వాక్యాల్లో మూసా మద్‌యన్ వైపు వలసపోవటం ఉద్యోగం, వివాహం ఫిర్ఔన్ ముందు ఏకదైవారాధనను గురించి ప్రస్తావించటం, ఫిర్ఔన్ తిరస్కరించటం, ఫిర్ఔన్ వినాశనం గురించి పేర్కొనడం జరిగింది.

**1-19 వాక్యాల వ్యాఖ్యానం:-** ఫిర్ఔన్ ఈజిప్టులో అహంకారంగా ప్రవర్తించసాగాడు. అతని గర్వానికి, అహంకారానికి హద్దులు లేకుండాపోయాయి. అతడు దుర్మార్గాలకు, అత్యాచారాలకు పాల్పడసాగాడు. ఫిర్ఔన్ ఈజిప్టు ప్రజలను అనేక వర్గాలుగా విభజించి ఉంచాడు. ఫిర్ఔన్ ఇస్రాయీలు ప్రజలను నీచబానిసత్వానికి

గురిచేసేవాడు. వారి పట్ల నీచంగా ప్రవర్తించేవాడు. వారి కుమారులను బాల్యంలోనే సంహరించేవాడు. బాలికలను వారు పెద్దవారైన తరువాత వారిని తమ ఇళ్ళల్లో పాచిపనులు చేయించుకోడానికి వదలిపెట్టేవాడు. స్త్రీలను అనేక రకాలుగా హింసించేవాడు. ఎవరివల్ల తనకు నష్టం కలుగుతుందని తెలియజేయబడిందో అది జరగకుండా ఉంటుందని భావించేవాడు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

మూసా (అ) జన్మించిన వెంటనే, అతని తల్లిగారు ఆందోళనకు గురయ్యారు. అప్పుడు అల్లాహ్ (త) మూసా (అ)ను రక్షిస్తానని, అంతవరకు అతనికి పాలు పడుతూ ఉండమని, ఫిర్ఔన్ ప్రజలకు తెలిసే సమయం రాగానే ఎలాంటి భయానికి గురికాకుండా ఒక తెప్పలో వేసి నైలునదిలో వదలివేయమని, నీ బిడ్డను తిరిగి నీకు అప్పజెప్పడం జరుగుతుందని, మూసా (అ) పెద్దవాడైన తరువాత అతనికి ప్రవక్త పదవి ప్రసాదిస్తామని ఓదార్చాడు.

మూసా తల్లి అతన్ని ఒక సురక్షితమైన తొట్టెలో పెట్టి నైలునదిలో వదలివేసింది. అంతేకాక ఆమె తన పన్నెండేళ్ళ కూతురును ఆ తొట్టెను దూరం నుండి అది ఎటు వెళుతుందో గమనిస్తూ ఉండమని చెప్పింది. ఆ అమ్మాయి అలాగే చేసింది. అల్లాహ్ ఆజ్ఞ వల్ల ఆ తొట్టె పారుతూ ఫిర్ఔన్ భవనానికి సమీపంగా వెళ్ళింది.

ఫిర్ఔన్ సేవకులు తొట్టెలో ఉన్న ఆ బాలుణ్ణి తీసుకుని ఫిర్ఔన్‌కు అప్పగించారు. ఫిర్ఔన్ భార్య ఆసియహ్ ఆ బిడ్డను చూడగానే "ఈ బిడ్డచాలా ముద్దుగా ఉన్నాడు. ఈ బిడ్డ నాకూ ఫిర్ఔన్‌కి కంటిచలువ కాగలడు అని అమిత సంతోషాన్ని వ్యక్తం చేసింది. ఈ బిడ్డను హతమార్చరాదని, ఈ బిడ్డను మేము దత్తత తీసుకుంటామని, మా కొరకు ఈ బిడ్డ లాభదాయకం కాగలడు" అని చెప్పింది.

ఫిర్ఔన్ భార్య మూసా కొరకు పాలు పట్టే స్త్రీని ఏర్పాటు చేసింది, కాని మూసా (అ) ఆమె పాలు త్రాగలేదు. మరో స్త్రీని ఏర్పాటు చేశారు. కాని ఆమె పాలు కూడా త్రాగలేదు. ఈ విధంగా అనేక స్త్రీలను ఏర్పాటు చేసారు. కాని మూసా (అ) ఎవరి పాలూ త్రాగలేదు. ఫిర్ఔన్ భవనంలోని ప్రజలందరూ ఆందోళనకు గురయ్యారు.

అయితే మూసా (అ) సోదరి జరుగుతున్నదంతా మౌనంగా గమనిస్తూనే ఉంది. ఆమె ధైర్యం చేసి వారితో, "నాకు తెలిసిన ఒక పాలుపట్టే స్త్రీ ఉంది. మూసా (అ) తప్పకుండా ఆమె పాలు త్రాగగలడు అని విన్నవించుకుంది. అంతఃపుర మహిళలు వెంటనే ఆ స్త్రీని పిలిపించారు. ఆ పిల్లవాడు ఆ స్త్రీ ఒడిలోకి వెళ్ళిన వెంటనే పాలు త్రాగడం మొదలు పెట్టాడు. అల్లాహ్ (త) మూసా (అ)ను అతని ఇంటి నుండి నైలునది ద్వారా ఫిర్ఔన్ భవనంలోకి అతని తల్లి వద్దకు చేర్చాడు. ఈవిధంగా అల్లాహ్(త) మూసా (అ) తల్లికి చేసిన వాగ్దానం నెరవేర్చాడు. ఎవరికీ దీన్ని గురించి ఏమాత్రం అనుమానం కలుగలేదు. (తైసీరుర్రహ్మాన్)

మూసా (అ) ఎటువంటి అభ్యంతరం లేకుండా తన తల్లిపాలు త్రాగటం చూసి, ఫిర్ఔన్ అతని తల్లిని రాజభవనంలోనే ఉండమని ప్రాధేయపడ్డాడు. దీనివల్ల మూసా(అ) సంరక్షణ సజావుగా సాగుతుందని అభిప్రాయపడ్డాడు. కాని ఆమె "నేను భర్తను, పిల్లల్ని వదలి ఇక్కడ ఉండలేనని అశక్తత వ్యక్తం చేసింది. చివరకు బిడ్డను తన ఇంటికి తీసుకుని వెళ్ళమని, అక్కడే ఆహార బాధ్యతలు, సంరక్షణా బాధ్యతలు నిర్వర్తించమని, పారితోషికం రాజభవనం నుండి లభిస్తుందని నిర్ణయించబడింది. చూడండి, అల్లాహ్ ఎంత వివేకవంతుడో! తల్లి తన బిడ్డకు పాలుపడుతుంది. పారితోషికం ఫిర్ఔన్ భవనం నుండి పొందుతుంది. అదే విధంగా అల్లాహ్ (త) నీ బిడ్డను నీ వద్దకు చేరుస్తామని వాగ్దానం చేశాడు. చాలా అమోఘమైన రీతిలో తిరిగి చేర్చాడు. ఎంత అద్భుతం!

చాలా మందికి కార్యాలు ఎలా నెరవేర్చబడతాయో సరిగా తెలిసి ఉండదు. కాని అల్లాహ్‌కు అన్నీ తెలిసి ఉంటాయి. అందువల్లే అల్లాహ్ (త) ఇలా ఆదేశించాడు. (అల్‌బఖర-216). అందువల్ల మానవులు తమ ఇష్టాఇష్టాలను అటు ఉంచి జీవిత ప్రతిరంగంలోనూ అల్లాహ్, ఆయన ప్రవక్త (స) ఆదేశాలను దృష్టిలో ఉంచుకోవాలి. వాటిలోనే వారి సాఫల్యం, సుఖం దాగి ఉన్నాయి. (అహ్‌సనుల్ బయాన్)

మూసా (అ) యవ్వనానికి చేరుకొని దృఢంగా తయారయ్యారు. అల్లాహ్ (త) మూసా (అ)కు జ్ఞానాన్ని, వివేకాన్ని ప్రసాదించాడు. అంటే దైవదౌత్యం ప్రసాదించాడు. అంటే మంచి వాళ్ళకు మేము ఈ విధంగా అనుగ్రహిస్తూ ఉంటాము. అంటే ఇంత గొప్ప పదవికి మార్గాలు సుగమం చేస్తూ ఉంటాము. ఉదాహరణకు మూసా ద్వారా ఒక ఖిబ్తీ హతమార్చబడ్డాడు. దీనికారణంగా మూసా ఈజిప్టు వదలి మద్‌యన్ వెళ్ళవలసి వచ్చింది. అంటే నగరవాసుల విశ్రాంతి సమయంలో మూసా (అ) బయటకు వెళ్ళారు. అక్కడ ఇద్దరు వ్యక్తులు ఘర్షించు కుంటున్నారు. వారిలో ప్రతి ఒక్కరూ రెండవవాడ్ని చంపే ప్రయత్నంలో ఉన్నారు. వారిలో ఒకరు ఖిబ్తీ జాతికి చెందిన వాడు, రెండవవాడు మూసా (అ) జాతికి చెందినవాడు. అతని జాతికి చెందినవాడు అతనితో ఫిర్యాదు చేశాడు. అనుకోకుండా మూసా (అ) ఖిబ్తీ వ్యక్తికి ఒక్క గుద్దు గుద్దాడు. దైవలీల చూడండి! ఆ గుద్దు తగలగానే ఆ వ్యక్తి మరణించాడు. అది చూసి మూసా (అ) చాలా చింతించారు. ఇంకా షైతాన్ నా వల్ల ఈ పాపకార్యం చేయించాడని గ్రహించారు. ఎందుకంటే షైతాన్ మానవుని బద్ధ శత్రువు. మానవునికి మార్గభ్రష్టతకు గురిచేస్తాడు. క్షమించమని అల్లాహ్‌ను వేడుకున్నారు. అల్లాహ్ అతన్ని క్షమించివేశాడు. మూసా (అ) అల్లాహ్‌కు కృతజ్ఞతలు కూడా తెలుపుకున్నారు.

ఆ తరువాత ఈ సంఘటన పర్యవసానం ఏమవుతుందో చూద్దామని నగరంలో బయలుదేరారు. ఆ వ్యక్తి మళ్ళీ మరో వ్యక్తితో ఘర్షణ పడుతూ కనబడ్డాడు. మూసా (అ) అతనికి చీవాట్లు పెట్టారు. ఆ సందర్భంలోనే అతను నిన్న అతన్ని చంపినట్లుగా నన్ను కూడా చంపుతావా ఏమిటి? అని బిగ్గరగా అరిచాడు. ఈ విధంగా నిన్న ఖిబ్తీని చంపినది ఎవరో తెలిసిపోయింది. మూసా (అ)ను వెదకటానికి ఫిర్‌ఔన్ భటులను పంపాడు. వారు అన్నివైపులా మూసా (అ) కొరకు గాలించారు. కాని లాభం లేకపోయింది. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

## 20-42 వాక్యాల అనువాదం:

20. దీని తరువాత ఒక వ్యక్తి నగరం యొక్క ఆ చివర నుండి పరుగెత్తుకుంటూ వచ్చి ఇలా అన్నాడు, "మూసా! సైనికులు నిన్ను హత్య చేయటానికి సంప్రదింపులు జరుపుతున్నారు. ఇక్కడ నుండి పారిపో, నేను నీ శ్రేయోభిలాషిని." 21. ఈ వార్త వినగానే, మూసా భయపడుతూ జాగ్రత్తగా బయలుదేరాడు. అతను ఇలా ప్రార్థించాడు, "నా ప్రభూ! నన్ను దుర్మార్గుల నుండి రక్షించు." 22. మూసా మద్‌యన్ వైపునకు ప్రయాణమయినప్పుడు ఇలా అనుకున్నాడు, "నా ప్రభువు నన్ను సరియైన మార్గంలో నడుపుతాడని ఆశిస్తున్నాను." 23. అతడు మద్‌యన్ బావి వద్దకు చేరుకున్నప్పుడు చాలా మంది ప్రజలు తమ పశువులకు నీరు త్రాపటాన్నీ, వారికి దూరంగా ఒక ప్రక్క ఇద్దరు స్త్రీలు తమ పశువులను ఆపి ఉంచటాన్నీ చూశాడు. మూసా ఆ స్త్రీలను, 'మీకు వచ్చిన చిక్కు ఏమిటి?" అని అడిగాడు. వారు ఇలా సమాధానం చెప్పారు, 'ఈ పశువుల కాపరులు

رَجُلٌ مِّنْ اَقْصَا الْمَدِيْنَةِ يَسْعٰى ز قَالَ يٰمُوْسٰٓى اِنَّ
الْمَلَاَ يَاْتَمِرُوْنَ بِكَ لِيَقْتُلُوْكَ فَاخْرُجْ اِنِّىْ لَكَ مِنَ
النّٰصِحِيْنَ ۝ فَخَرَجَ مِنْهَا خَآئِفًا يَّتَرَقَّبُ قَالَ رَبِّ نَجِّنِىْ
مِنَ الْقَوْمِ الظّٰلِمِيْنَ ۝ وَلَمَّا تَوَجَّهَ تِلْقَآءَ مَدْيَنَ قَالَ
عَسٰى رَبِّىْٓ اَنْ يَّهْدِيَنِىْ سَوَآءَ السَّبِيْلِ ۝ وَلَمَّا وَرَدَ
مَآءَ مَدْيَنَ وَجَدَ عَلَيْهِ اُمَّةً مِّنَ النَّاسِ يَسْقُوْنَ ۵ وَ
وَجَدَ مِنْ دُوْنِهِمُ امْرَاَتَيْنِ تَذُوْدٰنِ ۚ قَالَ مَا خَطْبُكُمَا ؕ
قَالَتَا لَا نَسْقِىْ حَتّٰى يُصْدِرَ الرِّعَآءُ وَاَبُوْنَا شَيْخٌ
كَبِيْرٌ ۝ فَسَقٰى لَهُمَا ثُمَّ تَوَلّٰٓى اِلَى الظِّلِّ فَقَالَ رَبِّ

తమ పశువులను తోలుకుపోవనంతవరకు మేము మా పశువులకు నీరు తాగించలేము. మా తండ్రిగారు చాలా వృద్ధులు." 24. ఇది విని మూసా వారి పశువులకు నీరు త్రాపాడు. తరువాత నీడ ఉన్న ఒక స్థలంలోకి పోయి కూర్చున్నాడు, ఇలా అన్నాడు, "స్వామీ! నీవు నాపై ఏ మేలును అవతరింపజేసినా, నేను దాని అవసరం కలవాడనే." (ఎంతో సేపు కాలేదు) 25. ఆ ఇద్దరు స్త్రీలలోని ఒకామె సిగ్గుపడుతూ, బిడియ పడుతూ అతని వద్దకు వచ్చి ఇలా చెప్పసాగింది, "నా తండ్రిగారు మిమ్మల్ని పిలుస్తున్నారు: మీరు మా పశువులను నీరు త్రాపించిన దానికి గాను మీకు ప్రతిఫల మీయడానికి." మూసా ఆయన వద్దకు వెళ్ళి తన పూర్తి వృత్తాంతాన్ని వినిపించినప్పుడు, ఆయన ఇలా అన్నారు, "ఏమాత్రం భయపడకు, ఇప్పుడు నీవు దుర్మార్గపు ప్రజల బారి నుండి బయటపడ్డావు." 26. ఆ ఇద్దరు స్త్రీలలోని ఒకామె తన తండ్రితో ఇలా అన్నది, "తండ్రిగారూ, ఈ వ్యక్తిని నౌకరుగా పెట్టుకోండి. బలవంతుడూ, నమ్మకస్తుడూ అయినవాడే మీరు నౌకరుగా పెట్టుకోవటానికి అన్ని విధాలా ఉత్తముడు." 27. ఆమె తండ్రి (మూసాతో) ఇలా అన్నాడు, "నీవు నా వద్ద ఎనిమిది సంవత్సరాల వరకు సేవకుడుగా ఉండే షరతుకు ఒప్పుకుంటే నా ఇద్దరు కుమార్తెలలో ఒకామెను నీకిచ్చి వివాహం చేయదలచుకున్నాను. ఒకవేళ పది సంవత్సరాలు పూర్తిచేయదలిస్తే అది నీ ఇష్టం. నేను నిన్ను బలవంతం పెట్టదలచుకోలేదు. అల్లాహ్ కోరితే నీవు నన్ను మంచి మనిషిగా చూస్తావు." 28. మూసా (అ) ఇలా జవాబు పలికాడు, "ఈ విషయం మీకూ నాకూ మధ్య నిర్ణయమైపోయినట్లే. ఈ రెండు గడువులలో నేను దేన్ని పూర్తిచేసినా, దాని తరువాత మటుకు నాపై ఏ విధమైన ఒత్తిడి తీసుకురాకూడదు. మనం ఖరారు చేసుకున్న మాటకు అల్లాహ్‌యే సాక్షి." 29. గడువును పూర్తి చేసిన మూసా తన కుటుంబ సభ్యులను తీసుకుని ప్రయాణం చేస్తూ ఉండగా, తూర్ పర్వతం ఉన్న దిక్కున ఒక మంట కనిపించింది. అతను తన ఇంటి వారితో ఇలా అన్నాడు, "ఆగండి, నేను ఒక మంటను చూశాను, బహుశా నేను అక్కడ నుంచి ఏదైనా సమాచారాన్నయినా తీసుకొనివస్తాను, లేదా ఆ మంట నుండి నిప్పు రవ్వనైనా పట్టుకొని వస్తాను, దానితో మీరు చలి

إِنِّي لِمَا أَنزَلْتَ إِلَيَّ مِنْ خَيْرٍ فَقِيرٌ ۝ فَجَاءَتْهُ إِحْدَاهُمَا
تَمْشِي عَلَى اسْتِحْيَاءٍ قَالَتْ إِنَّ أَبِي يَدْعُوكَ لِيَجْزِيَكَ
أَجْرَ مَا سَقَيْتَ لَنَا ۚ فَلَمَّا جَاءَهُ وَقَصَّ عَلَيْهِ
الْقَصَصَ قَالَ لَا تَخَفْ ۖ نَجَوْتَ مِنَ الْقَوْمِ الظَّالِمِينَ ۝
قَالَتْ إِحْدَاهُمَا يَا أَبَتِ اسْتَأْجِرْهُ ۖ إِنَّ خَيْرَ مَنِ
اسْتَأْجَرْتَ الْقَوِيُّ الْأَمِينُ ۝ قَالَ إِنِّي أُرِيدُ أَنْ أُنكِحَكَ
إِحْدَى ابْنَتَيَّ هَاتَيْنِ عَلَىٰ أَن تَأْجُرَنِي ثَمَانِيَ حِجَجٍ ۖ
فَإِنْ أَتْمَمْتَ عَشْرًا فَمِنْ عِندِكَ ۖ وَمَا أُرِيدُ أَنْ
أَشُقَّ عَلَيْكَ ۚ سَتَجِدُنِي إِن شَاءَ اللَّهُ مِنَ الصَّالِحِينَ ۝
قَالَ ذَٰلِكَ بَيْنِي وَبَيْنَكَ ۖ أَيَّمَا الْأَجَلَيْنِ قَضَيْتُ
فَلَا عُدْوَانَ عَلَيَّ ۖ وَاللَّهُ عَلَىٰ مَا نَقُولُ وَكِيلٌ ۝
فَلَمَّا قَضَىٰ مُوسَى الْأَجَلَ وَسَارَ بِأَهْلِهِ آنَسَ
مِن جَانِبِ الطُّورِ نَارًا ۖ قَالَ لِأَهْلِهِ امْكُثُوا إِنِّي
آنَسْتُ نَارًا لَّعَلِّي آتِيكُم مِّنْهَا بِخَبَرٍ أَوْ جَذْوَةٍ
مِّنَ النَّارِ لَعَلَّكُمْ تَصْطَلُونَ ۝ فَلَمَّا أَتَاهَا نُودِيَ مِن
شَاطِئِ الْوَادِ الْأَيْمَنِ فِي الْبُقْعَةِ الْمُبَارَكَةِ مِنَ
الشَّجَرَةِ أَن يَا مُوسَىٰ إِنِّي أَنَا اللَّهُ رَبُّ الْعَالَمِينَ ۝ وَ
أَنْ أَلْقِ عَصَاكَ ۖ فَلَمَّا رَآهَا تَهْتَزُّ كَأَنَّهَا جَانٌّ وَلَّىٰ
مُدْبِرًا وَلَمْ يُعَقِّبْ ۚ يَا مُوسَىٰ أَقْبِلْ وَلَا تَخَفْ
إِنَّكَ مِنَ الْآمِنِينَ ۝ اسْلُكْ يَدَكَ فِي جَيْبِكَ تَخْرُجْ
بَيْضَاءَ مِنْ غَيْرِ سُوءٍ وَاضْمُمْ إِلَيْكَ جَنَاحَكَ مِنَ
الرَّهْبِ ۖ فَذَانِكَ بُرْهَانَانِ مِن رَّبِّكَ إِلَىٰ فِرْعَوْنَ وَ
مَلَئِهِ ۚ إِنَّهُمْ كَانُوا قَوْمًا فَاسِقِينَ ۝ قَالَ رَبِّ إِنِّي
قَتَلْتُ مِنْهُمْ نَفْسًا فَأَخَافُ أَن يَقْتُلُونِ ۝ وَأَخِي
هَارُونُ هُوَ أَفْصَحُ مِنِّي لِسَانًا فَأَرْسِلْهُ مَعِيَ رِدْءًا
يُصَدِّقُنِي ۖ إِنِّي أَخَافُ أَن يُكَذِّبُونِ ۝ قَالَ سَنَشُدُّ

కాచుకుందురు గాని." 30. అక్కడకు చేరినప్పుడు లోయకుడిగట్టుపై ఉన్న ఒక శుభవంతమైన స్థలంలోని ఒక చెట్టు నుండి ఒక పిలుపు వినవచ్చింది. "మూసా! నేను అల్లాహ్‌ను, సకల లోకాలకు ప్రభువును." 31. తరువాత "నీ కర్రను విసురు" (అని ఆజ్ఞాపించ బడింది). ఆ కర్ర పాము మాదిరిగా కదలటం చూడ గానే మూసా వెనక్కి తిరిగి పరుగెత్తాడు- తిరిగి కూడా చూడలేదు. (ఇలా సెలవీయబడింది). "మూసా! తిరిగి రా, భయపడకు, నీవు సురక్షితంగానే ఉన్నావు. 32. నీచేతిని ఛాతీ చొక్కాలోనికి పైకి దూర్చు, నీకు ఏ విధ మైన నొప్పి కలిగించకుండానే అది ప్రకాశిస్తూ బయటికి వస్తుంది. భయం నుండి కాపాడుకోవటానికి నీ భుజాన్ని ప్రక్కకు అదుముకో. ఇవి స్పష్టమైన రెండు సూచనలు, నీ ప్రభువు తరపు నుండి, ఫిరౌన్, అతడి సహచరుల ముందు ఉంచటానికి. వారు పరమ అవిధేయులు." 33. మూసా ఇలా మనవి చేసుకున్నాడు, "నా ప్రభూ నేను వారి మనిషి నొకణ్ణి హత్య చేశాను. వారు నన్ను హత్య చేస్తారేమో అని భయపడుతున్నాను. 34. నా సోదరుడు హారూన్ నాకంటే మంచి వాగ్ధాటి కలవాడు, నన్ను సమర్థించటానికి అతనిని సహాయకుడుగా నాతో పంపు. వారు నన్ను అసత్యవాదిగా తిరస్కరిస్తారేమో అని భయపడుతున్నాను." 35. ఇలా సెలవిచ్చాడు, "మేము నీ సోదరుని ద్వారా నీ చేతులకు బలాన్ని సమకూరుస్తాము. మేము మీ ఉభయులకు ఒక విశేషశక్తిని ప్రసాదిస్తాము. కాబట్టి వారు మీకు ఏమాత్రం హాని చేయలేరు. మా సూచనల బలం ఆధారంగా, ప్రాబల్యం మీదే, మీ అనుచరులదే అవుతుంది." 36. తరువాత మూసా, ఆ ప్రజల వద్దకు స్పష్టమైన మా సూచనలతో వెళ్ళినప్పుడు, వారు ఇలా అన్నారు, "ఇది మాయాజాలం తప్ప మరేమీ కాదు. ఈ మాటలను మేము మా తాతముత్తాతల కాలంలో కూడ ఎన్నడూ వినలేదు." 37. మూసా ఇలా సమాధానమిచ్చాడు, "నా ప్రభువు తన వద్దనుండి మార్గదర్శకత్వాన్ని తీసుకొని వచ్చిన వ్యక్తి స్థితి ఎటువంటిదో బాగా ఎరుగును. ఇంకా చివర్లో ఎవరి పర్యవసానం మంచిదవుతుందో ఆయనకే బాగా తెలుసు. సత్యం ఏమిటంటే దుర్మార్గులు ఎన్నడూ సాఫల్యం పొంద లేరు." 38. ఫిరౌను ఇలా అన్నాడు, "సభ్యులారా! నేను కాక మీకు మరొక దేవు డెవడైనా ఉన్నాడేమో నేను ఎరుగను. హామాన్! ఇటుక లను కాల్చి నాకై ఒక ఎత్తయిన కట్టడాన్ని నిర్మాణం చేయించు. దానిపైకి ఎక్కి బహుశా నేను మూసా దేవుణ్ణి చూడగలనేమో. నేను అతణ్ణి అసత్యవాదిగా పరి గణిస్తున్నాను." 39. భూమిపై అతడూ, అతడి సైన్యాలూ ఏ విధమైన హక్కులేకుండానే తమ పెద్దరి కపు అహంభావాన్ని ప్రదర్శించారు. మా వైపునకు తాము ఎన్నడూ మరలిరావటమనేదే ఉండదని వారు భావిం చారు. 40. చివరకు మేము అతనినీ అతని సైన్యాలనూ పట్టుకుని సముద్రంలోకి విసరివేశాము. చూడు ఆ దుర్మార్గులకు ఏ గతి

عَضُدَكَ بِأَخِيكَ وَنَجْعَلُ لَكُمَا سُلْطٰنًا فَلَا
يَصِلُونَ إِلَيْكُمَا ۚ بِاٰيٰتِنَآ ۚ اَنْتُمَا وَمَنِ اتَّبَعَكُمَا
الْغٰلِبُونَ ۝ فَلَمَّا جَآءَهُمْ مُّوسٰى بِاٰيٰتِنَا بَيِّنٰتٍ
قَالُوا مَا هٰذَآ اِلَّا سِحْرٌ مُّفْتَرًى وَّمَا سَمِعْنَا بِهٰذَا
فِيٓ اٰبَآئِنَا الْاَوَّلِينَ ۝ وَقَالَ مُوسٰى رَبِّيٓ اَعْلَمُ
بِمَنْ جَآءَ بِالْهُدٰى مِنْ عِنْدِهٖ وَمَنْ تَكُونُ لَهٗ
عَاقِبَةُ الدَّارِ ۖ اِنَّهٗ لَا يُفْلِحُ الظّٰلِمُونَ ۝ وَقَالَ
فِرْعَوْنُ يٰٓاَيُّهَا الْمَلَاُ مَا عَلِمْتُ لَكُمْ مِّنْ اِلٰهٍ غَيْرِيْ ۚ
فَاَوْقِدْ لِيْ يٰهَامٰنُ عَلَى الطِّينِ فَاجْعَلْ لِّيْ صَرْحًا
لَّعَلِّيْٓ اَطَّلِعُ اِلٰٓى اِلٰهِ مُوسٰى ۙ وَاِنِّيْ لَاَظُنُّهٗ مِنَ
الْكٰذِبِينَ ۝ وَاسْتَكْبَرَ هُوَ وَجُنُودُهٗ فِي الْاَرْضِ
بِغَيْرِ الْحَقِّ وَظَنُّوْٓا اَنَّهُمْ اِلَيْنَا لَا يُرْجَعُونَ ۝
فَاَخَذْنٰهُ وَجُنُودَهٗ فَنَبَذْنٰهُمْ فِي الْيَمِّ ۚ فَانْظُرْ كَيْفَ
كَانَ عَاقِبَةُ الظّٰلِمِينَ ۝ وَجَعَلْنٰهُمْ اَئِمَّةً يَّدْعُونَ
اِلَى النَّارِ ۚ وَيَوْمَ الْقِيٰمَةِ لَا يُنْصَرُونَ ۝ وَاَتْبَعْنٰهُمْ
فِيْ هٰذِهِ الدُّنْيَا لَعْنَةً ۚ وَيَوْمَ الْقِيٰمَةِ هُمْ مِّنَ
الْمَقْبُوحِينَ ۝ وَلَقَدْ اٰتَيْنَا مُوسَى الْكِتٰبَ مِنْ بَعْدِ
مَآ اَهْلَكْنَا الْقُرُونَ الْاُوْلٰى بَصَآئِرَ لِلنَّاسِ وَهُدًى

పట్టిందో. 41. మేము వారిని నరకం వైపునకు ప్రజలను ఆహ్వానించే నాయకులుగా చేశాము. ప్రళయం నాడు వారు ఎక్కడ నుంచీ ఏ సహాయాన్నీ పొందలేరు. 42. మేము ఈ ప్రపంచంలో అభిశాపం వారిని వెంటాడేలా చేశాము. ప్రళయం నాడు వారు ఘోర దురవస్థకు గురి అవుతారు.

---

**20-42 వాక్యాల వ్యాఖ్యానం:-** ఒక వ్యక్తిని మూసా (అ) క్షేమం కోరి ఇచ్చిన సలహా: ఈ వ్యక్తిని మగాడు అని ఎందుకు అనటం జరిగిందంటే అతను సిపాయిల మార్గం వదలి మరో దగ్గరి మార్గం ద్వారా వచ్చి మూసా (అ) క్షేమం కోరి ఒక మంచి సలహా ఇచ్చాడు. వాస్తవంగా మగాళ్ళు తమ్ముతాము ఆపదలకు గురిచేసుకుని ఇతరుల ప్రాణాలను కాపాడుతారు. ఇలాంటి వారే వీరులు. ఈ వ్యక్తి సలహా మేరకు మూసా (అ) వెంటనే ఒంటరిగా ఈజిప్టు నుండి పారిపోయారు. ఇదే అతని మొదటి ప్రయాణం, చిన్నతనం నుండి అల్లారుముద్దుగా భోగవిలాసాల్లో సంరక్షించబడిన మూసా (అ)కు నడిచే అలవాటు కూడా లేదు. పారిపోతూ తన ప్రభువును ఇలా ప్రార్థిస్తూ ఉన్నారు. "ఓ ప్రభూ! నన్ను ఈ దుర్మార్గుల నుండి రక్షించు, వీరి నుండి నన్ను కాపాడు."

మూసా (అ) మద్‌యన్ వెళ్ళే మార్గాన్ని అనుసరించారు. మూసా (అ) సంతోషం పట్టలేక ఇలా అన్నారు: "నా ప్రభువు నన్ను తప్పకుండా సరైన మార్గాన్ని చూపుతాడు. మూసా (అ) మద్‌యన్ చేరిన తరువాత అక్కడి ఒక బావి వద్దకు చేరుకున్నారు. అక్కడకు కాపరులు తమ జంతువులను నీళ్ళు త్రాపించటానికి వచ్చేవారు. అక్కడ చాలా మంది కాపరులు ఉండటం తమతమ జంతువులకు నీళ్ళు త్రాపించటం. కాని ఇద్దరు స్త్రీలు తమ మేకలను ఆపి నిలబడి ఉండటం మూసా (అ) చూశారు. అతనికి వారిపై దయ కలిగింది. 'మీరెందుకు మీ మేకలను నీళ్ళు త్రాపించటం లేదు' అని మూసా (అ) వారిని అడిగారు. దానికి వారు 'మా వంతు అందరి తరువాత వస్తుంది. మా తండ్రిగారు వృద్ధులు, బలహీనమైనవారు. అందువల్లే మా పరిస్థితి ఇలా ఉంది" అని అన్నారు.

కాపరులందరూ తమ తమ మేకలను త్రాపించిన తరువాత వారు ఆ నుయ్యిని ఒక పెద్ద బండరాతితో మూసివేశారు. ఆ బండరాయి ఎంత బరువుగా ఉందంటే దాన్ని పదిమంది తప్ప ఎత్తలేరు. మూసా (అ) ఆ అమ్మాయిల పరిస్థితి చూసి వారిపై జాలి కలిగి మూసా (అ) వంటరిగా ఆ బండరాయిని తొలగించి ఒకే ఒక్క చేదతో వారి మేకలన్నీటి దాహాన్ని తీర్చాడు. (ఇబ్నె అబీషైబ ప్రామాణిక ధృవీకరణలతో)

ఆ తరువాత మూసా (అ) ఒక చెట్టు నీడలోకి వెళ్ళి కూర్చున్నారు. మూసా (అ) పారిపోయి వచ్చినందువల్ల ఆయన వెంట ప్రయాణపు టిఫిన్ కూడా లేదు. ప్రయాణంలో దుంపలు, ఫలాలు తిని గడిపారు. చెప్పులు లేకుండా నడవటం వల్ల కాళ్ళు అనారోగ్యానికి గురయ్యాయి. ఆకలి వల్ల అతని కడుపు వీపుకు అంటుకొని ఉంది. అలసట చెందిన శరీరంతో ఎవరూ ఎరుగని ప్రదేశంలో ఒక చెట్టు నీడలోకి వెళ్ళి కూర్చున్నారు. ఈ రోజు షుఐబ్ ఇద్దరు కుమార్తెలు మేకలను తొందరగా తీసుకొని వచ్చారు. షుఐబ్ (అ) ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ ఈ రోజు మీరు ఇంత తొందరగా ఎలా వచ్చారు? అని అడిగారు. దానికి వారు జరిగినదంతా చెప్పారు.

షుఐబ్ (అ) తన ఒక కుమార్తెను పంపి మూసా (అ)ను పిలిపించారు. ఆమె నిదానంగా వెళ్ళి "మా తండ్రిగారు మిమ్మల్ని పారితోషికం ఇవ్వటానికి పిలుస్తున్నారు" అని మూసా (అ)కు చెప్పింది. మూసా (అ) ఆమె వెంట షుఐబ్ (అ) వద్దకు వెళ్ళారు. తన వృత్తాంతం అంతా వినిపించారు. దానికి షుఐబ్ (అ) మూసాను ఓదార్చి, ఆందోళన చెందవద్దని, మరేం పర్వాలేదని ఆదేశ సరిహద్దులకు వెలుపల ఉన్నావని ఇక్కడ వారి శాసనాలు చెల్లవని ధైర్యం చెప్పారు. షుఐబ్ కుమార్తెలలో ఒక కుమార్తె అతన్ని తమ వద్ద మేకల కాపరిగా ఉంచుకోమని తన తండ్రిని కోరింది. ఇతను మంచి సేవకుడు, బలవంతుడు, అమానతుదారు అని అతన్ని గురించి తండ్రి ముందు పొగిడింది. దానికి ఆమె తండ్రి అతను అలాంటి వాడని నీకెలా తెలుసు అని అన్నారు. అప్పుడు ఆమె "పది మంది కలిసి ఎత్త గలిగే ఆ బండరాతిని అతనొక్కడే ఒంటరిగా బావి నుండి తొలగించాడు.

దీన్నిబట్టి అతను బలవంతుడని తెలుసుకున్నాను. ఇంకా నేను అతన్ని పిలుచుకొని వస్తున్నప్పుడు నేను అతని ముందు నడుస్తున్నాను. అప్పుడతను "మీరు నా వెనుక నడవండి, నేను ముందు నడుస్తాను. దారి తప్పితే రాయి విసిరి నన్ను సైగ చేసి సరైన మార్గం తెలియజేయండి అని అన్నాడు"అని విన్నవించుకుంది.

(తఫ్సీర్ ఇబ్నెకసీర్)

షుఐబ్ (అ) మూసా (అ)ను నమ్మకమైన వ్యక్తిగా గ్రహించారు. ఒక రోజు మూసాతో మా ఇద్దరు అమ్మాయిలలోని ఒకరితో నీ పెళ్ళి చేయాలని నిర్ణయించాను. దానికి బదులుగా 8 సంవత్సరాల వరకు నీవు నా దగ్గర సేవకునిగా, మేకల కాపరిగా ఉండాలి. నీవు కోరితే మరో రెండు సంవత్సరాలు నా దగ్గర ఉండగలవు. ఇది నీ తరపు సహాయంగా అవుతుంది. ఇందులో ఎంతమాత్రం అనుమానించవలసిన విషయమేమీ లేదు. నేను నా వాగ్దానాన్ని ఎప్పుడూ భంగం చేయను అని అన్నారు.

అప్పుడు మూసా (అ) మన మధ్య జరిగిన ఒప్పందానికి మనమిద్దరమూ బాధ్యులం. ఈ రెండు నిర్ణీత సమయాల్లో దేన్నయినా నేను పూర్తి చేయగలను. మన ఇద్దరి ఈ ఒప్పందానికి అల్లాహ్యే సాక్షి అని అన్నారు.

ఒక కుమార్తెతో మూసా (అ) వివాహం జరిగింది. ఒప్పందం ప్రకారం షుఐబ్ (అ) వద్దనే ఉండసాగారు. ఇబ్నె అబ్బాస్ ఉల్లేఖనం ప్రకారం మూసా (అ) 10 సంవత్సరాల వరకు షుఐబ్ (అ) వద్ద సేవకులుగా, మేకల కాపరిగా ఉన్నారు. (ఇబ్నె అబీషైబ) (బుఖారి, హాకిమ్) (ఇబ్నెజరీర్)

నిర్ణీత గడువు పూర్తవగానే మూసా (అ) తన భార్యాబిడ్డలను తీసుకొని ఈజిప్టు వైపు బయలుదేరారు. మార్గమధ్యలో తూర్ ప్రాంతం సమీపంగా రాత్రివేళ దారి తప్పారు. మార్గం కానరాక పోవటం వల్ల ఒక కొండ సమీపానికి చేరారు. వాతావరణం చాలా చల్లగా ఉంది. కొండవైపు నుండి వెలుగు చిమ్ముతుంది. అక్కడ కొందరు ఉన్నారని, వారు మంటను రగిలించారని మూసాకు అనుమానం కలిగింది. వెంటనే తన భార్యాబిడ్డలతో, "మీరు ఇక్కడే ఉండండి నేను మార్గం కనుక్కొని వస్తాను. కనీసం మీ కొరకు అగ్గి అయినా తీసుకువస్తాను" అని చెప్పి అక్కడకు వెళ్ళారు. అక్కడికి చేరగానే అక్కడి పరిస్థితి వేరుగా ఉంది. అక్కడ దైవఅవతరణ కారణంగా తేజోవంతమైన ఒక లోయగా మారి ఉంది. దాని కుడి ప్రక్క ఉన్న ఒక వృక్షం నుండి ఇలా ఆదేశించబడింది: "ఓ మూసా! నేనే అల్లాహ్ను, సర్వలోకాలకు ప్రభువును, మీచేతి కర్రను భూమిపై విసరి వేయండి". విసరివేసిన వెంటనే అది ఒక భయంకరమైన సర్పంగా మారి కదలసాగింది. మూసా అది చూసి భయపడ్డారు. వెనక్కి తిరిగి కొంతదూరం పారిపోయారు. అంతలోనే, "ఓ మూసా! వెనక్కి రండి, భయపడకండి, మీరు సురక్షితంగా ఉన్నారు అని ఆదేశించబడింది. ఇది అతనికి ఇవ్వబడిన మహత్యాల్లోకెల్లా గొప్ప మహత్యం.

తిరిగి వచ్చి మొదట నిలబడిన స్థానంలో నిలబడ్డారు. మళ్ళీ ఇలా ఆదేశించడం జరిగింది: "మీరు మీ చేయిని చంకలో పెట్టి తీయండి. అది నిండు వెలుగులతో మెరుస్తుంది."

మళ్ళీ ఇలా ఆదేశించబడింది, "మీ ప్రభువు తరపున ఈ రెండు మహత్యాలు ఇవ్వబడ్డాయి. మీరు దైవప్రవక్త అనటానికి ఇవి నిదర్శనాలు. వీటిని తీసుకుని మీరు ఫిర్ఔన్ మరియు అతని ప్రజల వద్దకు వెళ్ళండి. ఎందుకంటే వారు అవిశ్వాసాన్ని, కల్లోల మార్గాన్ని అనుసరించారు. నన్ను వదలి ఇతరులను ఆరాధిస్తున్నారు. అంతేకాక ఇస్రాయీల్ ప్రజలను వారు తమ బానిసలుగా చేసుకున్నారు. (తైసీరుర్రహ్మాన్)

ఇస్రాయీలు ఉల్లేఖనల ప్రకారం మూసా (అ)కు నత్తి వ్యాధి ఉండేది. దీనికి కారణం మూసా (అ) ముందు నిప్పు కణాలను, ఖర్జూరాన్ని ఉంచటం జరిగిందని, మూసా (అ) నిప్పుకణాలను నోట్లో వేసుకున్నారని దానివల్ల నాలుక కాలిపోయిందని పేర్కొనబడింది. ఇది నిజమైనా అబద్ధమైనా మూసా (అ) సరిగా మాట్లాడలేక పోయేవారనే మాట మాత్రం యదార్థం. మూసా (అ) కంటే హారూన్ (అ) చాలా బాగా మాట్లాడేవారు. మూసా (అ) సరిగ్గా మాట్లాడలేకపోయేవారు. అందువల్లే దైవదౌత్యం లభించిన తరువాత మూసా (అ) ఆ వ్యాధి నయం

చేయమని ప్రార్థించారు. అతని ప్రార్థన అంగీకరించబడింది. అంతేకాక అతని సిఫారసుపై హారూన్ (అ)ను కూడా దైవప్రవక్తగా నియమించి మూసా (అ)కు సహాయకునిగా చేయడం జరిగింది. వారిద్దరినీ ఫిర్‌ఔన్ వద్దకు వెళ్ళమని, మేము ఎల్లప్పుడూ కాపాడుతూ ఉంటామని, వారు మీకు ఎలాంటి హాని తలపెట్టలేరని అభయం ఇవ్వబడింది. (అహ్‌సనుల్ బయాన్)

మూసా(అ) మరియు హారూన్ (అ) ఇద్దరూ కలసి ఫిర్‌ఔన్ మరియు వాడి అనుచరుల వద్దకు వచ్చారు. ఆశ్చర్యపరిచే అమోఘమైన మహత్యాలను ప్రదర్శించారు. ఇవి సత్యానికి సాక్ష్యాధారాలు. ఫిర్‌ఔన్‌తో కేవలం అల్లాహ్‌నే ఆరాధించాలని, ఆయన ఆదేశాలనే పాలించాలని నచ్చజెప్పారు. ఫిర్‌ఔన్, వాడి అనుచరులు వీటన్నిటినీ వీక్షించి ఇది దైవనిదర్శనాలని, సత్యానికి సాక్ష్యాధాలని ఒప్పుకున్నారు. కాని అవిశ్వాసం, దైవద్రోహం, అహంకారం, ధిక్కారం కారణంగా సత్యాన్ని స్వీకరించలేదు. ఎందుకంటే తమ మనోకాంక్షలను వదలి దైవాదేశాలను స్వీకరించడం అవమానంగా పరాభవంగా భావించేవారు. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

ఫిర్‌ఔన్ మరియు వాడి అనుచరులు దైవదాసులుగా, దైవవిధేయులుగా జీవించటానికి బదులు గర్వంగా, ఇతరులను హీనదృష్టితో చూస్తూ భూమిపై అల్లకల్లోలాలకు కారకులయ్యారు. గర్వం, అహంకారం, గొప్పతనం కేవలం అల్లాహ్‌కే చెందుతాయి. వీరు మరణానంతర జీవితాన్ని తిరస్కరించారు. దాన్ని అవాస్తవంగా ఎగతాళి చేశారు. అందువల్లే వారందరినీ అల్లాహ్ ఒకేసారి పట్టుకున్నాడు. సముద్రంలో ముంచి వేశాడు. సముద్రంలో మునిగిపోయిన వారిసంఖ్య లక్షల్లో ఉందని కొందరి అభిప్రాయం. వాక్యం చివర అవిశ్వాసానికి గురైన వారి పర్యవసానం ఏమవుతుందో తెలుసుకోమని ప్రవక్త (స)కు తెలియజేయటం జరిగింది.

41. అంటే వీరిని అల్లాహ్ అవిశ్వాసులకు, అహంకారులకు నాయకులుగా చేసివేశాడు. ఇలాంటి వారు ప్రతి కాలంలో, ప్రతియుగంలో ఉంటారు. వీరిని అనుసరించటమూ జరుగుతుంది. నరక అర్హత పొందుతూ ఉంటారు. తీర్పుదినం నాడు వీరికి సహాయకులెవరూ ఉండరు. ఎంతో నీచంగా, అవమానకరంగా వీరిని నరకంలో పడవేయడం జరుగుతుంది. ప్రపంచంలోనూ వీరిపై దైవశాపం తాండవిస్తూ ఉంటుంది, వీరు దైవకారుణ్యానికి దూరం చేయబడతారు. పరలోకంలోనూ వీరిని కఠినంగా శిక్షించటం జరుగుతుంది. వీరి ముఖాలు కాల్చి, మాడ్చి, అందవికారంగా చేయబడతాయి. (తైసీరుర్రహ్మాన్)

---

## 43-70 వాక్యాల అనువాదం:

وَرَحْمَةً لَّعَلَّهُمْ يَتَذَكَّرُونَ ۞ وَمَا كُنتَ بِجَانِبِ
الْغَرْبِيِّ إِذْ قَضَيْنَا إِلَىٰ مُوسَى الْأَمْرَ وَمَا كُنتَ مِنَ
الشَّاهِدِينَ ۞ وَلَٰكِنَّا أَنشَأْنَا قُرُونًا فَتَطَاوَلَ عَلَيْهِمُ
الْعُمُرُ ۚ وَمَا كُنتَ ثَاوِيًا فِي أَهْلِ مَدْيَنَ تَتْلُو
عَلَيْهِمْ آيَاتِنَا وَلَٰكِنَّا كُنَّا مُرْسِلِينَ ۞ وَمَا كُنتَ
بِجَانِبِ الطُّورِ إِذْ نَادَيْنَا وَلَٰكِن رَّحْمَةً مِّن رَّبِّكَ
لِتُنذِرَ قَوْمًا مَّا أَتَاهُم مِّن نَّذِيرٍ مِّن قَبْلِكَ
لَعَلَّهُمْ يَتَذَكَّرُونَ ۞ وَلَوْلَا أَن تُصِيبَهُم مُّصِيبَةٌ
بِمَا قَدَّمَتْ أَيْدِيهِمْ فَيَقُولُوا رَبَّنَا لَوْلَا أَرْسَلْتَ

43. పూర్వపుతరాల వారిని నాశనం చేసిన తరువాత, మేము మూసాకు గ్రంథాన్ని ప్రసాదించాము; మానవుల కొరకు సూక్ష్మదృష్టి సాధనంగా చేసి, మార్గదర్శకత్వంగా, కారుణ్యంగా చేసి, తద్వారా వారు బహుశా గుణపాఠం నేర్చుకుంటారని. 44. (ప్రవక్తా!) మేము మూసాకు ఈ షరియత్తు ఆదేశాన్ని ప్రసాదించినప్పుడు నీవు పశ్చిమ దిశలో లేవు. ఇంకా, నీవు సాక్షులలోనూ లేవు. 45. అంతేకాదు, దాని తరువాత (నీ కాలం వరకు) మేము ఎన్నో తరాల వారిని ప్రభవింపజేశాము, వారి మీదుగా ఒక సుదీర్ఘ కాలం గడిచిపోయింది. నీవు మద్‌యన్ వాసులలో కూడా నివసించి ఉండలేదు, వారికి మా ఆయతులను వినిపించి ఉండటానికి. కాని (అప్పటి ఈ వార్తలను) పంపేవారము మేమే. 46. మేము

(మూసానును ప్రప్రథమంగా) పిలిచినప్పుడు, నీవు తూర్ పర్వతం అడుగుభాగాన కూడా లేవు. కాని ఇది నీ ప్రభువు కారుణ్యం (నీకు ఈ సమాచారం అందించ బడుతోంది), నీకు పూర్వం హెచ్చరిక చేసే వాడెవ్వడూ రాని ప్రజల వద్దకు నీవు పోయి హెచ్చరించటానికి; బహుశా వారు స్పృహలోకి వస్తారేమో అని. 47. (మేము ఇలా ఎందుకు చేశామంటే), వారు స్వయగా తాము చేసుకున్న కర్మల ఫలితంగా ఏదైనా ఆపద వారిపైకి వచ్చినప్పుడు, వారు "ప్రభూ! నీవు మా వద్దకు ఒక ప్రవక్తను ఎందుకు పంపలేదు. మేము నీ ఆయతులను తలదాల్చి ఉండేవారము కదా, విశ్వాసులలో చేరి ఉండే వారముకదా!" అని అన కుండా ఉండేందుకు. 48. కాని మా తరపు నుండి వారి వద్దకు సత్యం వచ్చిన తరువాత వారు ఇలా అన్నారు, "మూసాకు ఇవ్వబడిందే ఇతనికీ ఎందుకీయ బడలేదు." ఇది వరకు మూసాకు ఇవ్వబడిన దానిని వారు తిరస్కరించి ఉండలేదా? వారు, "రెండూ మాయాజాలాలే. అవి ఒక దానికొకటి సహాయపడ తాయి"అని అన్నారు. 49. (ప్రవక్తా!) వారితో ఇలా అను, "సరే మీరు నిజాయితీపరులే అయితే అల్లాహ్ దగ్గర నుండి, ఈ రెండింటి కంటే మెరుగైన మార్గదర్శకత్వాన్ని ప్రసాదించే ఒక గ్రంథాన్ని తీసుకు రండి. నేను దానిని అనుసరిస్తాను." 50. ఇప్పుడు వారు నీ ఈ కోర్కెను తీర్చకపోతే అసలు వారు తమ మనో వాంఛలను అనుసరించేవారని తెలుసుకో. దేవుని మార్గదర్శకత్వం లేకుండా కేవలం తన కోరికలను అనుసరించే వ్యక్తికంటే పరమ మార్గభ్రష్టుడెవడు? అటువంటి దుర్మార్గులకు అల్లాహ్ తన మార్గదర్శకత్వాన్ని ఎంత మాత్రం ప్రసా దించడు. 51. (హితబోధ యొక్క) వచనాన్ని మేము ఎడతెగకుండా వారికి అందజేశాము, వారు ఏమరు పాటు నుండి మేల్కోవాలని. 52. ఇంతకు పూర్వం మేము గ్రంథాన్ని ఇచ్చిన ప్రజలు దీనిని (ఖుర్ఆన్ను) విశ్వసిస్తారు. 53. ఇది వారికి వినిపించబడినప్పుడు, వారు ఇలా అంటారు, "మేము దీనిని విశ్వసించాము. ఇది నిజంగానే మా ప్రభువు తరపునుండి వచ్చిన సత్యం. మేము మొదటి నుండీ ముస్లిములమే." 54. తాము చూపిన స్థైర్యానికి ఫలితంగా తమ ప్రతిఫలాన్ని రెండుసార్లు పొందేవారు

إِلَيْنَا رَسُولًا فَنَتَّبِعَ آيَاتِكَ وَنَكُونَ مِنَ الْمُؤْمِنِينَ ۝
فَلَمَّا جَاءَهُمُ الْحَقُّ مِنْ عِنْدِنَا قَالُوا لَوْلَا أُوتِيَ
مِثْلَ مَا أُوتِيَ مُوسَىٰ ۚ أَوَلَمْ يَكْفُرُوا بِمَا أُوتِيَ مُوسَىٰ
مِنْ قَبْلُ ۖ قَالُوا سِحْرَانِ تَظَاهَرَا وَقَالُوا إِنَّا بِكُلٍّ
كَافِرُونَ ۝ قُلْ فَأْتُوا بِكِتَابٍ مِنْ عِنْدِ اللَّهِ هُوَ
أَهْدَىٰ مِنْهُمَا أَتَّبِعْهُ إِنْ كُنْتُمْ صَادِقِينَ ۝ فَإِنْ لَمْ
يَسْتَجِيبُوا لَكَ فَاعْلَمْ أَنَّمَا يَتَّبِعُونَ أَهْوَاءَهُمْ ۚ وَمَنْ
أَضَلُّ مِمَّنِ اتَّبَعَ هَوَاهُ بِغَيْرِ هُدًى مِنَ اللَّهِ ۚ
إِنَّ اللَّهَ لَا يَهْدِي الْقَوْمَ الظَّالِمِينَ ۝ وَلَقَدْ
وَصَّلْنَا لَهُمُ الْقَوْلَ لَعَلَّهُمْ يَتَذَكَّرُونَ ۝ الَّذِينَ آتَيْنَاهُمُ
الْكِتَابَ مِنْ قَبْلِهِ هُمْ بِهِ يُؤْمِنُونَ ۝ وَإِذَا يُتْلَىٰ
عَلَيْهِمْ قَالُوا آمَنَّا بِهِ إِنَّهُ الْحَقُّ مِنْ رَبِّنَا إِنَّا كُنَّا
مِنْ قَبْلِهِ مُسْلِمِينَ ۝ أُولَٰئِكَ يُؤْتَوْنَ أَجْرَهُمْ مَرَّتَيْنِ
بِمَا صَبَرُوا وَيَدْرَءُونَ بِالْحَسَنَةِ السَّيِّئَةَ وَمِمَّا
رَزَقْنَاهُمْ يُنْفِقُونَ ۝ وَإِذَا سَمِعُوا اللَّغْوَ أَعْرَضُوا
عَنْهُ وَقَالُوا لَنَا أَعْمَالُنَا وَلَكُمْ أَعْمَالُكُمْ سَلَامٌ
عَلَيْكُمْ لَا نَبْتَغِي الْجَاهِلِينَ ۝ إِنَّكَ لَا تَهْدِي مَنْ
أَحْبَبْتَ وَلَٰكِنَّ اللَّهَ يَهْدِي مَنْ يَشَاءُ ۚ وَهُوَ
أَعْلَمُ بِالْمُهْتَدِينَ ۝ وَقَالُوا إِنْ نَتَّبِعِ الْهُدَىٰ مَعَكَ
نُتَخَطَّفْ مِنْ أَرْضِنَا ۚ أَوَلَمْ نُمَكِّنْ لَهُمْ حَرَمًا آمِنًا

يُجْبَىٰٓ إِلَيْهِ ثَمَرَٰتُ كُلِّ شَىْءٍ رِّزْقًا مِّن لَّدُنَّا وَ
لَٰكِنَّ أَكْثَرَهُمْ لَا يَعْلَمُونَ ۝ وَكَمْ أَهْلَكْنَا مِن
قَرْيَةٍۭ بَطِرَتْ مَعِيشَتَهَا ۖ فَتِلْكَ مَسَٰكِنُهُمْ لَمْ تُسْكَن
مِّنۢ بَعْدِهِمْ إِلَّا قَلِيلًا ۖ وَكُنَّا نَحْنُ ٱلْوَٰرِثِينَ ۝
وَمَا كَانَ رَبُّكَ مُهْلِكَ ٱلْقُرَىٰ حَتَّىٰ يَبْعَثَ فِىٓ
أُمِّهَا رَسُولًا يَتْلُوا۟ عَلَيْهِمْ ءَايَٰتِنَا ۚ وَمَا كُنَّا مُهْلِكِى
ٱلْقُرَىٰٓ إِلَّا وَأَهْلُهَا ظَٰلِمُونَ ۝ وَمَآ أُوتِيتُم مِّن شَىْءٍ
فَمَتَٰعُ ٱلْحَيَوٰةِ ٱلدُّنْيَا وَزِينَتُهَا ۚ وَمَا عِندَ ٱللَّهِ
خَيْرٌ وَأَبْقَىٰٓ ۚ أَفَلَا تَعْقِلُونَ ۝ أَفَمَن وَعَدْنَٰهُ
وَعْدًا حَسَنًا فَهُوَ لَٰقِيهِ كَمَن مَّتَّعْنَٰهُ مَتَٰعَ
ٱلْحَيَوٰةِ ٱلدُّنْيَا ثُمَّ هُوَ يَوْمَ ٱلْقِيَٰمَةِ مِنَ ٱلْمُحْضَرِينَ ۝
وَيَوْمَ يُنَادِيهِمْ فَيَقُولُ أَيْنَ شُرَكَآءِىَ ٱلَّذِينَ كُنتُمْ
تَزْعُمُونَ ۝ قَالَ ٱلَّذِينَ حَقَّ عَلَيْهِمُ ٱلْقَوْلُ رَبَّنَا
هَٰٓؤُلَآءِ ٱلَّذِينَ أَغْوَيْنَآ أَغْوَيْنَٰهُمْ كَمَا غَوَيْنَا ۖ تَبَرَّأْنَآ
إِلَيْكَ ۖ مَا كَانُوٓا۟ إِيَّانَا يَعْبُدُونَ ۝ وَقِيلَ ٱدْعُوا۟
شُرَكَآءَكُمْ فَدَعَوْهُمْ فَلَمْ يَسْتَجِيبُوا۟ لَهُمْ وَرَأَوُا۟ ٱلْعَذَابَ ۚ
لَوْ أَنَّهُمْ كَانُوا۟ يَهْتَدُونَ ۝ وَيَوْمَ يُنَادِيهِمْ فَيَقُولُ
مَاذَآ أَجَبْتُمُ ٱلْمُرْسَلِينَ ۝ فَعَمِيَتْ عَلَيْهِمُ ٱلْأَنۢبَآءُ
يَوْمَئِذٍ فَهُمْ لَا يَتَسَآءَلُونَ ۝ فَأَمَّا مَن تَابَ وَ
ءَامَنَ وَعَمِلَ صَٰلِحًا فَعَسَىٰٓ أَن يَكُونَ مِنَ ٱلْمُفْلِحِينَ ۝
وَرَبُّكَ يَخْلُقُ مَا يَشَآءُ وَيَخْتَارُ ۗ مَا كَانَ لَهُمُ
ٱلْخِيَرَةُ ۚ سُبْحَٰنَ ٱللَّهِ وَتَعَٰلَىٰ عَمَّا يُشْرِكُونَ ۝
وَرَبُّكَ يَعْلَمُ مَا تُكِنُّ صُدُورُهُمْ وَمَا يُعْلِنُونَ ۝
وَهُوَ ٱللَّهُ لَآ إِلَٰهَ إِلَّا هُوَ ۖ لَهُ ٱلْحَمْدُ فِى ٱلْأُولَىٰ وَ
ٱلْءَاخِرَةِ ۖ وَلَهُ ٱلْحُكْمُ وَإِلَيْهِ تُرْجَعُونَ ۝ قُلْ

వారే. వారు చెడును మంచితో నివారిస్తారు. మేము వారికి ఇచ్చిన జీవనోపాధి నుండి ఖర్చు పెడతారు. 55. వారు ఎప్పుడైనా అసహ్యకరమైన మాటను వింటే, ఇలా అంటూ దూరంగా జరిగి పోతారు, "మా కర్మలు మావి. మీ కర్మలు మీవి. మీకో సలామ్. 56. మేము అజ్ఞానుల పద్ధతిని అవలంబించ దలచుకోలేదు." ప్రవక్తా! నీకు ఇష్టమైన వారికి నీవు మార్గదర్శకత్వాన్ని ప్రసాదించలేవు. కాని అల్లాహ్ తనకు ఇష్టమైన వారికి మార్గదర్శకత్వాన్ని ప్రసాదించగలడు, ఆయన తన మార్గదర్శకత్వాన్ని స్వీకరించే వారిని బాగా ఎరుగును. 57..... వారు ఇలా అంటారు, "ఒకవేళ నీతో పాటు మేము కూడా ఈ మార్గదర్శకత్వాన్ని అవలంబిస్తే, మేము మా భూభాగం నుండి తొలగింపబడతాము. మేము శాంతికి నిలయమైన ఒక పవిత్ర స్థలాన్ని వారికి స్థిర నివాసంగా చేయటం, దాని వైపునకు అన్ని రకాల పండ్లూ, ఫలాలూ మా తరపు నుండి జీవనోపాధిగా రావటం వాస్తవం కాదా?"కాని వారిలో చాలా మందికి తెలియదు. 58. మేము ఎన్ని జాతులను నాశనం చేయ లేదు; వాటి ప్రజలు తమ సంపదను చూసుకుని పొంగిపోయేవారు. అవిగో చూడు, వారి నివాసాలు ఎలా పడి ఉన్నాయో, వారి తరువాత వాటిలో నివసించిన వారూ చాలా తక్కువే. చివరకు మేమే వారసుల మయ్యాము. 59. నీ ప్రభువు జనసమూహాలను ఎంత మాత్రం నాశనం చేయడు. వాటి కేంద్రాలకు మా ఆయతులను వినిపించే ప్రవక్తలను పంపనంత వరకు. మేము జాతులను, వాటి ప్రజలు దుర్మార్గులయిపోతే తప్ప ఎంతమాత్రం నాశనం చేయము. 60. మీకు ఇవ్వబడింది కేవలం ప్రాపంచిక జీవితపు సామగ్రి మరియు అలంకరణలు మాత్రమే. అల్లాహ్ వద్ద ఉన్నది దీనికంటే ఉత్తమమైనది, నిత్యమైనది. మీరు ఆలో చించరా? 61. మేము తనకు చేసిన మంచి వాగ్దానాన్ని తప్పకుండా పొందనున్న వ్యక్తి, మేము కేవలం ఇహలోక జీవన సామగ్రి ఇచ్చిన తరువాత ప్రళయంనాడు శిక్షకై హాజరు పరచబడనున్న వ్యక్తి సమానులవుతారా?. 62. ఆ దినాన్ని. అప్పుడు ఆయన వారిని పిలిచి, "మీరు, నా భాగస్వాములుగా భావించిన వారెక్కడున్నారు?" అని అడుగుతాడు. 63. ఈ మాట ఎవరికి వర్తిస్తుందో వారు ఇలా అంటారు, "మా ప్రభూ! నిస్సందేహంగా మేము అపమార్గం పట్టించింది వారినే. స్వయంగా మేము అపమార్గం

పట్టిన విధంగానే, మేమూ వారిని అపమార్గం పట్టించాము. వారిని గురించి మాకు ఏవిధమైన బాధ్యత లేదని మేము నీ సమక్షంలో ప్రకటిస్తున్నాము. అసలు వారు మమ్మల్ని పూజించనే లేదు." 64. తరువాత వారితో, "మీరు నిలబెట్టిన భాగస్వాములను ఇప్పుడు పిలవండి," అని అనబడు తుంది. వారు వారిని పిలుస్తారు; కాని వారు వారికి ఏ సమాధానమూ ఇవ్వరు. వారు శిక్షను చూస్తారు. అయ్యో! వారు సన్మార్గాన్ని అవలంబించి ఉంటే ఎంత బాగుండేది. 65. (వారు విస్మరించకూడదు) ఆ దినాన్ని. అప్పుడు ఆయన వారిని పిలిచి, "పంపబడిన సందేశహరులకు మీరు ఏమని సమాధానమిచ్చారు?" అని అడుగుతాడు. 66. ఆ సమయంలో వారికి ఏ సమాధానమూ తోచదు, వారు ఒకరినొకరు సంప్ర దించుకోనూ లేరు. 67. అయితే ఎవడు ఇక్కడ పశ్చాత్తాప పడతాడో విశ్వసించి, మంచి పనులు చేస్తాడో, అతడు అక్కడ సాఫల్యం పొందే వారి మధ్య ఉండగలను అని ఆశించవచ్చు. 68. నీ ప్రభువు తానుకోరిన దానిని సృష్టిస్తాడు. (స్వయంగా ఆయనే తన పని కోసం తాను కోరిన వారిని) ఎన్నుకుంటాడు. ఈ ఎన్నిక చేయటం అనేది వారి పనికాదు. అల్లాహ్ పరిశుద్ధుడు, వారు చేసే షిర్కుకు అతీతుడు. 69. వారు తమ మనస్సులలో దాచిన దానినీ, బహిరంగపరచే దానినీ నీ ప్రభువు ఎరుగును. 70. ఆయనే అల్లాహ్, ఆయన ఒక్కడు. ఆయన తప్ప ఆరాధనకు అర్హుడెవ్వడూ లేడు. ఈ లోకంలోనూ, పరలోకంలోనూ ఆయనే స్తుతింప దగినవాడు. పరిపాలనాధికారం ఆయనదే, ఆయన వైపునకే మీరంతా మరలింపబడతారు.

---

**వాక్యాల సంబంధం:** వెనుకటి వాక్యాల్లో ఫిర్‌ఔన్ వినాశనం గురించి ఇస్రాయీల్ ప్రజలను అనుగ్రహించటాన్ని గురించి ప్రస్తావించబడింది. ఈ వాక్యాల్లో వారిని ఫిర్‌ఔన్ బానిసత్వాన్నుండి విముక్తి ప్రసాదించటాన్ని గురించి, వారి కొరకు తౌరాత్‌ను అవతరించబడటం గురించి, అరబ్బులకు సన్మార్గాన్ని ప్రసాదించటానికి ఖుర్‌ఆన్ అవతరణ గురించి, వారు దీన్ని స్వీకరిస్తే లాభం వారిదేనని పేర్కొనబడింది.

**43-70 వాక్యాల వ్యాఖ్యానం:-** ఫిర్‌ఔన్‌ను సంహరించిన తరువాత అల్లాహ్ (త) మూసా (అ)కు తౌరాతు గ్రంథాన్ని ప్రసాదించాడు. మరో ముఖ్య విషయం ఏమిటంటే తౌరాత్ గ్రంథం తరువాత ఏజాతి దైవశిక్షకు గురికాలేదు. ఇప్పుడు అవిశ్వాసులకు వ్యతిరేకంగా జిహాద్ ఆదేశం ఇవ్వబడింది. ఫిర్‌ఔన్, ఫిర్‌ఔన్ కంటే ముందు జాతుల ప్రజలు దైవగ్రంథాలను, దైవప్రవక్తలను తిరస్కరించారు. ఫలితంగా దైవశిక్షకు గురయ్యారు.

అబూసయీద్ ఖుద్రీ ఉల్లేఖనం ప్రకారం తౌరాతు తర్వాత భూమిపై ఉన్న ఏ జాతినీ దైవశిక్ష ద్వారా నాశనం చేయలేదు. మూసా (అ) తరువాత కోతులుగా మార్చబడిన వారు తప్ప. (ఇబ్నెజరీర్, ఇబ్నె అబీ హాతిమ్) మరో అబూసయీద్ ఖుద్రీ ఉల్లేఖనంలో మూసా (అ) తరువాత అల్లాహ్ (త) ఏ జాతినీ నాశనం చేయలేదు అని ఉంది.

**ముహమ్మద్ ప్రవక్త (స) దైవదౌత్యానికి నిదర్శనాలు:-** ప్రవక్త (స) వెనుకటి సంఘటనలను చూసినట్లు విన్నట్లు తెలియపరిచే వారు. అయితే ప్రవక్త (స)కు చదవడం వ్రాయడం తెలియదు. వీరు నిరక్షరాసులలో జన్మించారు. అయినా ప్రాచీన సంఘటనలను వివరంగా విశదపరిచేవారు. దీనిద్వారా ముహమ్మద్ (స) అల్లాహ్ ప్రవక్త అని నిరూపణ అవుతుంది. అల్లాహ్ (త) మర్యమ్ (అ) వృత్తాంతాన్ని ప్రస్తావించిన తర్వాత అప్పుడు నీవు అక్కడ లేవు అని కూడా తెలియపరిచాడు. (ఆలి ఇమ్రాన్: 3-44)

మర్యమ్ (అ) సంరక్షకునిగా ఎవరు ఉండాలనే విషయంపై వారు చిట్టీలు వేసినప్పుడు మీరు అక్కడ లేరు. కాని మీరు వారి గురించి పూసగుచ్చినట్లు చెబుతున్నారంటే ఇది మీరు దైవప్రవక్తలు అనటానికి నిదర్శనం కాదా? మూసా (అ) అల్లాహ్‌తో మాట్లాడినప్పుడు, మూసా (అ), హారూన్ (అ) ఇద్దరూ ఫిర్‌ఔన్ వద్దకు దైవసందేశం తీసుకుని వెళ్ళారు. అప్పుడు కూడా ముహమ్మద్ (స) అక్కడ లేరు. కాని దాని గురించి వివరంగా తెలుపుతున్నారు. ఈ సంఘటల్ని గురించి మీరు ఈ విధంగా తెలియజేయడం జరిగిందని, సర్వమానవాళిపై దయచూపుతూ,

మిమ్మల్ని దైవప్రవక్తగా ఎన్నుకొని పంపడం జరిగిందని, ఖుర్‌ఆన్‌లో అనేక ప్రాచీన గాథలను గురించి వివరాలు ఉన్నాయని, వాటిని మీరు పఠించి మక్కా మరియు చుట్టుప్రక్కల ప్రజలను హెచ్చరించేందుకు ఖుర్‌ఆన్‌ను అవతరించటం జరిగిందని అల్లాహ్ (త) సెలవిచ్చాడు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

మక్కా అవిశ్వాసుల చేష్టలు ఎంతగా మితిమీరిపోయాయంటే వారిపై దైవశిక్ష అవతరించటం తప్పనిసరి అయిపోయింది. కాని ప్రవక్తను పంపకుండా శిక్షకు గురిచేయటం అల్లాహ్ సాంప్రదాయం కాదు. వారు ఓ అల్లాహ్! ప్రవక్తను పంపి ఉంటే, మేము అతన్ని అనుసరించేవాళ్ళం. నిన్ను విశ్వసించేవాళ్ళం. నీ శిక్ష నుండి తప్పించుకొని ఉండేవాళ్ళం అని మొరపెట్టుకోకుండా ఉండేందుకు అయితే అల్లాహ్ (త) ప్రవక్తను పంపి తన బాధ్యతను నెరవేర్చాడు ఇప్పుడు అవిశ్వాసుల తరపు నుండి ఎటువంటి సాకులు పనికి రావు. పైగా ప్రవక్త (స) వచ్చిన తర్వాత పరిస్థితులు చక్కబడ్డానికి మూసాకు మహత్యాలు ఇవ్వబడినట్లు ముహమ్మద్ (స)కు మహత్యాలు ఎందుకు ఇవ్వబడలేదు, ఇవ్వబడి ఉంటే వాటిని చూచి మేము విశ్వాసించేవాళ్ళం అని ప్రగల్భాలు పలికేవారు.

అల్లాహ్ (త) అవతరింపజేసిన మార్గదర్శకత్వాన్ని వదలి తమ మనోకాంక్షలను అనుసరించడం అన్నిటికంటే గొప్పమార్గ భ్రష్టత్వం. మక్కా అవిశ్వాసులు ఈ విధంగా ప్రవర్తించి నీచమైన మార్గభ్రష్టత్వానికి గురయ్యారు.

ముందు వాక్యాల్లో కూడా అల్లాహ్ (త) యొక్క ఈ సాంప్రదాయాన్ని గురించి ప్రస్తావించటం జరిగింది. దురదృష్టవంతులు సన్మార్గానికి దూరంగా ఉంటారు. ప్రవక్తలను తిరస్కరిస్తారు. అహంకారంగా ప్రవర్తిస్తారు. వారిలో సత్యాన్ని గ్రహించే శక్తి నశిస్తుంది. దీని తరువాత మానవుడు అజ్ఞానాంధకారాల్లో, పాపాల్లో, అవిశ్వాసంలో కొట్టుమిట్టాడుతూ ఉంటాడు. ఇటువంటి దురదృష్టవంతులకు విశ్వాసవెలుగు భాగ్యం కలుగదు.

దీని తరువాత వాక్యంలో మేము వరుసగా ప్రవక్తల్ని ఒకరి తరువాత ఒకర్ని అదే విధంగా గ్రంథాలను ఒకదాని తర్వాత మరొక దాన్ని పంపుతూ వచ్చామని. ఈ విధంగా నిరంతరం సందేశాన్ని ప్రజలకు తెలియజేస్తూ వచ్చామని దీనివల్ల ప్రజలు పర్యవసానానికి భయపడి మా ఉపదేశాలను, హితబోధలను స్వీకరిస్తారని, విశ్వసిస్తారని సందేశాన్ని అల్లాహ్ (త) పేర్కొన్నాడు.

53. అంటే ఇస్లాం స్వీకరించిన యూదులు అబ్దుల్లాహ్ బిన్ సలామ్ మొదలైనవారు. లేదా హబ్‌షా నుండి వచ్చి ఇస్లాం స్వీకరించిన క్రైస్తవులు. (అహ్సనుల్ బయాన్, తఫ్సీర్ ఇబ్నెకసీర్)

తరువాత వాక్యంలో అబూతాలిబ్ (ప్రవక్త (స) పినతండ్రి) గురించి ప్రస్తావించబడింది. ప్రవక్త (స) అతన్ని ఎంత నచ్చచెప్పినా ఇస్లాం స్వీకరించలేదు. అవిశ్వాస స్థితిలోనే ప్రాణాలు విడిచారు. అప్పుడు ప్రవక్త (స) నన్ను వారించనంత వరకు నేను అతని గురించి దుఆ చేస్తూ ఉంటాను అని అన్నారు. అప్పుడు సూరె తౌబ 113వ వాక్యం అవతరించింది. ఇందులో అవిశ్వాసుల కొరకు దుఆ చేయటం నిషేధించటం జరిగింది. దీనికితోడు సూరె ఖసస్ వాక్యం కూడా అవతరించింది. ఇందులో నీవు ఎవరిని కోరితే వారిని మార్గదర్శకత్వం ప్రసాదించలేవు. అల్లాహ్ ఎవరిని కోరితే వారిని సన్మార్గం ప్రసాదిస్తాడు అని విశదపర్చబడింది.

అవిశ్వాసులు తాము ఇస్లాం స్వీకరించటానికి కొన్ని అభ్యంతరాలు ఉన్నాయని ఒకవేళ మేము ఇస్లాం స్వీకరిస్తే అరబ్‌దేశమంతా మాకు వ్యతిరేకి అయిపోతుందని, అందరూ కలసి మాపై దాడి చేస్తారని, మమ్మల్ని చంపివేస్తారని ప్రవక్త (స) ముందు సాకులు వెదికేవారు.

దీనికి సమాధానంగా అల్లాహ్ (త) మిమ్మల్ని సృష్టించిన, మిమ్మల్ని సంరక్షిస్తున్న, మీ భూభాగాన్ని శాంతినిలయంగా మార్చిన, మీ కొరకు రకరకాల ఫలాలను సృష్టించిన ఆ అల్లాహ్ మీరు ఇస్లాం స్వీకరించిన తరువాత మిమ్మల్ని కాపాడే శక్తి కలిగి ఉన్నాడని, అయితే వీరు అజ్ఞానాంధకారాల్లో కొట్టుమిట్టాడుతూ ఆలోచనాశక్తిని కూడా కోల్పోయారని. మరెలా సన్మార్గం పొందగలరని సెలవిచ్చాడు.

ఆ వెంటనే మక్కా అవిశ్వాసులను హెచ్చరించడం జరిగింది. అల్లాహ్ అనుగ్రహాలను పొంది, కృతఘ్నతకు పాల్పడి, అహంకారంగా ప్రవర్తించిన వారి పర్యవసానం ఏమయిందో చూడమని, ఆ జాతుల భవనాలు శిథిలాలుగా పడి ఉన్నాయని ఇప్పుడు ప్రయాణీకులు వస్తుపోతూ అక్కడ కొంత సేపు విశ్రాంతి తీసుకుంటారని, వారి దారిద్ర్యం వల్ల ఎవరూ అక్కడ శాశ్వతంగా ఉండటానికి కూడా ఇష్టపడరని అంటే వారిలో ఎవరూ మిగిలిలేరని అందరూ నాశనం అయ్యారని ప్రస్తావించబడింది. (అహ్సనుల్ బయాన్)

ఇహలోకం నిలకడ లేనిది, నశించేది. ఈ వాక్యంలో ఇహలోకం గురించి పేర్కొనబడింది. పరలోక అనుగ్రహాల ముందు ఇహలోక అనుగ్రహాలకు ఎలాంటి ప్రత్యేకత, గొప్పతనం, ప్రాముఖ్యత లేవు. మానవులవద్ద ఉన్న ప్రతి వస్తువు నశిస్తుంది. అల్లాహ్ వద్ద ఉన్నవేవి నశించవు.

**విశ్వాసి అవిశ్వాసి ఇద్దరూ సమానులు కాలేరు:-** విశ్వాసి సత్కార్యాలు చేస్తాడు. అల్లాహ్ వాగ్దానాలపై నమ్మకం కలిగి ఉంటాడు. అతనికి ప్రతిఫలం తప్పకుండా లభిస్తుంది. ఇలాంటి వ్యక్తి అవిశ్వాసికి సమానం కాగలడా? ఈ వ్యక్తి అల్లాహ్‌ను, మరణానంతర జీవితాన్ని తిరస్కరిస్తాడు. భూలోక అనుగ్రహాలను పొంది నరక శిక్షకు గురిఅవుతాడు. అంటే విశ్వాసి స్వర్గంలోకి, అవిశ్వాసి నరకంలోనికి ప్రవేశిస్తాడు.

తీర్పుదినం నాడు అవిశ్వాసులను చీవాట్లు పెట్టటం, ఆగ్రహించటం, వారి పట్ల అయిష్టాన్ని వ్యక్తం చేయటం జరుగుతుంది. తీర్పు దినం నాడు అల్లాహ్ వారిని మీరు నాకు సాటి కల్పించినవారు ఏరి? మీ సహాయకులు ఏరి? మీ రక్షకులు ఏరి? అని వారిని ఆగ్రహించటం జరుగుతుంది. మీరు వారి ఆరాధనలో సమయాన్ని వృధా చేశారు. కాని వారు ఈనాడు మీకు సహాయం చేయగలరా? మీ తరపు నుండి ప్రతీకారం తీర్చుకోగలరా? అని ప్రశ్నిస్తూ వారిని అవమానపరచటం జరుగుతుంది.

మేము మిమ్మల్ని ఒక్కొక్కరిగా వేరువేరుగా సృష్టించాము. ఆ విధంగానే మీరు ఈనాడు ఒంటరిగా వచ్చారు. మీరందరూ మీ ధనాన్ని, సంపదనూ వెనుక వదలి వచ్చారు. మీరు సాటి కల్పించిన వారు మీ గురించి సిఫారసు చేయటం లేదే? ఈనాడు మీకు వారికీ సంబంధాలు తెగిపోయాయి. వారందరూ కనుమరుగైపోయారు.
(తఫ్సీర్ ఇబ్నెకసీర్)

**దైవదౌత్యం విషయంలో ఒకప్రశ్న :-** మొట్టమొదట ఏకత్వం గురించి తలెత్తుతుంది. ఆ తరువాత దైవదౌత్యం గురించి తలెత్తుతుంది. అంటే ప్రవక్తల పట్ల మీరు ఎలా ప్రవర్తించారు వారిని విశ్వసించారా లేదా? సమాధుల్లో అన్నిటికంటే ముందు ఏకత్వం గురించి, దైవదౌత్యం గురించి ప్రశ్నించడం జరుగుతుంది. నీ ప్రభువు ఎవరు? నీ ప్రవక్త ఎవరు? నీ ధర్మం ఏది? అని ప్రశ్నించడం జరుగుతుంది. విశ్వాసి లాయిలాహ ఇల్లల్లాహ్ అని వెంటనే సమాధానం ఇస్తాడు. అవిశ్వాసి చింతిస్తూ నాకు తెలియదు అని సమాధానం ఇస్తాడు. మౌనం తప్ప అతని వద్ద మరేమీ ఉండదు. ఎందుకంటే ఇహలోకంలో అంధునిగా ప్రవర్తించాడు. అందువల్ల పరలోకంలో కూడా అంధునిగానే ఉంటాడు. వారికి ఎటువంటి సాకు తోచదు. పరలోకంలో బాంధవ్యాలు, సంబంధాలు, చుట్టరికాలు ఏవీ పనికిరావు. పశ్చాత్తాపం చెంది విశ్వసించి సత్కార్యాలు చేస్తూ ఉన్నవారు తీర్పుదినం నాడు సాఫల్యం పొందుతారు. ఇదంతా దైవానుగ్రహం వల్ల తప్పనిసరిగా జరిగి తీరుతుంది.

**సృష్టించటం, అధికారం చలాయించడం అల్లాహ్‌కే చెందుతాయి:-** అంటే సృష్టించటం, అధికారం చలాయించటం అల్లాహ్‌కే చెందుతాయి. ఈ విషయాల్లో అల్లాహ్‌కు సాటి ఎవరూ లేరు. సమానులు ఎవరూ లేరు. ఆయన ఆజ్ఞలను ధిక్కరించేవారూ లేరు. ఉనికిలోనికి తేవటం అల్లాహ్ శక్తిలోనే ఉంది. మంచీచెడు ఆయన చేతుల్లోనే ఉన్నాయి. మళ్ళీ ఆయన వైపునకే మరలుతాము. ఆయన తలచుకున్న వారిని సృష్టిస్తాడు. ఆయన తలచుకున్న వారిని ఎన్నుకుంటాడు. ఇందులో ఇతరులెవరికీ ఎటువంటి అధికారమూ లేదు.
(తఫ్సీర్ ఇబ్నెకసీర్)

## 71-88 వాక్యాల అనువాదం:

71. ప్రవక్తా! వారితో ఇలా అను, "ఈ విషయం గురించి మీరెప్పుడైనా ఆలోచించారా; ఒకవేళ అల్లాహ్ ప్రళయం వచ్చే వరకు మీపై శాశ్వతంగా రాత్రిని ఆవహింపజేస్తే, అల్లాహ్ తప్ప మీకు వెలుగును తెచ్చి ఇచ్చే దేవుడు ఎవడు? మీరు వినరా?" వారిని ఇంకా ఇలా అడుగు, "ఈ విషయం గురించి మీరెప్పుడైనా ఆలోచించారా, 72. ఒకవేళ అల్లాహ్ ప్రళయం వరకు మీపై పగలును శాశ్వతంగా ఉండేలా చేస్తే, మీరు విశ్రాంతి పొందటానికి అల్లాహ్ తప్ప మీకు రాత్రిని తెచ్చి ఇచ్చే దేవుడెవడైనా ఉన్నాడా? మీకేమీ గోచరించటం లేదా?" 73. ఇది ఆయన కారుణ్యమే; ఆయన మీ కొరకు రాత్రినీ, పగలునూ సృష్టించాడు. మీరు (రాత్రి సమయంలో) విశ్రాంతిని పొందటానికీ, (పగటి సమయంలో) మీ ప్రభువు అనుగ్రహాన్ని అన్వేషించటానికీ; బహుశా మీరు కృతజ్ఞులవుతారేమో అని. 74. (వారు జ్ఞాపకముంచుకోవాలి) ఆ దినాన్ని, అప్పుడు ఆయన వారిని పిలిచి, "మీరు నాకు భాగస్వాములుగా కల్పించిన వారెక్కడున్నారు? అని అడుగుతాడు. 75. మేము ప్రతి సంఘం నుండి ఒకసాక్షిని తీసుకువస్తాము. తరువాత, "మీ రుజువును ఇప్పుడు తీసుకురండి" అని అంటాము. అప్పుడు వారికి తెలిసిపోతుంది, సత్యం అల్లాహ్ వైపే ఉందని. వారు కల్పించిన అసత్యాలన్నీ మటుమాయమైపోతాయి. 76. ఇదొక యథార్థం; ఖారూన్ మూసా జాతికి చెందిన ఒక వ్యక్తి. అతడు తన జాతికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశాడు. మేము అతనికి ఎన్నో నిధులను ఇచ్చాము. వాటి తాళపు చెవులను బలాఢ్యులైన వ్యక్తుల ఒక సమూహం కూడా చాలా కష్టంగా ఎత్తగలదు. ఒకసారి అతని జాతి ప్రజలు అతనితో ఇలా అన్నారు, "విఱ్ఱవీగకు, విఱ్ఱవీగే వారిని అల్లాహ్ ప్రేమించడు. 77. అల్లాహ్ నీకు ఇచ్చిన సంపదతో పరలోకంలో గృహాన్ని నిర్మించుకునే యోచన చేయి. ప్రపంచంలో కూడ నీ వాటాను విస్మరించకు, అల్లాహ్ నీకు ఉపకారం చేసిన విధంగానే నీవూ ఉపకారం చేయి. భూమిపై కల్లోలాన్ని సృష్టించే ప్రయత్నం చేయకు. అల్లాహ్ కల్లోలం సృష్టించే వారిని ప్రేమించడు." 78. అప్పుడు అతడు ఇలా అన్నాడు, "నాకు

اَرَءَيْتُمْ اِنْ جَعَلَ اللّٰهُ عَلَيْكُمُ الَّيْلَ سَرْمَدًا اِلٰى يَوْمِ
الْقِيٰمَةِ مَنْ اِلٰهٌ غَيْرُ اللّٰهِ يَاْتِيْكُمْ بِضِيَآءٍ ؕ اَفَلَا
تَسْمَعُوْنَ ۝ قُلْ اَرَءَيْتُمْ اِنْ جَعَلَ اللّٰهُ عَلَيْكُمُ
النَّهَارَ سَرْمَدًا اِلٰى يَوْمِ الْقِيٰمَةِ مَنْ اِلٰهٌ غَيْرُ اللّٰهِ
يَاْتِيْكُمْ بِلَيْلٍ تَسْكُنُوْنَ فِيْهِ ؕ اَفَلَا تُبْصِرُوْنَ ۝
وَمِنْ رَّحْمَتِهٖ جَعَلَ لَكُمُ الَّيْلَ وَالنَّهَارَ لِتَسْكُنُوْا
فِيْهِ وَلِتَبْتَغُوْا مِنْ فَضْلِهٖ وَلَعَلَّكُمْ تَشْكُرُوْنَ ۝
وَيَوْمَ يُنَادِيْهِمْ فَيَقُوْلُ اَيْنَ شُرَكَآءِيَ الَّذِيْنَ
كُنْتُمْ تَزْعُمُوْنَ ۝ وَنَزَعْنَا مِنْ كُلِّ اُمَّةٍ شَهِيْدًا
فَقُلْنَا هَاتُوْا بُرْهَانَكُمْ فَعَلِمُوْٓا اَنَّ الْحَقَّ لِلّٰهِ وَ
ضَلَّ عَنْهُمْ مَّا كَانُوْا يَفْتَرُوْنَ ۝ اِنَّ قَارُوْنَ
كَانَ مِنْ قَوْمِ مُوْسٰى فَبَغٰى عَلَيْهِمْ ۪ وَاٰتَيْنٰهُ
مِنَ الْكُنُوْزِ مَآ اِنَّ مَفَاتِحَهٗ لَتَنُوْٓاُ بِالْعُصْبَةِ
اُولِي الْقُوَّةِ ۗ اِذْ قَالَ لَهٗ قَوْمُهٗ لَا تَفْرَحْ اِنَّ اللّٰهَ
لَا يُحِبُّ الْفَرِحِيْنَ ۝ وَابْتَغِ فِيْمَآ اٰتٰىكَ اللّٰهُ
الدَّارَ الْاٰخِرَةَ وَلَا تَنْسَ نَصِيْبَكَ مِنَ الدُّنْيَا
وَاَحْسِنْ كَمَآ اَحْسَنَ اللّٰهُ اِلَيْكَ وَلَا تَبْغِ الْفَسَادَ
فِي الْاَرْضِ ؕ اِنَّ اللّٰهَ لَا يُحِبُّ الْمُفْسِدِيْنَ ۝ قَالَ
اِنَّمَآ اُوْتِيْتُهٗ عَلٰى عِلْمٍ عِنْدِيْ ؕ اَوَلَمْ يَعْلَمْ اَنَّ
اللّٰهَ قَدْ اَهْلَكَ مِنْ قَبْلِهٖ مِنَ الْقُرُوْنِ مَنْ هُوَ
اَشَدُّ مِنْهُ قُوَّةً وَّاَكْثَرُ جَمْعًا ؕ وَلَا يُسْـَٔلُ
عَنْ ذُنُوْبِهِمُ الْمُجْرِمُوْنَ ۝ فَخَرَجَ عَلٰى قَوْمِهٖ
فِيْ زِيْنَتِهٖ ؕ قَالَ الَّذِيْنَ يُرِيْدُوْنَ الْحَيٰوةَ الدُّنْيَا
يٰلَيْتَ لَنَا مِثْلَ مَآ اُوْتِيَ قَارُوْنُ ۙ اِنَّهٗ لَذُوْ حَظٍّ

لभ్యమైన జ్ఞానం మూలంగానే ఇదంతా నాకు ఇవ్వ బడింది"- అతనికి పూర్వం అతనికంటే ఎక్కువ బలాన్నీ, అనుచర వర్గాన్నీ కలిగి ఉన్న చాలా మందిని అల్లాహ్ నాశనం చేశాడనే విషయం అతనికి తెలియదా? అపరాధులను మాత్రం వారి పాపాలను గురించి అడ గటం జరగదు. 79. ఒకనాడు అతడు తన జాతి ముందు తన పూర్తి వైభవంతో ప్రత్యక్షమయ్యాడు. ఐహిక జీవితం పట్ల వ్యామోహం కలవారు అతణ్ణి చూచి ఇలా అన్నారు, "ఖారూన్‌కు ఇవ్వబడింది మాకూ లభిస్తే ఎంత బాగుండును. అతడు చాలా అదృష్టవంతుడు." 80. కాని జ్ఞానసంపన్నులు ఇలా అన్నారు, "అయ్యో దౌర్భాగ్యు లారా! అల్లాహ్ ఇచ్చే ప్రతిఫలమే విశ్వసించి మంచి పనులు చేసే వ్యక్తికి శ్రేష్ఠమైనది. ఈ మహాభాగ్యం సహనం చూపేవారికి తప్ప మరెవరికీ దొరకదు." 81. చివరకు మేము అతన్నీ అతని గృహాన్ని, భూమిలోనికి అణగద్రొక్కాము. తరువాత అల్లాహ్‌కు వ్యతిరేకంగా, అతనికి సహాయం చేయటానికి ముందుకు వచ్చే అతని మద్దతుదారుల వర్గం ఏదీ లేదు. స్వయంగా అతను కూడా తనకు తాను సహాయం చేసుకోలేకపోయాడు. 82. నిన్న అతని అంతస్తు కోసం ఉవ్విళ్ళూరిన వారే ఇప్పుడు ఇలా అంటున్నారు; "అయ్యో మా దౌర్భాగ్యం! మేము మరచేపోయాము, అల్లాహ్ తన ఇష్టప్రకారం తన దాసులలో కొందరికి జీవనోపాధిని విస్తరింప జేస్తాడు అని, మరికొందరికి ఆచి తూచి ఇస్తాడని. అల్లాహ్ మాపై దయచూపి ఉండకపోతే, మమ్మల్ని కూడా భూమిలోనికి అణగద్రొక్కి ఉండేవాడే. అయ్యో, మా దౌర్భాగ్యం! అవిశ్వాసులు సాఫల్యం పొందరని మాకు జ్ఞాపకమే లేదు." 83. ఇక, పరలోకంలోని గృహాన్ని మేము భూమిపై తమ పెద్దరికాన్ని కోరుకోని వారికీ, కల్లోలాన్ని సృష్టించగోరని వారికీ ప్రత్యేకించి ఉంచుతాము. మేలైన పరిణామం మాత్రం భయభక్తులు కలవారికే. 84. మంచిని తెచ్చే వాడికి దానికంటే మేలైన మంచి లభిస్తుంది. ఇక చెడును తెచ్చేవారి విషయం; చెడు పనులు చేసేవారికి వారు చేసిన దాని ప్రకారమే ప్రతిఫలం లభిస్తుంది. 85. ప్రవక్తా! నీపై ఈ ఖుర్‌ఆన్‌ను విధించినవాడు, నిన్ను ఒక ఉత్తమమైన ముగింపునకు చేర్చనున్నాడని విశ్వసించు. వారితో ఇలా అను, "నా

عَظِيمٍ ۝ وَقَالَ الَّذِينَ أُوتُوا الْعِلْمَ وَيْلَكُمْ
ثَوَابُ اللَّهِ خَيْرٌ لِّمَنْ آمَنَ وَعَمِلَ صَالِحًا ۚ وَلَا
يُلَقَّاهَا إِلَّا الصَّابِرُونَ ۝ فَخَسَفْنَا بِهِ وَبِدَارِهِ
الْأَرْضَ فَمَا كَانَ لَهُ مِن فِئَةٍ يَنصُرُونَهُ
مِن دُونِ اللَّهِ وَمَا كَانَ مِنَ الْمُنتَصِرِينَ ۝
وَأَصْبَحَ الَّذِينَ تَمَنَّوْا مَكَانَهُ بِالْأَمْسِ يَقُولُونَ
وَيْكَأَنَّ اللَّهَ يَبْسُطُ الرِّزْقَ لِمَن يَشَاءُ مِنْ
عِبَادِهِ وَيَقْدِرُ ۖ لَوْلَا أَن مَّنَّ اللَّهُ عَلَيْنَا لَخَسَفَ
بِنَا ۖ وَيْكَأَنَّهُ لَا يُفْلِحُ الْكَافِرُونَ ۝ تِلْكَ الدَّارُ
الْآخِرَةُ نَجْعَلُهَا لِلَّذِينَ لَا يُرِيدُونَ عُلُوًّا فِي
الْأَرْضِ وَلَا فَسَادًا ۚ وَالْعَاقِبَةُ لِلْمُتَّقِينَ ۝
مَن جَاءَ بِالْحَسَنَةِ فَلَهُ خَيْرٌ مِّنْهَا ۖ وَمَن
جَاءَ بِالسَّيِّئَةِ فَلَا يُجْزَى الَّذِينَ عَمِلُوا السَّيِّئَاتِ
إِلَّا مَا كَانُوا يَعْمَلُونَ ۝ إِنَّ الَّذِي فَرَضَ
عَلَيْكَ الْقُرْآنَ لَرَادُّكَ إِلَىٰ مَعَادٍ ۚ قُل رَّبِّي
أَعْلَمُ مَن جَاءَ بِالْهُدَىٰ وَمَنْ هُوَ فِي ضَلَالٍ
مُّبِينٍ ۝ وَمَا كُنتَ تَرْجُو أَن يُلْقَىٰ إِلَيْكَ
الْكِتَابُ إِلَّا رَحْمَةً مِّن رَّبِّكَ ۖ فَلَا تَكُونَنَّ ظَهِيرًا
لِّلْكَافِرِينَ ۝ وَلَا يَصُدُّنَّكَ عَنْ آيَاتِ اللَّهِ بَعْدَ
إِذْ أُنزِلَتْ إِلَيْكَ ۖ وَادْعُ إِلَىٰ رَبِّكَ ۖ وَلَا تَكُونَنَّ
مِنَ الْمُشْرِكِينَ ۝ وَلَا تَدْعُ مَعَ اللَّهِ إِلَٰهًا آخَرَ ۘ
لَا إِلَٰهَ إِلَّا هُوَ ۚ كُلُّ شَيْءٍ هَالِكٌ إِلَّا وَجْهَهُ ۚ
لَهُ الْحُكْمُ وَإِلَيْهِ تُرْجَعُونَ ۝

ప్రభువునకు బాగా తెలుసు, ఎవడు సన్మార్గం తీసుకువచ్చాడో, ఎవడు స్పష్టమైన మార్గభ్రష్టత్వానికి లోనయ్యాడో." 86. నీపై గ్రంథం అవతరింప చేయబడుతుందనే విషయాన్ని నీవు ఏ మాత్రం ఆశించలేదు. ఇది కేవలం నీ ప్రభువు కారుణ్యం వల్లనే (నీపై అవతరించింది). కనుక నీవు అవిశ్వాసులకు సహాయకుడవు కాకూడదు. అల్లాహ్ వాక్యాలు నీపై అవతరించినప్పుడు, 87. అవిశ్వాసులు నిన్ను వాటి నుండి వైదొలగించటం అనేది ఎన్నటికీ జరగ కూడదు. నీ ప్రభువు వైపునకు ఆహ్వానించు. బహుదైవారాధకులలో ఎంతమాత్రం చేరిపోకు. 88. అల్లాహ్‌తోపాటు ఏ ఇతర దేవుణ్ణి వేడుకోకు. ఆయన తప్ప మరొక ఆరాధ్యుడెవ్వడూ లేడు. ఒక్క ఆయన ఉనికి తప్ప ప్రతిదీ నశించేదే. విశ్వసామ్రాజ్యాధికారం ఆయనదే; ఆయన వైపునకే మీరంతా మరలింపబడతారు.

---

**వాక్యాల సంబంధం:** వెనుకటి వాక్యాల్లో ప్రతి వస్తువుకు సృష్టికర్త అల్లాహ్‌యే అని, అదే విధంగా ప్రతి పనినీ చేయగలిగే శక్తి కూడా ఆయనలోనే ఉందని సెలవియ్యబడింది. ఈ వాక్యాల్లో అల్లాహ్‌ను వదలి ఇతరులను ఆరాధించేవారు, పూజించేవారు అవివేకులని (విగ్రహాలు, చనిపోయిన మహాపురుషులు) వారు ఏ విధంగానూ వీరికి సహాయం చేయలేరు. ధనం, అధికారం ఇవ్వబడిన వ్యక్తి కృతజ్ఞతలు తెలుపటానికి బదులు అహంకారంగా ప్రవర్తిస్తాడు. ఖారూన్ తన ధన ప్రభావం వల్ల దైవాజ్ఞను ధిక్కరించాడు. ఫలితంగా అల్లాహ్ వాడిని, వాడి ధనాన్ని భూమిలో పాతివేశాడు.

**71-88 వాక్యాల వ్యాఖ్యానం:-** అల్లాహ్ తప్ప సత్య ఆరాధ్యులెవరూ లేరు. సర్వపొగడ్తలు, స్తోత్రాలు, గొప్పలు అన్ని అల్లాహ్‌కొరకే. ఆయన ఉభయలోకాలకు పాలకుడు. ఆయన తప్ప ఎవ్వరూ దేనికీ పాలకులు కారు. ప్రతి వస్తువులో ఆయన అధికారమే చెల్లుతుంది. మరణానంతరం అందరికీ ఆయన వద్దకే మరలిపోవలసి ఉంది.

ఒకవేళ తీర్పుదినం వరకు అల్లాహ్ (త) చీకటినే వ్యాపించి ఉంచి, వెలుగును అదృశ్యం చేసి ఉంచితే ఎవ్వరూ వెలుగును తీసుకురాలేరు. అదే విధంగా రాత్రినీ ఎవరూ తీసుకురాలేరు. మానవ జీవితంలో రాత్రీపగలకు చాలా ప్రాముఖ్యత ఉంది.

అటువంటప్పుడు మానవుడు ఆలోచించి కేవలం ఒకే ఒక్క అల్లాహ్ ఈ సృష్టికి వారసుడు, పాలకుడు, ప్రభువు, స్వామి అని గ్రహించాలి. ఆయన్నే ఆరాధించాలి. రాత్రీపగలను ఏర్పాటు చేసినవాడే ఆరాధ్యుడు కాగలడు. మానవులు పగలు తమ కార్యాలను నెరవేర్చుకోవాలని రాత్రి విశ్రాంతి తీసుకుని సుఖంగా నిద్రపోవాలని వాటిని ఏర్పాటు చేశాడు.

తీర్పు దినం నాడు అల్లాహ్ (త) అవిశ్వాసులనుద్దేశించి ఎక్కడ మీ ఆరాధ్యులు అని అవహేళన చేస్తాడు. అంటే వారు సహాయం చేస్తారని, లాభం చేకూరుస్తారని మీరు నాకు సాటి కల్పించారు. ఇప్పుడు వారు కానరావటం లేదే? అంటే ఇలా వారిని చీవాట్లు పెట్టటం జరుగుతుంది.

తీర్పు దినం నాడు ప్రతి జాతి యొక్క ప్రవక్తను వారి ముందుకు తీసుకురావటం జరుగుతుంది. ఆ ప్రవక్త తాను సందేశ ప్రచారం అందజేశానని సాక్ష్యం ఇస్తాడు. అప్పుడు మానవులందరూ ఆరాధన కేవలం అల్లాహ్‌కు మాత్రమేనని, అల్లాహ్‌కు భాగస్వాములు ఉన్నారనేది, సహాయకులు ఉన్నారనేది అవాస్తవం అని, అసత్యం అని తెలుసుకుంటారు. (తైసీరుర్రహ్మాన్)

నేను నా దాసుల కొరకు ఏ కన్నూ చూడని / ఏ చెవులూ వినని, ఎవరి అనుమానంలోనికి రాని అనుగ్రహాలను సిద్ధం చేసి ఉంచానని అల్లాహ్ (త) పేర్కొన్నాడు. ప్రాపంచిక విలాసాలకు దూరంగా ఉంటూ పరలోక సాఫల్యానికి కృషి చేసేవారు స్వర్గానికి అర్హులౌతారు. (అహ్‌సనుల్ బయాన్)

కొందరు వ్యాఖ్యానకర్తలు ఇలా వ్రాస్తున్నారు: ఖారూన్ మూసా (అ)కు పినతండ్రి కుమారుడు. మరొకరు పినతండ్రిగా, మరికొందరు పిన్నమ్మ కొడుకుగా అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా అతను బనీ ఇస్రాయీల్‌కి

చెందినవాడు. అహంకారం, అహంభావం వల్ల ఫిర్‌ఔన్‌కి స్నేహితుడయ్యాడు. అల్లాహ్ (త) మూసా (అ)ను పంపించిన ముగ్గురిలో ఒకడు హామాన్. ఇతడు ఫిర్‌ఔన్ మంత్రి. రెండవ వాడు ఖారూన్, మూడవ వాడు ఫిర్‌ఔన్. ఖారూన్‌కి అల్లాహ్ (త) చాలా అధిక ధనసంపద ప్రసాదించాడు. ఇదే వాడిని మార్గభ్రష్టతకు గురిచేసింది. వాడు ఈ ధనం నా కష్టార్జితం అని అనేవాడు. దీన్నంతా ఇక్కడ మక్కా అవిశ్వాసులను హెచ్చరించటానికి పేర్కొనడం జరిగింది. వారు కూడా ఆ అభిప్రాయాల కారణం గానే ప్రవక్త (స) ను తిరస్కరించారు. అన్ని విధాలా మీకంటే ఉన్నతుల పరిస్థితి ఆ విధంగా అయింది. మరి మీరు ఏ పాటి అని హెచ్చరించడం జరిగింది.

ఖారూన్‌ను వాడి జాతి ముస్లిములు ఈ ప్రాపంచిక సుఖాలపై, గర్వించరాదని ఇవన్ని నశించేవని, దైవారాధనకు దూరం కారాదని అల్లాహ్‌కు ఇలాంటి సంతోషం ఇష్టం లేదని మానవుడు ప్రాపంచిక సుఖాలకు దాసుడై పరలోక సాఫల్యం పట్ల ఏమరుపాటుకు గురికారాదని హెచ్చరించారు. ధనాన్ని మంచి మార్గంలో ఖర్చు చేయాలి. పరలోక సంపాదన కోసం కృషి చేయాలి. అల్లాహ్ (త) అల్లకల్లోలాన్నీ, ఉపద్రవాలను అసహ్యించు కుంటాడు.

ఒక రోజు ఖారూన్ తన సేవకులతోపాటు తన గొప్పతనాన్ని చాటుతూ అందమైన బట్టలు ధరించి నగరమార్గాలలో అహంకారంగా బయలుదేరాడు. ప్రజలు వాడి ఈ గొప్ప వైభవాన్ని చూసి కళ్ళప్పగించి చూడసాగారు. ప్రజల్లో కొందరు మా వద్ద కూడా ఇంత ధనం ఉంటే ఎంత బాగుండేది అని పరస్పరం తెలుపుకున్నారు. వాడిని గొప్ప అదృష్టవంతుడిగా భావించారు. అప్పుడు బనీ ఇస్రాయీల్‌లోని పండితులు ఈ మాటలు విని, మీరు ప్రాపంచిక జీవితాన్ని అంతా అనుకుంటున్నారు. మీ దృష్టిలో పరలోకానికి ఎటువంటి స్థానమూ లేదు. పరలోక జీవితం ముందు ప్రాపంచిక జీవితం ఏ పాటి అని హెచ్చరించారు. విశ్వసించి సత్కార్యాలు చేసేవారికి స్వర్గ ప్రాప్తి లభిస్తుందని హితబోధ చేశారు.

ఖారూన్‌ని చూసి వాడిలా అవ్వాలని కోరినవారు వాడు వాడి భవన సమేతంగా భూమిలో దిగబడి పోయినప్పుడు చాలా విచారించారు. ఇంకా ఇలా అన్నారు; "అల్లాహ్ తన ఇష్టప్రకారం ఆహారాన్ని ప్రసాదిస్తాడు. ఒకరికి అనంతంగా ప్రసాదిస్తాడు. మరొకరికి అతి తక్కువగా ప్రసాదిస్తాడు. ఆహారం హెచ్చుతగ్గులు, అదృష్టం, దురదృష్టం అన్ని అల్లాహ్ తరపు నుండే సంభవిస్తాయి. ఒకవేళ అల్లాహ్ మనపై దయతలచకపోతే మనకూ ఈ గతే పట్టేది. దైవానుగ్రహాలు పొంది కృతఘ్నుతకు పాల్పడినవారు అహంకారానికి గురవుతారు. ఆయన ధర్మాన్ని ఆయన ప్రవక్తను తిరస్కరిస్తారు. ఇటువంటి వారు ఉభయలోకాల్లోనూ అసాఫల్యాన్ని చవిచూస్తారు. (తైసీరుర్రహ్మాన్)

# సూరహ్ అల్‌అన్‌కబూత్ పరిచయం

అల్‌అన్‌కబూత్ అంటే సాలె పురుగు. ఈ సూరహ్‌లో సాలె పురుగు గూడు చాలా బలహీనమైనదని, అయితే ప్రజలు ఆరాధిస్తున్న సృష్టితాలు, విగ్రహాలు, మహాపురుషులు మొదలైన వారు సాలె పురుగుగూడుకంటే కూడా బలహీనమైనవారు అని ప్రజలు తెలుసుకోవాలని విశదపర్చబడింది. అల్లాహ్ ఒక్కడే శక్తివంతుడు, సర్వాధికుడు అయిన ఏకైక ఆరాధ్యుడు. ఆరాధనకు అర్హుడు అల్లాహ్ ఒక్కడే.

సంతానం ఇస్లాం స్వీకరించినందుకు తల్లిదండ్రులు, సేవకులు ఇస్లాం స్వీకరించినందుకు యజమానులు వారిని హింసిస్తున్న సమయంలో ఈ సూరహ్ అల్ అన్‌కబూత్ అవతరించింది.

ఇస్లాం స్వీకరించిన వారిని అల్లాహ్ ఈ హింసలను, అత్యాచారాలను భరించలేని పక్షంలో స్వదేశాన్ని వదలి వేయవలసిందిగా, ఇస్లాంని ఎంత మాత్రం విడువరాదని, అల్లాహ్ మార్గంలో వలసపోండని, అల్లాహ్ (త) అన్ని విధాలా మీకు సహాయపడతాడని, ఆహారం, నివాసం, ఉపాధి, భూములు మొదలైనవన్ని ప్రసాదిస్తాడని, వెనుకటి ప్రవక్తలకు, విశ్వాసులకు సహాయం చేసినట్టు సహాయం చేస్తాడని అభయం ఇస్తూ ఓదార్చబడింది.

"ముస్లిములారా! అల్లాహ్ మీకూ సహాయం చేస్తాడు, అవిశ్వాసులనూ శిక్షిస్తాడు అని పేర్కొనబడింది. ఇప్పుడిప్పుడే ఇస్లాం స్వీకరించిన వారితో వారి వంశం వారు, జాతివారు, తెగవారు 'మీరు ముహమ్మద్ సహవాసాన్ని విడువండని, మన పాత సాంప్రదాయాలను అనుసరించండని, మీ పాపాన్ని కూడా మేము మాపై వేసుకుంటామని" తమ అభిమానాన్ని ప్రదర్శించారు. అయితే అల్లాహ్ (త) వారు అసత్యం పలుకుతున్నారని, ఎందుకంటే పరలోకశిక్ష ఎంత తీవ్రంగా ఉంటుందంటే వారి శిక్షను భరించడమే వారికి చాలా కష్టంగా ఉంటుంది. అటువంటప్పుడు ఇతరుల శిక్షను వారు ఎలా భరించగలరు? వారు పచ్చి అబద్ధం పలుకుతున్నారని అల్లాహ్ (త) హెచ్చరించాడు.

---

## 1-27 వాక్యాల అనువాదం:

అనంత కృపాశీలుడు అపారకరుణామయుడు అయిన అల్లాహ్ పేరుతో

1. అలిఫ్, లామ్, మీమ్. కేవలం, 2. "మేము విశ్వసించాము" అని అన్నంత మాత్రాన్నే వారిని వదలి వేయటం జరుగుతుందనీ, వారిని పరీక్షించటం జరగదనీ ప్రజలు భావిస్తున్నారా? 3. వాస్తవానికి మేము వారికి పూర్వం గతించిన వారందరినీ పరీక్షించాము, అల్లాహ్కు సత్యవాదులెవరో, అసత్యవాదులెవరో తప్పనిసరిగా చూడవలసి ఉన్నది. 4. చెడు చేష్టలు చేస్తున్నవారు మమ్మల్ని మీరిపోగలమని అనుకుంటున్నారా? వారి నిర్ణయం చాలా తప్పుడు నిర్ణయం. 5. ఎవరైనా అల్లాహ్ను కలిసే ఆశను కలిగి ఉంటే, (అతడు తెలుసుకోవాలి) అల్లాహ్ నిర్ణయించిన సమయం త్వరలోనే రానున్నదనీ, అల్లాహ్ అన్ని వింటాడనీ, అన్నీ ఎరుగుననీ. 6. ఏ వ్యక్తి అయినా అల్లాహ్ మార్గంలో తీవ్రంగా పరిశ్రమిస్తే అతడు తన మేలు కొరకే అలా చేస్తాడు. నిశ్చయంగా అల్లాహ్ సకల లోకాలలోని వారి అక్కర ఎంతమాత్రం లేనివాడు. 7. విశ్వసించి మంచిపనులు చేసే వారి పాపాలను మేము వారిరి నుండి తొలగిస్తాము, వారికి తాము చేసిన ఉత్తమ కర్మలకు ప్రతిఫలం ఇస్తాము. 8. తన తల్లిదండ్రుల పట్ల సద్భావంతో మెలగుమని మేము మానవునికి ఉపదేశించాము. కాని ఒకవేళ వారు నా భాగస్వామిగా నీవు ఎరుగని వానిని (వేడుకునేవాణ్ణి) నాకు భాగస్వామిగా చేయమని నిన్ను బలవంతపెడితే, అప్పుడు వారి యెడల విధేయత చూపకు. నా వైపునకే మీరందరూ మరలిరావలసి ఉంది. అప్పుడు నేను మీరు ఏమేమి చేస్తూ ఉండేవారో మీకు తెలియజేస్తాను. 9. ఎవరైనా విశ్వసించి మంచిపనులు చేసి ఉన్నట్లయితే, వారిని మేము తప్పకుండా సజ్జనులలో కలుపుతాము.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
الٓمّٓ ۝ اَحَسِبَ النَّاسُ اَنْ يُّتْرَكُوْٓا اَنْ يَّقُوْلُوْٓا
اٰمَنَّا وَهُمْ لَا يُفْتَنُوْنَ ۝ وَلَقَدْ فَتَنَّا الَّذِيْنَ مِنْ
قَبْلِهِمْ فَلَيَعْلَمَنَّ اللّٰهُ الَّذِيْنَ صَدَقُوْا وَلَيَعْلَمَنَّ
الْكٰذِبِيْنَ ۝ اَمْ حَسِبَ الَّذِيْنَ يَعْمَلُوْنَ السَّيِّاٰتِ اَنْ
يَّسْبِقُوْنَا ۭ سَاۗءَ مَا يَحْكُمُوْنَ ۝ مَنْ كَانَ يَرْجُوْا لِقَاۗءَ
اللّٰهِ فَاِنَّ اَجَلَ اللّٰهِ لَاٰتٍ ۭ وَهُوَ السَّمِيْعُ الْعَلِيْمُ ۝
وَمَنْ جَاهَدَ فَاِنَّمَا يُجَاهِدُ لِنَفْسِهٖ ۭ اِنَّ اللّٰهَ لَغَنِيٌّ
عَنِ الْعٰلَمِيْنَ ۝ وَالَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ
لَنُكَفِّرَنَّ عَنْهُمْ سَيِّاٰتِهِمْ وَلَنَجْزِيَنَّهُمْ اَحْسَنَ الَّذِيْ
كَانُوْا يَعْمَلُوْنَ ۝ وَوَصَّيْنَا الْاِنْسَانَ بِوَالِدَيْهِ
حُسْنًا ۭ وَاِنْ جَاهَدٰكَ لِتُشْرِكَ بِيْ مَا لَيْسَ لَكَ
بِهٖ عِلْمٌ فَلَا تُطِعْهُمَا ۭ اِلَيَّ مَرْجِعُكُمْ فَاُنَبِّئُكُمْ بِمَا
كُنْتُمْ تَعْمَلُوْنَ ۝ وَالَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ
لَنُدْخِلَنَّهُمْ فِي الصّٰلِحِيْنَ ۝ وَمِنَ النَّاسِ مَنْ يَّقُوْلُ
اٰمَنَّا بِاللّٰهِ فَاِذَآ اُوْذِيَ فِي اللّٰهِ جَعَلَ فِتْنَةَ النَّاسِ
كَعَذَابِ اللّٰهِ ۭ وَلَىِٕنْ جَاۗءَ نَصْرٌ مِّنْ رَّبِّكَ لَيَقُوْلُنَّ
اِنَّا كُنَّا مَعَكُمْ ۭ اَوَلَيْسَ اللّٰهُ بِاَعْلَمَ بِمَا فِيْ صُدُوْرِ

10. ప్రజలలో, "మేము అల్లాహ్‌ను విశ్వసించాము" అని అనే వ్యక్తి ఒకడు ఉన్నాడు, కాని అతడు అల్లాహ్ మార్గంలో హింసించబడినప్పుడు, లోకులు పెట్టిన పరీక్షను అల్లాహ్ విధించిన శిక్షగా భావిస్తాడు, ఇప్పుడు ఒకవేళ నీ ప్రభువు తరపునుండి సహాయం, విజయం వచ్చినట్లయితే, ఈ వ్యక్తియే, "మేము మీతోనే ఉన్నాము" అని అంటాడు. భూలోకవాసుల హృదయాల స్థితి అల్లాహ్‌కు బాగా తెలియదా? 11. అల్లాహ్‌కు విశ్వాసులెవరో, కపటులెవరో తప్పనిసరిగా చూడవలసి ఉంది. 12. ఈ అవిశ్వాసులు విశ్వాసులతో, "మీరు మా విధానాన్ని అనుసరించండి. అప్పుడు మేము మీ పాపాలను మాపైన వేసుకుంటాము" అని అంటారు. నిజానికి వారు వారి పాపాలలోని ఏ పాపాన్నీ తమపై వేసుకోరు. వారు పూర్తిగా అబద్ధం చెపుతున్నారు, 13. ఔను, వారు తప్పకుండా తమ బరువులనూ మోస్తారు, తమ బరువులతోపాటు అనేక ఇతర బరువులను కూడా మోస్తారు. ప్రళయం నాడు నిశ్చయంగా వారిని వారి అభూత కల్పనలను గురించి అడగటం జరుగుతుంది. 14. మేము నూహ్‌ను అతని జాతి వైపునకు పంపాము. అతను వారి మధ్య యాభై తక్కువ వేయి సంవత్సరాల వరకు ఉన్నాడు. చివరకు తుఫాను వచ్చి వారు దుర్మార్గులుగా ఉన్న స్థితిలో వారిని చుట్టుముట్టింది. 15. తరువాత నూహ్‌నూ, నావలోని వారినీ మేము రక్షించాము. దానిని మేము ప్రపంచ వాసులకు ఒక గుణపాఠం వంటి సూచనగా చేశాము. 16. ఇబ్రాహీమ్‌ను పంపాము. అప్పుడు అతను తన జాతివారితో ఇలా అన్నాడు: "అల్లాహ్‌ను ఆరాధించండి, ఆయనకు భయపడండి, మీరు అర్థం చేసుకుంటే, ఇదే మీకు మేలైనది, 17. అల్లాహ్‌ను కాకుండా మీరు పూజిస్తూ వచ్చినవి కేవలం విగ్రహాలు మాత్రమే. మీరు ఒక అభూత కల్పన చేస్తున్నారు. యథార్థానికి అల్లాహ్‌ను కాదని మీరు పూజిస్తున్నవి మీకు ఏ ఉపాధినీ ఇచ్చే అధికారం కలిగి లేవు. ఉపాధి కొరకు అల్లాహ్‌ను అడగండి, ఆయనకే దాస్యం చేయండి, ఆయనకు కృతజ్ఞతలు తెలుపండి. ఆయన వైపునకే మీరు మరలింపబడతారు. 18. ఒకవేళ మీరు తిరస్కరిస్తే, మీకు పూర్వం ఎన్నో జాతులు తిరస్కరించాయి.

الْعٰلَمِيْنَ ۝ وَلَيَعْلَمَنَّ اللّٰهُ الَّذِيْنَ اٰمَنُوْا وَلَيَعْلَمَنَّ
الْمُنٰفِقِيْنَ ۝ وَقَالَ الَّذِيْنَ كَفَرُوْا لِلَّذِيْنَ اٰمَنُوا
اتَّبِعُوْا سَبِيْلَنَا وَلْنَحْمِلْ خَطٰيٰكُمْ ؕ وَمَا هُمْ بِحٰمِلِيْنَ
مِنْ خَطٰيٰهُمْ مِّنْ شَيْءٍ ؕ اِنَّهُمْ لَكٰذِبُوْنَ ۝ وَلَيَحْمِلُنَّ
اَثْقَالَهُمْ وَاَثْقَالًا مَّعَ اَثْقَالِهِمْ ؗ وَلَيُسْـَٔلُنَّ يَوْمَ
الْقِيٰمَةِ عَمَّا كَانُوْا يَفْتَرُوْنَ ۝ وَلَقَدْ اَرْسَلْنَا نُوْحًا
اِلٰى قَوْمِهٖ فَلَبِثَ فِيْهِمْ اَلْفَ سَنَةٍ اِلَّا خَمْسِيْنَ عَامًا ؕ
فَاَخَذَهُمُ الطُّوْفَانُ وَهُمْ ظٰلِمُوْنَ ۝ فَاَنْجَيْنٰهُ وَ
اَصْحٰبَ السَّفِيْنَةِ وَجَعَلْنٰهَآ اٰيَةً لِّلْعٰلَمِيْنَ ۝ وَاِبْرٰهِيْمَ
اِذْ قَالَ لِقَوْمِهِ اعْبُدُوا اللّٰهَ وَاتَّقُوْهُ ؕ ذٰلِكُمْ خَيْرٌ لَّكُمْ
اِنْ كُنْتُمْ تَعْلَمُوْنَ ۝ اِنَّمَا تَعْبُدُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ
اَوْثَانًا وَّتَخْلُقُوْنَ اِفْكًا ؕ اِنَّ الَّذِيْنَ تَعْبُدُوْنَ مِنْ
دُوْنِ اللّٰهِ لَا يَمْلِكُوْنَ لَكُمْ رِزْقًا فَابْتَغُوْا عِنْدَ اللّٰهِ
الرِّزْقَ وَاعْبُدُوْهُ وَاشْكُرُوْا لَهٗ ؕ اِلَيْهِ تُرْجَعُوْنَ ۝
وَاِنْ تُكَذِّبُوْا فَقَدْ كَذَّبَ اُمَمٌ مِّنْ قَبْلِكُمْ ؕ وَمَا عَلَى
الرَّسُوْلِ اِلَّا الْبَلٰغُ الْمُبِيْنُ ۝ اَوَلَمْ يَرَوْا كَيْفَ
يُبْدِئُ اللّٰهُ الْخَلْقَ ثُمَّ يُعِيْدُهٗ ؕ اِنَّ ذٰلِكَ عَلَى
اللّٰهِ يَسِيْرٌ ۝ قُلْ سِيْرُوْا فِي الْاَرْضِ فَانْظُرُوْا كَيْفَ
بَدَاَ الْخَلْقَ ثُمَّ اللّٰهُ يُنْشِئُ النَّشْاَةَ الْاٰخِرَةَ ؕ اِنَّ
اللّٰهَ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ ۝ يُعَذِّبُ مَنْ يَّشَآءُ
وَيَرْحَمُ مَنْ يَّشَآءُ ۚ وَاِلَيْهِ تُقْلَبُوْنَ ۝ وَمَآ اَنْتُمْ
بِمُعْجِزِيْنَ فِي الْاَرْضِ وَلَا فِي السَّمَآءِ ؗ وَمَا لَكُمْ مِّنْ
دُوْنِ اللّٰهِ مِنْ وَّلِيٍّ وَّلَا نَصِيْرٍ ۝ وَالَّذِيْنَ كَفَرُوْا

دُونِ اللّٰهِ مِنْ وَّلِيٍّ وَّلَا نَصِيْرٍ ﴿٢٢﴾ وَالَّذِيْنَ كَفَرُوْا
بِاٰيٰتِ اللّٰهِ وَلِقَآئِهٖٓ اُولٰٓئِكَ يَئِسُوْا مِنْ رَّحْمَتِيْ وَ
اُولٰٓئِكَ لَهُمْ عَذَابٌ اَلِيْمٌ ﴿٢٣﴾ فَمَا كَانَ جَوَابَ قَوْمِهٖٓ
اِلَّآ اَنْ قَالُوا اقْتُلُوْهُ اَوْ حَرِّقُوْهُ فَاَنْجٰىهُ اللّٰهُ مِنَ
النَّارِ ۭ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيٰتٍ لِّقَوْمٍ يُّؤْمِنُوْنَ ﴿٢٤﴾ وَقَالَ
اِنَّمَا اتَّخَذْتُمْ مِّنْ دُوْنِ اللّٰهِ اَوْثَانًا ۙ مَّوَدَّةَ
بَيْنِكُمْ فِي الْحَيٰوةِ الدُّنْيَا ۚ ثُمَّ يَوْمَ الْقِيٰمَةِ يَكْفُرُ
بَعْضُكُمْ بِبَعْضٍ وَّيَلْعَنُ بَعْضُكُمْ بَعْضًا ۡ وَّمَاْوٰىكُمُ
النَّارُ وَمَا لَكُمْ مِّنْ نّٰصِرِيْنَ ﴿٢٥﴾ فَاٰمَنَ لَهٗ لُوْطٌ ۘ
وَقَالَ اِنِّيْ مُهَاجِرٌ اِلٰى رَبِّيْ ۭ اِنَّهٗ هُوَ الْعَزِيْزُ
الْحَكِيْمُ ﴿٢٦﴾ وَوَهَبْنَا لَهٗٓ اِسْحٰقَ وَيَعْقُوْبَ وَجَعَلْنَا
فِيْ ذُرِّيَّتِهِ النُّبُوَّةَ وَالْكِتٰبَ وَاٰتَيْنٰهُ اَجْرَهٗ فِي
الدُّنْيَا ۚ وَاِنَّهٗ فِي الْاٰخِرَةِ لَمِنَ الصّٰلِحِيْنَ ﴿٢٧﴾ وَ

స్పష్టంగా సందేశాన్ని అందజేయటం తప్ప దైవప్రవక్తపై మరొక బాధ్యత ఏదీ లేదు." 19. అల్లాహ్ ఏవిధంగా సృష్టిని ప్రారంభిస్తాడో తిరిగి దాని పునఃసృష్టి ఎలా చేస్తాడో వారు ఎన్నడూ గమనించలేదా? నిశ్చయంగా ఇది అల్లాహ్‌కు ఎంతో సులువైనది. 20. వారితో ఇలా అను, "భూమిపై తిరగండి, ఆయన సృష్టిని ఏ విధంగా ప్రారంభించాడో చూడండి, అల్లాహ్ పునరుజ్జీవనాన్ని కూడా ప్రసాదిస్తాడు. నిశ్చయంగా అల్లాహ్ ప్రతిదీ చేయగల సమర్థుడు. 21. ఆయన తనకు ఇష్టమైన వారిని శిక్షిస్తాడు, తనకు ఇష్టమైన వారిని కరుణిస్తాడు. ఆయన వైపునకే మీరు మరలింపబడతారు. 22. మీరు భూమిలోనూ లొంగదీయలేరు, ఆకాశంలోనూ లొంగ దీయలేరు. అల్లాహ్ నుండి రక్షించటానికి మీకు ఏ సంరక్షకుడూ లేడు, ఏ సహాయకుడూలేడు. 23. అల్లాహ్ ఆయతులనూ, ఆయన సందర్శనాన్నీ తిరస్క రించిన వారు నా కరుణపట్ల నిరాశ చెందుతారు, వారికి బాధాకరమైన శిక్షపడుతుంది. 24. ఇబ్రాహీమ్ జాతివారు ఇలా సమాధానం పలకటం తప్ప మరొక విషయమేదీ అనలేదు, "ఇతనిని చంపండి, లేదా కాల్చి వేయండి." చివరకు అల్లాహ్ అతనిని అగ్ని జ్వాలల నుండి రక్షించాడు. నిశ్చయంగా విశ్వాసులకు ఇందులో సూచనలు ఉన్నాయి. 25. అతను ఇలా అన్నాడు, "మీరు ప్రపంచ జీవితంలో అల్లాహ్‌ను కాదని విగ్రహా లను మీ మధ్య ప్రేమకు సాధనంగా చేసు కున్నారు. కాని ప్రళయంనాడు మీరు ఒకరినొకరు తిరస్కరించు కుంటారు, ఒకరినొకరు శపించుకుంటారు. అగ్ని మీ నివాస స్థలమవుతుంది, మీకు సహాయం చేసేవాడె వ్వడూ ఉండడు." 26. అప్పుడు లూత్ అతనిని విశ్వసించాడు. ఇబ్రాహీమ్ ఇలా అన్నాడు, "నేను నా ప్రభువు వైపునకు వలసపోతాను. ఆయన సర్వశక్తి మంతుడు, మహావివేకవంతుడు." 27. మేము అతనికి ఇస్‌హాఖ్, యాఖూబ్‌లాంటి సంతానం ప్రసా దించాము, అతని వంశంలో ప్రవక్త పదవినీ, గ్రంథాన్నీ ఉంచాము. ప్రపంచంలో అతనికి అతని ప్రతిఫలం ఇచ్చాము. పరలోకంలో అతను నిశ్చయంగా సజ్జనులలో చేర్చుకో బడతాడు.

---

**వాక్యాల సంబంధం:** - ప్రారంభ వాక్యాల్లో అల్లాహ్ (త) తన చట్టాన్ని విశదపర్చాడు. ఒక వ్యక్తి నేను ముస్లింను అని అంటే సరిపోదు. అల్లాహ్ (త) పరీక్షకు గురిచేస్తాడు. అజాన్ విన్న వ్యక్తి నమాజ్‌కి వెళ్తాడా? లేదా? అని అల్లాహ్ పరీక్షిస్తాడు. ధనవంతుడైన ముస్లిం జకాత్ చెల్లిస్తాడా లేదా అని పరీక్షిస్తాడు. రమజాన్ ఉపవాసాలు పాటిస్తాడా లేదా అని పరీక్షిస్తాడు. ఒకవేళ నమాజు చదివితే ముస్లిం, చదవకపోతే ముస్లిం కాదు. అంటే తన వాదనలో అబద్ధం పలికాడు. ఈనాడు అందరూ మేము ముస్లిములమని అంటారు. అయితే ఇస్లాంపై నడిచేవారు చాలా కొద్దిమందే. ఇస్లాంను అనుసరించేవారే నిజమైన ముస్లిములు అని పేర్కొనడం జరిగింది.

ఇప్పుడు ఈ వాక్యాల్లో మీకంటే ముందు చాలా మంది ప్రవక్తలను పరీక్షించడం జరిగిందని, వారు వారి అనుచరులు ముస్లిములే అయినా వారిని పరీక్షించకుండా వదలి పెట్టటం జరగలేదు. అటువంటప్పుడు మిమ్మల్ని ఏలా వదలటం జరుగుతుంది? దైవపరీక్షలో ఉత్తీర్ణులవ్వాలంటే ఇస్లామీయ బోధనలను అనుసరించటం తప్పనిసరి. ఆచరణ లేనివారు తప్పకుండా విఫలమౌతారు అని విశదపర్చడం జరిగింది.

**1-27 వాక్యాల వ్యాఖ్యానం:** - 1-3. విశ్వాసులు (ముస్లింలు) హబ్‌షా వలసపోవటానికి ముందు మక్కాలో అనేక బాధలకు, హింసలకు గురయ్యేవారు. మక్కా అవిశ్వాసులు ముస్లిముల జీవనాన్ని దుర్భరం చేసివేశారు. ముస్లిములు వారి హింసలను, అత్యాచారాలను భరించలేక ఆందోళనకు గురయి, అల్లాహ్ సహాయం ఎప్పుడు వస్తుంది అని పరస్పరం ప్రశ్నించుకునేవారు. ఈ కష్టాల, దుఃఖాల పర్వం ఎప్పుడు అంతమవుతుందని ఆశతో ఎదురు చూసేవారు.

ఖబ్బాబ్ బిన్ అల్ అర్త్ ఇలా ఉల్లేఖించారు: హింసలు, కుట్రలు భరించలేక ఒకసారి ప్రవక్త (స) అనుచరులు ప్రవక్త (స)ను విన్నవించుకున్నారు. అప్పుడు ప్రవక్త (స) కాబతుల్లాహ్ నీడలో కూర్చున్నారు. అప్పుడు ప్రవక్త (స) మీకంటే వెనుకటి జాతులను, ప్రవక్తలను ఇంతకంటే కఠినంగా హింసించడం జరిగింది. వారిని రంపాలతో కోయటం జరిగింది. ఇనుప దంతాలతో వారిని చీల్చటం జరిగింది. కాని వారు ధర్మాన్ని విడువలేదు. ప్రవక్త (స) ప్రమాణం చేసి ఇస్లాం తప్పకుండా ఆధిక్యత పొందుతుందని ఒక ముస్లిం సఫా నుండి హజ్రమౌత్ వరకు ఒంటరిగా ప్రయాణం చేస్తాడని అతనికి అల్లాహ్ తప్ప మరెవరి భయం ఉండదని, అయితే మీరు తొందర పడుతున్నారని సెలవిచ్చారు.

మీరు ముస్లిములే అయితే మిమ్మల్ని పరీక్షించటం జరుగుతుందని, వాటిపై మీరు సహనం వహిస్తూ, దృఢవిశ్వాసం గల వారమని నిరూపించుకోవాలి. ప్రారంభం నుండి అల్లాహ్ (త) ముస్లిములను పరీక్షిస్తూ వస్తున్నాడు. దీనివల్ల ఎవరు విశ్వాసులో, ఎవరు అవిశ్వాసులో, ఎవరు కపటాకారులో తేలిపోతుంది. దీన్ని గురించి ఖుర్‌ఆన్‌లో అనేక వాక్యాలు ఉన్నాయి. (3:142). విశ్వాసులను వారి విశ్వాసాన్ని బట్టి పరీక్షించడం జరుగుతుంది. ఇందులో ఉత్తీర్ణులయిన వారు స్వర్గంలో ప్రవేశిస్తారు. ఉత్తీర్ణులు కాని వారు నరకంలోనికి ప్రవేశిస్తారు. పరలోకాన్ని విశ్వసించిన వారు తీర్పు దినం నాడు తమను విచారించడం జరుగుతుందని గుర్తించుకోవాలి. సత్కార్యాలు చేస్తూ ఉండాలి. ఆనాటి అవమానం నుండి తప్పించుకోవటానికి ప్రయత్నించాలి. ఎందుకంటే సత్కార్యాలు చేసిన వారికి తప్పకుండా వాటి ప్రతిఫలం లభిస్తుంది. అయితే మానవులు అల్లాహ్(త) అక్కర లేనివాడు అని గుర్తుంచుకోవాలి.

7. సన్మార్గం అవలంబించిన వారి పాపాలను అల్లాహ్ క్షమిస్తాడని వారికి తగిన గొప్ప ప్రతిఫలం ప్రసాదించటం జరుగుతుందని పేర్కొనడం జరిగింది.

ఈ వాక్యం సఅద్ బిన్ అబీ వఖ్ఖాస్ గురించి అవతరించబడింది. వారు ప్రవక్త (స) యువ అనుచరుల్లో ఒకరు. వీరు యవ్వనంలోనే ఇస్లాం స్వీకరించారు. అప్పుడు అతని వయస్సు 17 సంవత్సరాలు. ఇతను ఇస్లాం స్వీకరించాడనే వార్త ఆమె తల్లి హమ్నా బిన్తె సుఫియాన్‌కి తెలిసిన పిదప ఆమె నా కుమారుడు ఇస్లాంను విడువనంత వరకు నేను అన్నం తినను అని ప్రమాణం చేశారు. (ముస్లిమ్, అహ్మద్, అబూదావూద్, నసాయి)

సఅద్ (ర) ఈ పరిస్థితి చూసి ఒకవేళ ఆమె వద్ద వంద ఆత్మలు ఉన్నా ఒక్కొక్కటిగా శరీరం విడిచిపోయినా, మీరు తినండి తినకపోండి నేను ఇస్లాం ధర్మాన్ని వదలను అని అన్నారు. ఇది విని అతని తల్లిగారు ఇక తన కుమారుడు ఇస్లాం ధర్మాన్ని వదిలేది లేదని నిరాశ చెందారు. అయితే ఆహార పానీయాలను తీసుకోసాగారు. ఈ సంఘటన గురించే అల్లాహ్ (త) ఇక్కడ సూచిస్తూ, మేము మానవుణ్ణి తన తల్లిదండ్రుల పట్ల గౌరవంగా ప్రవర్తించాలని గుచ్చి చెప్పాము. అయితే వారు అతన్ని అల్లాహ్‌కు సాటి కల్పించాలని పట్టుబడితే వారి ఆదేశాన్ని తిరస్కరించాలి. వాక్యం చివర్లో అల్లాహ్ (త) అందరికీ ఆయన వైపునకే మరలిపోవలసి ఉందని, అందరినీ విచారించడం జరుగుతుందని, వారి కర్మలకు ప్రతిఫలం ఇవ్వడం జరుగుతుందని అందువల్లే ఆయన విధేయత తల్లిదండ్రుల విధేయతను అధిగమించిందని హితోపదేశం చేశాడు.

ఏకదైవారాధన కోసం తల్లిదండ్రుల ఆదేశాలను తిరస్కరించేవారిని విశ్వసించి, సత్కార్యాలు చేస్తూ జీవించే వారిని, అల్లాహ్ (త) తీర్పుదినం నాడు ప్రవక్తల, పుణ్యాత్ములతోపాటు స్వర్గంలో ప్రవేశింపజేస్తాడు. ప్రవక్తలందరూ ఈ స్వర్గం గురించే ఎల్లప్పుడూ ప్రార్థిస్తూ ఉన్నారు. సులైమాన్ (అ) కూడా అల్లాహ్ (త)ను ఈ విధంగా ప్రార్థించారు.

(అన్ నమ్ల్:9ని చూడండి)

అల్లాహ్ (త) కష్టసుఖాలకు గురిచేసి మానవుల్ని పరీక్షిస్తాడు. దీనివల్ల విశ్వాసి ఎవరో, కపటాకారి ఎవరో తెలిసిపోతుంది. రెండు స్థితులలో విధేయత చూపేవాడు ముస్లిమ్. కేవలం సుఖాల్లో విధేయత చూపేవాడు కపటాకారి. అంటే తన మనోకాంక్షలను అనుసరించేవాడు.

12. తీర్పుదినం సంభవించదు అని వాదిస్తున్నవారు అసత్యవాదులు. అక్కడ ఒకరి బరువు మరొకరు ఏమాత్రం ఎత్తలేరు. ఎంత ప్రాణ స్నేహితులైనాసరే ఆనాడు పరస్పరం గుర్తుచేసుకోవటం ఎంతమాత్రం జరుగదు. చివరికి బంధువుల్ని కూడా గుర్తుచేయటం జరుగదు. (అహ్‌సనుల్ బయాన్)

ఈ వాక్యంలో ప్రవక్త (స)ను ఓదార్చుతూ అల్లాహ్ (త) నూహ్ సంఘటనను ప్రస్తావిస్తున్నాడు. నూహ్ (అ) తన జాతిని 950 సంవత్సరాల వరకు దైవసందేశాన్ని అందజేస్తూ ఉన్నారు. ఏకదైవారాధన ప్రచారం చేస్తూ ఉన్నారు. అయినా వారు తిరస్కరిస్తూ, నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తూ ఉన్నారు. నూహ్‌ను అసత్యవంతుడిగా భావిస్తూ ఉన్నారు. కొద్దిమంది మాత్రమే నూహ్ (అ)ను విశ్వసించారు. అతని ప్రయత్నం ఫలించలేదు. మీరూ ఈ అవిశ్వాసులపై చింతించకండి. వారి ప్రవర్తనకు విచారపడకండి. ఎందుకంటే సన్మార్గం, వక్రమార్గం అన్నీ అల్లాహ్ చేతుల్లోనే ఉన్నాయి. కార్యాలన్నీ ఆయన అధీనంలోనే ఉన్నాయి. మరియు ఆయన వైపునకే మరలుతాయి. (యూనుస్-10: 96,97). పడవ గుణపాఠం నేర్చుకోవడానికే రక్షించబడింది. ఇంకా దీన్ని అల్లాహ్ (త) సర్వమానవాళి కొరకు చిహ్నంగా చేయడం జరిగింది.

**ఇబ్రాహీమ్ (అ) ప్రభావపూరితమైన సందేశం: -** ఇబ్రాహీమ్ (అ) కూడా తన జాతికి ఈ సందేశాన్నే అందజేశారు. ఒక్క దైవాన్ని ఆరాధించాలని ఆయనకు సాటి ఎవరూ లేరని హితబోధ చేశారు. ఆయనకే భయపడాలని, ఆయన్నే ఆహారం అర్థించమని, ఆయనకే కృతజ్ఞతలు తెలుపుకోవాలని. ఎందుకంటే ఆరాధనకు, భయభీతులకు ఆయనే అర్హుడని ఫలితంగా ఉభయ లోకాల్లో దైవానుగ్రహాలను పొందగలరు. మంచిచెడు మీ అధీనంలో లేవు. మీరు పూజిస్తున్న విగ్రహాలు మీలాంటి సృష్టితాలే. మీరు చెక్కిన ఈ శిల్పాలు మీకు ఆహారాన్ని ఎలా ప్రసాదించగలవు. ఆహారం అల్లాహ్‌యే ప్రసాదించగలడు. ఆయన్నే అర్థించాలి. ఆయన్నే ఆరాధించాలి. ఆయన ప్రసాదించిన అనుగ్రహాలను పొంది ఆయనకే కృతజ్ఞతలు తెలుపుకోవాలి. తీర్పుదినం నాడు అందరూ ఆయన వైపునకే మరలిపోవాలి. ఆయన ప్రతి ఒక్కరికీ వారి కర్మల ప్రకారం ప్రతిఫలం ప్రసాదిస్తాడు.

ఇబ్రాహీమ్ (అ) మరణానంతర జీవితం గురించి అనేక సాక్ష్యాధారాలను చూపారు. వారు స్వయంగా తమ జననం గురించి ఆలోచించాలి. ఉనికి లేని వారిని ఉనికిలోనికి తెచ్చాడు. మాట్లాడే, వినే, ఆలోచించే శక్తిని ప్రసాదించాడు. మొదటి సారి సృష్టించగలిగినప్పుడు అల్లాహ్ రెండవసారి ఎందుకు సృష్టించలేడు. రెండవసారి సృష్టించడం మరీ సులువు.

**ఇబ్రాహీమ్ జాతి సమాధానం: -** ఇబ్రాహీమ్ జాతి అవిశ్వాసం, ధిక్కారం, అహంకారంగా ప్రవర్తించారు. అతని జాతి అతన్ని చంపేందుకు, లేదా కాల్చివేసేందుకు సిద్ధపడింది. ఎందుకంటే మానవుడు సమాధానం దొరకనప్పుడు బలాన్ని ప్రదర్శిస్తాడు. వారికి తమ శక్తిపై అధికారంపై గర్వంగా ఉండేది. (సాఫ్ఫాత్: 37:97). చాలా భయంకరమైన మంటను రగిలించి వేశారు. దాన్నుండి భయంకరమైన అగ్నిజ్వాలలు పైకి ఎగసిపడేవి. అటువంటి అగ్నిజ్వాలల్లో ఇబ్రాహీమ్ (అ)ను త్రాళ్ళతో బంధించి అగ్నిజ్వాలల్లో విసరివేయడం జరిగింది. ఈ విధంగా ఇబ్రాహీమ్ (అ) తన్ను తాను అల్లాహ్‌కు సమర్పించుకున్నారు. అల్లాహ్ ఆజ్ఞవల్ల ఆ అగ్ని శాంతించి సురక్షితంగా తయారైంది. కొన్ని రోజుల తరువాత సురక్షితంగా బయటపడ్డారు. చివరికి అల్లాహ్ (త) అతన్ని ప్రజలకు నాయకునిగా నియమించాడు. ఇబ్రాహీమ్ (అ) అల్లాహ్ మార్గంలో తన కుమారున్నే సమర్పించుకున్నారు.

అల్లాహ్ కుమారున్ని కూడా రక్షించుకున్నాడు. అంతేకాక అతిథులను కూడా గౌరవించేవారు. అందువల్లే అన్ని మతాల వారు ఆయన్ని గౌరవిస్తారు. ప్రేమిస్తారు. ఈ సంఘటనలో విశ్వాసులకొరకు అనేక గుణపాఠాలు ఉన్నాయి. అల్లాహ్ తన భక్తులను ఏ విధంగానైనా రక్షించుకుంటాడు. (తఫ్సీర్ ఇబ్నె కసీర్)

مَا سَبَقَكُمْ بِهَا مِنْ اَحَدٍ مِّنَ الْعٰلَمِيْنَ ۝ اَئِنَّكُمْ
لَتَاْتُوْنَ الرِّجَالَ وَتَقْطَعُوْنَ السَّبِيْلَ ۙ وَتَاْتُوْنَ
فِيْ نَادِيْكُمُ الْمُنْكَرَ ۖ فَمَا كَانَ جَوَابَ قَوْمِهٖٓ
اِلَّآ اَنْ قَالُوا ائْتِنَا بِعَذَابِ اللّٰهِ اِنْ كُنْتَ مِنَ
الصّٰدِقِيْنَ ۝ قَالَ رَبِّ انْصُرْنِيْ عَلَى الْقَوْمِ
الْمُفْسِدِيْنَ ۝ وَلَمَّا جَآءَتْ رُسُلُنَآ اِبْرٰهِيْمَ
بِالْبُشْرٰى ۙ قَالُوْٓا اِنَّا مُهْلِكُوْٓا اَهْلِ هٰذِهِ الْقَرْيَةِ ۚ
اِنَّ اَهْلَهَا كَانُوْا ظٰلِمِيْنَ ۝ قَالَ اِنَّ فِيْهَا لُوْطًا ۗ
قَالُوْا نَحْنُ اَعْلَمُ بِمَنْ فِيْهَا ۫ لَنُنَجِّيَنَّهٗ وَاَهْلَهٗٓ
اِلَّا امْرَاَتَهٗ ۫ كَانَتْ مِنَ الْغٰبِرِيْنَ ۝ وَلَمَّآ اَنْ
جَآءَتْ رُسُلُنَا لُوْطًا سِيْٓءَ بِهِمْ وَضَاقَ بِهِمْ ذَرْعًا وَّ
قَالُوْا لَا تَخَفْ وَلَا تَحْزَنْ ۫ اِنَّا مُنَجُّوْكَ وَاَهْلَكَ
اِلَّا امْرَاَتَكَ كَانَتْ مِنَ الْغٰبِرِيْنَ ۝ اِنَّا مُنْزِلُوْنَ عَلٰٓى
اَهْلِ هٰذِهِ الْقَرْيَةِ رِجْزًا مِّنَ السَّمَآءِ بِمَا كَانُوْا
يَفْسُقُوْنَ ۝ وَلَقَدْ تَّرَكْنَا مِنْهَآ اٰيَةً ۢ بَيِّنَةً لِّقَوْمٍ
يَّعْقِلُوْنَ ۝ وَاِلٰى مَدْيَنَ اَخَاهُمْ شُعَيْبًا ۙ
فَقَالَ يٰقَوْمِ اعْبُدُوا اللّٰهَ وَارْجُوا الْيَوْمَ الْاٰخِرَ وَلَا
تَعْثَوْا فِي الْاَرْضِ مُفْسِدِيْنَ ۝ فَكَذَّبُوْهُ فَاَخَذَتْهُمُ

## 28-44 వాక్యాల అనువాదం:

28. మేము లూత్‌ను పంపాము; అప్పుడు అతను తన జాతివారితో ఇలా అన్నాడు, "మీకు పూర్వం ప్రపంచ మానవులలో ఎవ్వరూ చేయని అశ్లీల కార్యాన్ని మీరు చేస్తున్నారు. ఇదేమిటి, మీరు పురుషుల వద్దకుపోతారు, దారి దోపిడీలు చేస్తారు. మీ సభలో అసభ్యకరమైన పనులు చేస్తారు?" అప్పుడు అతని జాతివారు ఇలా సమాధానం ఇవ్వటం తప్ప మరొక విషయమేదీ పలుకలేదు. "నీవు నిజాయితీపరుడవే అయితే, తీసుకురా అల్లాహ్ శిక్షను." 29. లూత్ ఇలా అన్నాడు, "నా ప్రభూ! ఈ దుష్టులకు వ్యతిరేకంగా నాకు సహాయ పడు." 31. మా దూతలు ఇబ్రాహీమ్ వద్దకు శుభవార్తను తీసుకుపోయినప్పుడు, అతనితో వారు ఇలా అన్నారు, "మేము ఈ పట్టణవాసులను నాశనం చేయబోతున్నాం. దాని ప్రజలు పరమ దుర్మార్గులైపోయారు" 32. ఇబ్రాహీమ్, "అక్కడ లూత్ ఉన్నాడు కదా!" అని అన్నాడు. వారు ఇలా అన్నారు, "అక్కడ ఎవరెవరున్నారో మాకు బాగా తెలుసు. అతని భార్యను తప్ప, అతనినీ, మిగిలిన అతని ఇంటిల్లిపాదినీ రక్షిస్తాము" అని భార్య వెనుక ఉండిపోయే వారిలో ఉండిపోయింది. 33. తరువాత మా దూతలు లూత్ వద్దకు వెళ్ళినప్పుడు, వారి రాకను చూచి అతను ఎంతో ఆందోళన చెందాడు, మనస్సులో కుమిలిపోయాడు. వారు ఇలా అన్నారు, "భయపడకు, బాధపడకు, మేము నిన్నూ నీ ఇంటి వారినీ రక్షిస్తాము, ఒక్క నీ భార్యను తప్ప. ఆమె వెనుక ఉండిపోయే వారిలోనిది. 34. మేము ఈ పట్టణ వాసులపై ఆకాశం నుండి శిక్షను అవతరింపజేయ బోతున్నాము. వారు చేస్తూ వచ్చిన ఘోర పాతకం కారణంగా." 35. మేము ఆ పట్టణానికి చెందిన ఒక స్పష్టమైన సూచనను వదలిపెట్టాము, బుద్ధి విజ్ఞతలను ఉపయోగించే ప్రజలకొరకు. 36. మద్‌యన్ వైపునకు మేము వారి సోదరుడు షుఐబ్‌ను పంపాము. అతను ఇలా అన్నాడు, "నా జాతి ప్రజలారా! అల్లాహ్‌కు దాస్యం

చేయండి. అంతిమ దినము కొరకు ఎదురు చూడండి. దుర్మార్గులై భూమిపై అత్యాచారాలు చేస్తూ తిరగకండి." 37. కాని, వారు అతనిని తిరస్కరించారు. చివరకు ఒక తీవ్రమైన భూకంపం వారిని పట్టుకుంది: వారు తమ ఇళ్ళల్లో ఎక్కడపడిపోయిన వారు అక్కడే ఉండి పోయారు. 38. ఆద్, సమూద్ జాతులను మేము నాశనం చేశాము. వారు నివసించిన ప్రదేశాలను నీవు చూసే ఉన్నావు. వారి పనులను షైతాను వారి కొరకు చక్కనివిగా తీర్చిదిద్దాడు; వారిని సన్మార్గం నుండి తప్పించాడు. వాస్తవానికి వారు తెలివిగలవారే. 39. ఖారూన్, ఫిర్ఔన్, హామాన్‌లను మేము నాశనం చేశాము. మూసా వారి వద్దకు స్పష్టమైన సూచనలతో వచ్చాడు. కాని వారు తమ పెద్దరికం గురించి విర్రవీగారు. యథార్థానికి వారు మమ్మల్ని దాటిపోగలిగే వారేమీకాదు. 40. చివరికి ప్రతి ఒక్కరినీ మేము అతని పాపానికిగాను పట్టుకున్నాము. తరువాత వారిలోని కొందరిపైకి మేము రాళ్ళు విసిరే పెనుగాలిని పంపాము, మరికొందరిని ఒక భయంకరమైన ప్రేలుడు కబళించింది, ఇంకా కొందరిని మేము భూమిలో కూరుకుపోయేలా చేశాము. మరికొందరినీ ముంచి వేశాము. అల్లాహ్ వారికి అన్యాయం చేయలేదు, వారే తమకు తాము అన్యాయం చేసుకున్నారు. 41. అల్లాహ్‌ను వదలి ఇతరులను సంరక్షకులుగా చేసుకున్న వారు సాలె పురుగును పోలి ఉన్నారు. అది తన కొరకు ఒక ఇల్లు కట్టుకుంటుంది. అని ఇళ్ళకంటే అతి బలహీనమైన ఇల్లు సాలెపురుగు ఇల్లే అవుతుంది. అయ్యో! వారికి ఈ విషయం తెలిస్తే ఎంత బాగుంటుంది! 42. వారు అల్లాహ్‌ను కాదని దేనినివేడు కున్నా, అల్లాహ్ దానిని బాగా ఎరుగును. ఆయనే సర్వశక్తి మంతుడు, వివేచనాపరుడూను. 43. మేము ఈ దృష్టాంతాలను ప్రజల అవగాహన నిమిత్తం వివరి స్తాము. కాని జ్ఞానవంతులే వాటిని అర్థం చేసుకుంటారు. 44. అల్లాహ్ ఆకాశాలనూ, భూమినీ సత్యంతో సృష్టించాడు. యథార్థంగానే విశ్వాసులకు ఇందులో ఒక సూచన ఉంది.

الرَّجْفَةُ فَأَصْبَحُوا فِي دَارِهِمْ جٰثِمِينَ ۝ وَعَادًا وَّثَمُودَاْ
وَقَدْ تَّبَيَّنَ لَكُمْ مِّنْ مَّسٰكِنِهِمْ ۗ وَزَيَّنَ لَهُمُ
الشَّيْطٰنُ أَعْمَالَهُمْ فَصَدَّهُمْ عَنِ السَّبِيلِ وَ
كَانُوا مُسْتَبْصِرِينَ ۝ وَقَارُونَ وَفِرْعَوْنَ وَ
هَامٰنَ ۗ وَلَقَدْ جَآءَهُمْ مُّوسٰى بِالْبَيِّنٰتِ
فَاسْتَكْبَرُوا فِي الْأَرْضِ وَمَا كَانُوا سٰبِقِينَ ۝
فَكُلًّا أَخَذْنَا بِذَنْۢبِهٖ ۖ فَمِنْهُمْ مَّنْ أَرْسَلْنَا عَلَيْهِ
حَاصِبًا ۚ وَمِنْهُمْ مَّنْ أَخَذَتْهُ الصَّيْحَةُ ۚ وَمِنْهُمْ مَّنْ
خَسَفْنَا بِهِ الْأَرْضَ ۚ وَمِنْهُمْ مَّنْ أَغْرَقْنَا ۚ وَمَا
كَانَ اللّٰهُ لِيَظْلِمَهُمْ وَلٰكِنْ كَانُوا أَنْفُسَهُمْ
يَظْلِمُونَ ۝ مَثَلُ الَّذِينَ اتَّخَذُوا مِنْ دُونِ
اللّٰهِ أَوْلِيَآءَ كَمَثَلِ الْعَنْكَبُوتِ ۚ اتَّخَذَتْ بَيْتًا ۚ
وَإِنَّ أَوْهَنَ الْبُيُوتِ لَبَيْتُ الْعَنْكَبُوتِ ۘ لَوْ كَانُوا
يَعْلَمُونَ ۝ إِنَّ اللّٰهَ يَعْلَمُ مَا يَدْعُونَ مِنْ
دُونِهٖ مِنْ شَيْءٍ ۚ وَهُوَ الْعَزِيزُ الْحَكِيمُ ۝
وَتِلْكَ الْأَمْثَالُ نَضْرِبُهَا لِلنَّاسِ ۚ وَمَا يَعْقِلُهَا
إِلَّا الْعٰلِمُونَ ۝ خَلَقَ اللّٰهُ السَّمٰوٰتِ وَالْأَرْضَ
بِالْحَقِّ ۚ إِنَّ فِي ذٰلِكَ لَآيَةً لِّلْمُؤْمِنِينَ ۝

---

**28-44. వాక్యాల వ్యాఖ్యానం:** - ఇబ్రాహీమ్ (అ) సందేశాన్ని అతని జాతిలోని కేవలం లూత్ (అ) మరియు ఇబ్రాహీమ్ (అ) భార్య సారా స్వీకరించారు. ఆ తరువాత ఆయన తన ప్రాంతాన్ని వదలి సిరియా వైపు వలస వెళ్ళిపోయారు. అక్కడ అల్లాహ్‌ను ఆరాధించటం ప్రారంభించారు. ఇతరులను అల్లాహ్ మార్గం వైపు ఆహ్వానించారు. అల్లాహ్ (త) వారికి తన మార్గంలో కష్టాలను, దుఃఖాలను భరించినందుకు, దైవాదేశంపై వలసపోయినందుకు ఇస్హాఖ్ వంటి ఒక మంచి బాలున్ని యాఖూబ్ వంటి ఒక మంచి మనవడ్ని ప్రసాదించాడు. అంతేకాక దైవదౌత్యాన్ని,

దైవగ్రంథాన్ని వారి కుటుంబానికి ప్రత్యేకించాడు... ఆ తరువాత ప్రవక్తలంతా వారి కుటుంబం నుండే ఉద్భవించారు. దైవగ్రంథాలన్నీ వారిపైనే అవతరించబడ్డాయి. తౌరాతు మూసాపై, జబూర్ దావూద్‌పై, ఇంజీలు ఈసాపై, ఖుర్ఆన్ ముహమ్మద్ ప్రవక్త (స)పై అవతరించబడ్డాయి. వీరందరూ ఇబ్రాహీమ్ (అ) కుటుంబానికి చెందినవారే.

అల్లాహ్ (త) వారికి ఇహలోకంలో సంతానం, ఆహారం ఇంకా ప్రవక్తలు వారి కుటుంబం నుండే ఉద్భవిస్తారని శుభవార్తను, ఇంకా పరలోకంలో గౌరవోన్నతులు ప్రసాదించి సజ్జనులతోపాటు స్వర్గంలో ప్రవేశింపజేస్తాడని పేర్కొన్నాడు.

లూత్ సంఘటనను కూడా నూహ్, ఇబ్రాహీమ్ సంఘటనల్లా ప్రవక్త (స)ను ఓదార్చటానికే ప్రస్తావించటం జరిగింది. అల్లాహ్ (త) వీరిని కూడా సద్దూమ్, అమూరియ మరియు దాని చుట్టుప్రక్కలకు ప్రవక్తగా నియమించి పంపాడు. ఇక్కడి ప్రజలు విగ్రహారాధన పరలోక తిరస్కారం, స్వలింగ సంపర్కంవంటి నీచపాపాలకు పాల్పడేవారు. ప్రయాణీకులను స్వలింగసంపర్కం ద్వారా హింసించేవారు. వారిసంపదను, ధనాన్ని దోచుకునేవారు. అందువల్లే ప్రజలు ఆ మార్గం గుండా ప్రయాణం చేయటం మానివేశారు. లూత్ జాతివారు తమ సభలలో అల్లర్లు చేసేవారు. నగ్నంగా గెంతటం, నృత్యం చేయటం మొదలయినవి చేసేవారు. పరస్పరం స్వలింగ సంపర్కం చేసేవారు. దారిన పోయేవారిపై రాళ్ళు విసిరేవారు. పొట్టేలు పందాలు, కోడి పందాలు పెట్టేవారు (అహ్మద్, తిర్మిజి). లూత్ (అ) వారికి దైవసందేశాన్ని అందించారు. వారిని పాపాల నుండి వారించారు. దైవశిక్ష నుండి హెచ్చరించారు. కాని వారిపై ఎటువంటి ప్రభావం పడలేదు. పైగా ఎగతాళిగా ప్రవర్తించసాగారు. అంతేకాక నీవు దైవప్రవక్తవు అయితే మాపై దైవశిక్షను అవతరింపజేయి. లూత్ (అ) వారి అవిశ్వాసాన్ని, వారి పాపాలను భరించలేక వారికి వ్యతిరేకంగా నాకు సహాయం చేయమని అల్లాహ్‌ను ప్రార్థించారు. అల్లాహ్ (త)వారి దుఆను స్వీకరించాడు. లూత్ జాతిపై దైవశిక్షను అవతరింపజేసే దైవదూతలు పనిలో పనిగా ఇబ్రాహీమ్ (అ)ను ఇస్‌హాఖ్ అనే కుమారుడు, యాఖూబ్ అనే మనవడు జన్మిస్తారని శుభవార్త ఇచ్చిన తరువాత లూత్ జాతిని దైవశిక్ష ద్వారా నాశనం చేశారు. (తైసీరుర్రహ్మాన్)

**షుఐబ్ (అ) సందేశం:** వీరు మద్‌యన్ వాసులను దైవశిక్ష పట్ల హెచ్చరించారు. అల్లాహ్‌నే ఆరాధించమని హితబోధ చేశారు. ఈ ప్రజలు కొలతల్లో, తూనికల్లో మోసం చేసేవారు. దోపిడి చేసేవారు. అల్లాహ్‌ను, ప్రవక్తను విశ్వసించేవారుకారు. చివరికి అల్లాహ్ (త) వారిని భయంకరమైన భూకంపం, కేకలు, అరుపుల ద్వారా నాశనం చేశాడు. అది చాలా కఠినమైన రోజు.

విగ్రహారాధకులు అల్లాహ్‌ను కాదని చిల్లర దైవాలను కల్పించుకున్నారు. వాటిని మొరపెట్టుకునేవారు. మొక్కుబడులు చెల్లించేవారు. కష్టాల్లో వాటిని పిలిచేవారు. అల్లాహ్ (త) వీరికి ఒక ఉదాహరణ ఇచ్చాడు. అంటే ఈ చిల్లర దైవాలు సాలెపురుగు గూడులా చాలా బలహీనులు. సాలెపురుగు గూడు ఏ విధంగా బలహీనంగా ఉందో అంతకంటే బలహీనులు వారు పూజిస్తున్న చిల్లర దైవాలు. వీరికి కొంత అయినా బుద్ధిజ్ఞానం ఉన్నా ఇలా ప్రవర్తించరు. ఎందుకంటే మనం సహాయం కోరేది ఏదైనా శక్తివంతంగా ఉండాలి. బలహీనుడు ఇతరులకేంసహాయం చేయగలడు. వారు చేస్తున్నదంతా అల్లాహ్‌కు తెలుసు. వారి కర్మలకు బదులుగా వారిని తప్పకుండా శిక్షించడం జరుగుతుంది.

విశ్వం వివేకం ద్వారా సృష్టించబడింది. అల్లాహ్ (త) ఈ విశ్వాన్ని అనవసరంగా సృష్టించలేదు. (తాహా-20/15) ప్రతి ఒక్కరికీ వారి కర్మలకు బదులుగా ప్రతిఫలం లభిస్తుంది. (అన్‌నజ్మ్-53:31) అంటే ఇందులో విశ్వాసుల కొరకు గొప్ప సూచనలు ఉన్నాయి. విశ్వంలోని ప్రతి వస్తువుకు అల్లాహ్‌యే సృష్టికర్త అని, పాలకుడని, సర్వాధికారి అని, ఆరాధ్యుడని సాక్ష్యం ఇస్తున్నాయి. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

★ ★ ★